యయాతిచరిత్రము.

ఈ యచ్చ తెలుఁగు ప్రబంధము

పొన్నికంటి-తెలగనార్యునిచే,

రచియింపఁబడినది.

రెండవకూర్పు.

రాజమహేంద్రవరము.

శ్రీ వివేకవర్ధనీముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1895.

వెల 6 అణాలు.

యయాతిచరిత్రము.

ఈయచ్చతెలుఁగు ప్రబంధము

పొన్నికంటి-తెలగనార్యునిచే,

రచియింపఁబడినది.

రెండవకూర్పు.

రాజమహేంద్రవరము.

శ్రీ వివేకవర్ధనీ ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1895.

వెల ౬ అణాలు.

యయాతిచరిత్ర.

ప్రథమాశ్వాసము.

చ. సిరులమెఱుంగుబోఁడి తనచెక్కులు సిబ్బెపు గబ్బిగుబ్బలన్
బరువడినాల్గుచేతులను బట్టఁగ నల్వఁదలంచి కేలుఁ దా
మరఁ గుడికన్నుమూయుటకు మాటికినవ్వెడు వెన్నుఁడింపుతోఁ
జిరముగఁ బ్రోచుఁగావుత మదిం జెలరేఁగి యమీరుఖానునిన్.

వ. అనియిష్టంజెలంగు జేజేదొరందలంచి యచ్చతెనుంగుఁ గబ్బంబొక్కటి యొనరింపందలంచి యున్నయెడ

సీ. తెలుగంటిదొరరాల తెగలఁదీటిన కోటనిగనిగల్ నలుగడల్ నిండియుండఁ
దమ్ములవిందురా కొమ్మలదగదగల్ వేలుపుఁబ్రోలిర్లు విరియఁజేయుఁ
గొత్తడంబుల కెంపుగ్రొత్తడంబుల రంగు నింగికిఁ దోపువన్నియలు నింపఁ
గడలియానని చిల్వపడఁతి చాలగడిత తెలినీటనే ప్రొద్దుఁగలసియుండ
మిసిమిబంగారు మేడలమీఁదియెడల । నిడినముత్యాలఁ జుక్కలఁ బడఁబడంగఁ
దెలియకెల్లరు వెఱఁగందనలరు నెపుడు । మేలువజ్జీర్లగమికొండ గోలకొండ.

క. ఆపీడెలున్ సొబగుల । పూవిల్తుఁడు నిచ్చవాగ పుంబులియనఁగా
దీవులకుఁ బాదుసాలకు । దేవర యిభరాముశాహు తేజరంగన్.

చ. దురమునఁ నోడిపోయి పటిత్రోవలు గానక మార్తురెంత నే
ర్పరు లిభరాముశాహువు తిరంబగునంతను జేరితొంటి య
చ్చెరువగుసొమ్ము రాకొమరుచేఁగడు ప్రొక్కలుఁ గాంతురౌఁగ దా
పెరవరులైనవారలకు వింతయె యాసిరు లెందునుండినన్.

సీ. తెలివిసింగంపు గద్దియలరా తెలుగంటిదొరలెల్ల మోడ్పుఁజేతులనెకొల్వఁ
బూనియేఁబదియాఱు మానిసినెలవుల పుడమితేండ్లూడిగంబులకుఁ జొరఁగ
శ్రీవిమున్నిటిలో దీవులన్నియు నేలుమన్నీలు మెట్టుఁదామరలకెరఁగఁ
దనతేజసుడిగట్టు వెనుకచీఁకటి నెల్ల విరియించు తమ్ములవిందు గాఁగ
వెలయు మలికిభరాముఁగొలిచి మనుచు । కలనఁదనచెయ్యిమీఁదు గాఁగడిమి మెఱసి
మేలుసిరులందునట్టి యమీరుఖాన । యెడయఁడొక నాఁడు నిండుపేరోలగమున.

చ. పొంతపుఱ చుట్టు రాయబారులు దొరల్ ప్రోడల్ చెలుల్ మన్నె వా
రలుమావంతులు దీవులేలు బలియుల్ రౌతుల్ మొదల్గాఁ బసుం
గొలువన్ సంతసమందికబ్బములు పేర్కొంచున్ బల్కించి స
న్నలరంగాఁ దనదండనుంచుకొని నెయ్యంబొప్ప మన్నింపుచున్.

క. కలషము చేసినగంధం । బలఁదించిన వెనుక వన్నియలపచ్చడముల్
పల్లుమానికముల సొమ్ములు । బలుతేజీలిచ్చికూర్మిపై పైఁబర్వన్.

మ. తనకున్నిచ్చలు మ్రొక్కువారిని సిరుల్ దైవారఁగాఁజల్ల చూ
పునసెల్ల ష్పుడుఁజూచి మన్నఁగలపెన్ప్రోడన్ మరింగంటి లా
ప్పనగారిన్ మదిలోనిమాటదెలియం బాటింపుచుంగాంచినన్
గనియామేటి తలంపెఱింగి పొసఁగం గానన్నుమన్నింపుచున్.

ఆ. వె. పిలిచిపొన్నికంటి తెలగన్ననీచేయు । నచ్చతెనుఁగుఁగబ్బమన్నియెడల
మించివెలయుఁగా నమీనుఖానునకిచ్చి । పుడమిలోన సిరులఁబొగడుగనుము.

క. మున్నెవ్వఁడు నొడువనియా । తెన్నికడుమీఱియచ్చతెనుఁగుంగబ్బం
బెన్నికమీఱఁగఁజెప్పిన । నిన్నుంబొగడంగఁగలఁడె నెలతాల్పయినన్.

ఉ. అచ్చతెనుంగుఁబద్దెమొకటైనను గబ్బములోననుంచినన్
హెచ్చనియాడుచుంకురది యెన్నుచునేర్పనఁబొత్తువెల్ల ని
ట్లచ్చతెనుంగున న్నొడువ నంమలచందమెఱుంగువారు నన్
మెచ్చరొయబ్బురంబనరొ మేలనరో కొని యాడరో సినన్.

క. అనవుడుబళినాకబ్బం । బునకున్ తేఁటబ్బెఁదావిపుత్తడికిం గ
ల్గినలీవినను చు మదిలో । ననుసంతసమందికూర్మినన లెత్తంగన్.

క. తెనుఁగునను మాఱుపేళ్ళిడి । సెనఁచినవినఁగూడదనుచు బిరుసులుఁజేర్పన్
మును వేల్పుబాసవెంబడి । ననిచెదఁగాదనకుఁ డయ్యయుల్లములందున్.

వ. అనిపలికిలాలసరి గజాంకుశుండును రాయపక్షిసాళ్వుండును సతకాసింహాస
నాధీశ్వరుండును సింగిణీసుగత్రాణుంశునుమురగారోహణరేవంతుండును సింహ
తలాటరాయండును నగు మలికిభరామపాను శాహునకు హితవరియైచదువు
లకుంగుదురై మన్ననలకెన్నికయై చెన్నొందునమీనుఖాన సింగంబువంగడం బు
నేర్పఱించెదనదియెట్లనిన.

సీ. మున్నిటిరాణియా విన్నెతెయేవేల్పు నడుగుఁగెందామరనలరుతేనె
బాసవాల్గముతెన్న బ్రామిన్కలేవేల్పు చెలువంపుఁబావాలగేలుకరవలు
కడిఁదిరక్కసిమూఁక మెడచాల్పలేవేల్పు చేనున్న సూడివాలుచికిలికళుకుఁ
గమ్మఁదెమ్మెర పూపదిమ్ముదానేవేల్పు మంచుమించులపాను పంచదూ
యతఁడుదానైన కర్తారుఁడలమికూర్మిఁ
బ్రోవసత్యచింతామణి పొల్లఁ చెలువు

సంస్తుఁదెందే పలుగ సిరుల్ గ్రందుకొనఁగఁ.
బుడమి వెలసె హుమాయూ పుడమితేఁడు.

క. కలిమిన్ బలిమిని విడిముడిఁ । బలుకుల పస నీతిరీతి బంటుతనమునన్
వెలయు హుమాయూమియ్యాలం । పిలుసొంపుల జాదుబీబిఁ బెండిలియయ్యెన్.

క. ఆమగువయందు నతఁడు బ । డేమియ్యాఁ గనిరొ సందడింపుచు సిరులెం
తో మెఱయఁగ వెన్నుఁడు సిరి । చానవలన మరునిఁగన్న చందము మీఱన్.

సీ. పూవింటివాఁడు నేర్పున సోయగంబున వినువాఁక బిడ్డఁడు వింటికడిమిఁ
దామరచెలిచూలి తగునీగి నానచే రాముండు ప్రతినబీరంబునందుఁ
బుడమితాల్పరి యొసిల్కుడఁ బల్కు నేర్పున రాజుసొంపున నిబ్బరంపుఁ జెలివి
నేను మోములమేటి పొచ్చగుబలిమిచే రారాజుసొమ్ముల రవణమునను
నెట్టివజ్జీర్లు సెన్నంగ నీడు గారు। కొమరుమీఱు హుమాయూ కొమరుఁడగుచుఁ
బాలుపుగనిన బడేమియా పుడమితేని। కహహ ముజ్జగములయందు నరసిచూడ.

తరల. పలుకుతే జవరాలి వేనలిఁ బాలసంద్రములోని యా
కలిమితొయ్యలి గేస్తు నెమ్మెయి గాలి మేపరి తేనిచూ
పుల బెడంగును జాసవాల్కును పూపకంపుఁ దలంచు బా
గులయసంబు బడేమియా తనకున్ సతంబుగఁ దాలిచెన్.

వ. అతండు.

క. కలిమిచెలి వెన్నుఁడుం బలు । కులతేజవరాలు నాలుగుమొగములతఁడున్
బలెఁదగు సిలారుబీబిం । గొలమలరఁగఁ బెండ్లియయ్యెఁ గూరిమిమీఱన్.

ఉ. చుట్టపుహారి రాసిరుల చూపులకోపుల కైవులానిచే
పట్టిమయంగు గానడపు ప్రాపగుకూరిమి నా బడేమియా
పట్టపురాణియై కలిమిఁ బాటిలుచుండు సిలారుబీబి యీ
ప్పట్టున నానెలంతకును బాటియొయెన్నఁగ గట్టుచూలియున్.

3. తే. ఆసిలారుబీబియందు బడేమియా । పుడమితేఁడు సిరులఁ బొందునట్టి
కడఁకతోన మీనుఖాను వేల్పులతేనిఁ । గనియె మదిని గూర్మిగడలుకొనఁగ.

క. అనువుగ మతిమయు నతఁడు సర । బనబీబిం బెండ్లియాడె బలువేడుకతోఁ
గనియెందగు నాయమయం । దును బాబనుమియ్య నీపితొవచెలికానిన్.

మ. కలనన్ బాబనుమియ్య సింగముకడంకన్ మార్తురేనుంగుజం
గిలిఁ జేకైనువనొంచి వానితలలంగీలొత్కన్న మత్తెంబులే.

తెలఁద్రొక్కల్గా నని నేలపెండ్లకుఁ గుగ్గాఁ దా సొంపుతో మీఁఖుముక్
గెలువుఁ బ్రొదైఁడి నెలంతఁ గైకొని యె నగ్గి పక్ జగంబంతయున్.

సీ. పట్టంగ నీఁడు సంబళికలు కలనిలోఁ జేరవచ్చిన మార్తు చేతఁ గాని
పూననీఁడఁ డపంబు పొగరుతో బవరంబు సేయవచ్చిన వాని చేతఁ గాని
తేనీఁడు గొడుగు మత్తిల్లి యాలంబులోఁ జేఁబడ్డ మన్నీని చేతఁ గాని
తాల్పంగ నీఁడు కుందనపు ఝూరీ డవ్వఁ జెనక వచ్చిన జోని చేతఁ గాని
యతనిఁ గొని యాడ నలవియే యైన తలల వేల్పు రాయని కైనను వేయితలల
ప్రోడకైనియు నని చాలఁ బొగడనగడె। నిండు వేడ్కనమీనఖానుండు పుడమి.

ఉ. మించిన మీనఖానుఁ డెలమిన్ గలబట్లకు నెల్లనిచ్చెఁ బ
ట్టుంచుల పచ్చడాలు వరహాలు సరాలు గుఱాలు పల్లకీల్
కుంచెలయందలాలు గొడుగుల్ పడగల్ కడుతోరహత్తుగా
సెంచఁగ నెవ్వరీడతని కీగి పసన్ బరికించి చూచినన్.

సీ. పలపలనై ప్రమానుపడి పండ్లు చూపెడు పుడుకుఁ జెట్లను వేడఁ బోవనేల
మించు చూపుచు నెనమ్మించి నిల్కడయేది విసమొసంగెడు మబ్బుఁ గొసర నేల
యొంటివోయియు లేక యొక పూఁట వెళ్ళెడు తామరచెలిఁ బట్టఁ దడవ నేల
పొరలంగఁ బడుచుఁ దాఁ జెరమఱుంగు ననుండి కసరెడు మన్నీటి దొసఁగ నేల
తెలివి గురికొల్పి నిచ్చలు పలుకుఁ దియ్యఁ
దనము గాన్పింప నోసఁగెడు దారి చేత
మిగులఁ బోలుపొందు నట్టి యమీనుఖాన
యొడయఁ డొప్పుల కుప్పయై యొనరు చుండ.

సీ. దురములోఁ బ్రేఁటూఱు తునుకలుగా వేయునట్టి రాతుల కెల్ల నాటపట్టు
తొడరి జెబ్బులి నైనఁ జెడ కేలఁ బడఁ ద్రోయు పూఁపు గల్గిన బంట్ల పుట్టినిల్లు
నట్టిమాఁకుల నిగుర్పొట్టెడు పాటలఁ బాటిల్లు గాణల పట్టుఁగొమ్మ
పుట్టఁ బుట్టిన ప్రోడపొల్పునఁ జెప్పఁగాఁ గలుగు జాణల మొత్తములకు నెలవు
నైన తన పేరఁ గల్గు నమీనుపురము। నందు మన్నీటి జోకఁ జేయంగ జాలు
చెలువు తేజంబు మిగుల నచ్చెరువు గాఁగ। నిండు వేడ్కనమీనుఖానుండు మెఱసి.

ఉ. తామరతంపరై సిరులఁ దార్కొను కొసలనాటి సత్యవం
తామణిపొట్లు చెర్లను సతంబగుచుండ నమీనుఖానుఁడిం
పామతి లంగ నిల్పఁ బొడవై జెడఁగైన మసీదుఁ గాంచియం
దెమను శ్రంశి కొండపయి కేగఁ దలంపక పేసికంటియున్.

సీ. పాడవుల కెల్లకుఁ బాడవు ప్రోడలు నెమ్మదిలోనఁ గాంచు ని
ల్కడ కడలేని తేజునజగంబునకవ్వలియైన వెల్గు నె
య్యోడలనుబొందువారలకు నెక్కఁగనిచ్చినయామసీన నిం
పడరఁగమీన్నుఖాన యొడయండు తిరంబుగనిల్పెఁబొల్పుగన్.
చ. కడకనమీనుఖానుఁడు జగంబుతనుఁబొగడంగ వేడ్కతో 25-4-60
పడువక యెప్పుడున్ బుడమి వేల్పులఁబిడ్డలఁ బెండ్లిచేయఁగ. 25.3.73.
నటరేడుబీతులోఁబొడను నందు కతంబునఁగాదెదూలుఁ జే
లడవులలో పలెన్ దబిసియైకనుపట్టెడు గాలిచూలియున్.
ఉ. దొమ్మినమీనుఖానుఁడుఁ దూకొని గెల్పులఁగొన్న సొమ్ముఁగా
నిమ్ములలిబ్బులన్నవవి యేన్పజక్కులఁ జేఁడుగాంచినా
తొమ్మిదిలిబ్బులున్ బలిమితోఁ గొనునోయనుచుం దలంపులో
నమ్మకకాచియుండు జతనంబున రేలుఁబగళ్లు నెంతయున్.
క. అబ్బురమై పాలుపొందెడు । కబ్బంబులుచాలనంది కనియెనసంబుల్
నిబ్బరముగఁబొడమెడు చే । రుబ్బుననల్లడల జాణలో హాయనఁగన్.
సీ. మారేళ్లు నేరేళ్లు మామిళ్లు జిన్నలుమాదీఫలంబులు మాదిఁ ప్మ
లీడెలు మేడులు జీడులుదాడింబ లనటులు పనసలు చనుపకములు
పొగడలుపొన్నలు పోకప్రాఁకులుకమ్మ రేగులు నిమ్మలు రేగులిప్ప
లంబాళములు కజ్జూరంబు లనాసలు నారికడంబులు నారదబ్బ
లగరులేలకి విరవాదియాకుఁదీఁగె । మల్లియలుగొజ్జఁగులుదాక మొల్ల మొగిలి
మొదలుగానిని యెప్పుడుఁబూచికాచి । యుండుతోఁటలమీనుఖానుండునిలిపె.
ఆ. గీ. ఏచిననిచి పూచికాచిపండిన యమీ । న్పగము మేలితోఁట లరసికాంచు
ముసలిపారికైనఁ బసిబిడ్డలకునైఁ । బండ్లువచ్చునలకుఁ బ్రాయ మొదవి.
క. చలిపందిరులును సత్రము । వులునూతులుబావులుం బువుందోఁటలుఁ జై
త్యాలునల్లిండ్లను మొదలుగ । నిలిపియమీన్ ఖానుఁడసముని చెంబుడమిన్.
క. ఇట్టిగొనెబులచే నె । ప్పట్టున నెన్నంగఁదగిన బలియుఁడ సొంపుల్
నెట్టుకొనఁదనకుఁ దగియెడు । పట్టపురాణులను గూర్చి పెంపెఁబర్వన్.
క. గరితబడేబీబీన్ నె । క్కురబీబిన్ నెమ్మబిబిఁగను పట్టెడురా
మరుఁడగు నమీనుఖానుఁడు । సిరులొదవఁగఁ బెండ్లియాడెఁ జెలువలరఁగన్.
వ. వారియందు.

చ॥ కొడుకులకోట పాల్కడలికూఁతురితో నెనవచ్చు లేమ యె
ప్పుడుఁ గడుఁ బేదలాదరువు ప్రోచును జుట్టలఁ గన్నతల్లియై
యడుగిడదావలం బెః మిటాడిన మాటకు మాటవాసిఁ జెం
దెడు బడెబీబిసాని గలచేమటియొక్క పాలంతియెయ్యెడన్.
సీ. అత్తవారి డ్లకు నడుగుకన్నియలకుఁ గట్నంబు లిచ్చుచు గారవించుఁ
బ్రొద్దు పొద్దున నెయెప్పుడు లేచి వాడలప సిబిడ్డలకు నెల్లఁ బాలు పోయు
వాఁకొన్నవారలకద్దమురేయైన నారగించఁగఁ బెట్టు నరసియరసి
పాలునీరసినబాలునఁ జెనిమిటితలఁపులో మెలఁకువ మెలఁగ నేర్చు
నారతన ప్రష్టినింటికి నత్తవాని । యింటికి నివన్నెఁ దెచ్చు నతుంటువిల్తు
తల్లివంటి బడేబీబిఁ దరమె పొగడఁ । దమ్మిపూవిటు నెలకొన్న దంటకైన.
క॥ కలిమిపొలఁతిఁ బోలిన యా। చెలువకును నమినుఖాను సింగంబునకున్
గలిగిరి గతాతఖానుఁడు । బలియుఁడు ఫాజీలఖాను పట్టపు దొరయున్.
క. అనిలోఁ గతాతఖానుఁడు । తన తేజీనెక్కి ట్టి తటినదయం బ్రగ
ల్భున నెడమకన్ను నెకవెలుఁ । గునకుం బెఱగంటి దంటకొమ్మలగమికిన్.
సీ. నెఱ్ఱిపల్కు నెఱపులనే చాల మెప్పించియక్బరుచే మెప్పులందుకొనిరెల
జనివిశ్వనాథదేవుని చేత మస్తున వెలయ నేన్గులఁ దెచ్చి వేనవేలు
పూఁకి సేదులాఖాను కీటికి నేగి పలుమఱు మించు కప్పములు గొనిరె
మాదనమల్క బరీమునిజాంశాహుఁ దనయేలికకుఁ బన్నుఁ బనుపనడఁచె
మఱియుఁ గన్నడ రాజులు మెఱసి పొగడ
నెనరు దళుకొత్తఁ గ్రొత్త కానుకలు వనుప
మనిరె మల్కిభరాముమన్ననఁ గతాత
ఖానరాయఁడు రెండవకలువతేఁడు.
సీ. తలి దండ్రులు లేమాటతన కానతిచ్చినఁ దలమోచినడుచుఁ గతాతఖానుఁ
డిభరాముపాదుసాయెలెడువుడమిలోఁ దగవులరాజు గతాతఖానుఁ
డలపిన్నిపాయఁబునందు రాజులచేతఁ దగు సమ్మనందుకతాతఖానుఁ
డె ప్రొద్దు నూరిమి హెచ్చఁ గర్తారుని దలఁపులో నిలుపు గతానుఖానుఁ
డరబిపారసిగుజరాతియారమచ్చ। తెనుఁగు కన్నడి మొదలుగాఁ దెలిసి వ్రాయ
గ్గారిగన్నట్టివాఁడు గతాతఖానుఁ । డహహా యతనికి నెవ్వరీడగ్లసి చూడ.
తే. లాలసరిగజాంకుశుఁడు లావునను నాగటిజోడునైనఁ గెం
గేలనె గీటడంచిబలు గెల్పున్ బడసుండి నెలంత నేలుకోఁ

జాలిన్నవాఁడుసొంపులను జిందుతుఁడెంచగ తానుఖానుని౯
బోలినవారుగల్గుదురె పుట్టినవారలఁబుట్టువారల౯.

వ. అతనితమ్ముఁడు.

మ. అనిలోఁ మూర్ఖులనుమార్చు తేండ్లఁ గడు నెయ్యంబొప్పఁగా వేల్పు శ్రీ
న్లనబోఁడ్ల గెలయంగఁజేసి పరికానల్ గ్టులు౯ వాఁకలే
యనుకుల్ గానానరించెఁగొందటికి నోహా మేలుఫాజీలు ఖా
నునకు౯ సాటిపిలంప నెవ్వరిఁక నెంచు౯ గ్రొందుగా నెన్నిన౯.

చ. కనితనురాజులెన్నుకొనఁగాఁ బెనుపొఁజులతో సిరంగరా
యనికడ కేగిమాటలనె యాయనఁదేటిచి తెచ్చిమల్కుకు౯
మనుకువనంటు చేసియెురిమంగప మెచ్చులుగొన్న మేటి నే
మనిపొగడంగవచ్చునవునా నిఁక ఫాజిలుఖానరాయని౯.

సీ. తగువేల్పుదొరరాణిమగమానికపుసొమ్ము నెగతేనిచానగొజ్జఁగుల్బంతి
జతు గేస్తురాలిమైనమరుకప్రపుఁబూఁత పొలదిండిరాతేని నెలఁతనగవు
సీటిరాయనికల్కి నిద్దంపుదువ్వల్వ తెమ్మెరకొమ్మచే తెల్లదమ్మి
మక్కంటిచెలిలేమ ముత్తెంపుఁజేర్చుక్క నెలతాల్పుపడఁతి పన్నీటిజిలక
మగుచుఁ జిలువలగమికానిఁ దొగలతేనిఁ। గ్రిందమీఁద నడంచియేకందు లేక
యెుబమిఫాజీలుఖానుని యసము లెప్పుడు। సకలజగములఁబండువెన్నెలలుగాయు.

సీ. మదిలోఁగియలనిజామనమల్క పెట్టిన పల్లకీలోకవంకబాగుమీఱ
నుదిరియేదులఖానుఁడొసఁగిన పైగోవగుఱ్ఱముల్ బడివాఁగెగొల్చిరాఁగ
వేడుకతో నేడు మాడెలదొరలు కానుకలంపినట్టి యేనుఁగులు చెరయ
కన్నడరాయేఁడు మన్నించియంపిన ముత్తేలపెట్టెలు హత్తి మెఱయ
వచ్చితెచ్చినసొమ్ములు మచ్చికలర। నిచ్చియిభరాముశాహుచే మెచ్చుగనిరా
నట్టిఫాజీలుఖాన రాయనికి సాటి। గలరె నేర్పరు లెల్లజగంబులందు.

వ. మఱియు నమీరుఖానుని తెండవదేవేరియెుట్టిదనిన.

గీ. కలికినిజవురిజాణబీంగారు కుండ। వన్నెవాసిగమెలఁగెడి పిన్నపెద్ద
చుట్టముల పాలితంగెటిజున్ననంగఁ। జేర్తిఁజెలువొందు నెక్కరబీబిగొప్పదు.

క. ఒఱపరినెక్కరబీభీ। తెఱవందు నమీనుఖాను దేవరగనియె౯
నెఱజాణనుబ్జీలల్లిని। మఱియును షేకీభరామమరుని బెరిమ౯.

సీ. తనరూపువలయందుఁ దలిరాకుబోఁడులకనుఁదల్కు వేడిసగములుదగులఁ
దనచాగమనుమబ్బు మొనవేఁడువారను చినుకుమేపుడుఫుల్లు లెనసిపొదలఁ

దనయేడుగుండమ్ములను రాచ నెఱ్ఱెంపుఁబలుదిండి రాతువ్మెదట్లు మెలంగఁ
దనపరంజీచిల్వకును మూర్తు రాతేండ్లయుసురుగాడుపు బింపులోసఁగుచుండ
నౌసరు నిభరాము పాదుశాహు జురునందు! బాంధుగా వ్రాయనేర్చిన ప్రౌఢమైన
యబ్దులల్లికినీడెవ్వ గరసిచూడ । నహహా గానములనతనికి నతఁడెతగును.

క. అరబీపారసీకన్నడ । మరుమీకన్నోజి తెనుఁగు మొదలగు బాసల్
పరికించి కుతుబుశాతలఁ । బరయుచుఁబాలుపొందునబ్దులల్లీపుడమిన్ —

ఉ. కంటినివింటి నేర్పునను గావకకయ్యమునందు నొంచినన్
వింటికి నేగి వేలుపుల వీటను జూపుకటారికత్తెలౌ
దంటలగుబ్బచన్నుల తుదన్నెలకొందురు మార్తురౌర య
వ్వింటికి నబ్దులల్లిబలువిట్టికిఁ గీలది యేమి గర్గినో.

తే. అతనికిఁగూరిమితమ్ముఁడు । సతముగ షేకిభరాము చదురుఁడు నగరం
దతఁగూడు శోకలరయని । ప్రతినలువట్టించి మలలపజ్జలకనిచెన్.

మ. అరయన్ షేకిభరాము రానెలకుఁ బ్రాపైనట్టిలోఁగూర్మి చే
సిరియుంబల్కుల తమ్మికంటియుఁగడుం జేదోడు వాదోడునై
వరుసన్ బ్రద్మరుచుందురన్న మతికైవారంబు గావింపఁగాఁ
దరమే యాయన చాగముం జనువులుం దానొక్కముక్కంటికిన్.

వ. ఇంకనమీనుఖాను మూడవ జవేరియెట్టిదనిన.

తే. వీడమతనచుట్టంబులఁ । జూడను పెఱవారి మగని చొప్పరయక మూ
టాడదు పలువేల్పులఁగొని । యాడదహహా సెమ్మె బీబి నలసియె పొగడన్.

క. తగునట్టి సెమ్మెబీబీ । మగువయునున్ మీనుఖాన మగసింగమునొం
పుగఁగాంచిరబ్దులకరీ । మగొనంబుల బ్రోకఁజాగములతోఁగ తేసిన్.

సీ. మాటనేర్పునరాజు మదిఁగూర్మి నింపఁగా నలరించునెప్పుడబ్దులకరీము
వలతేనికైవడిఁదలిరాకుబోఁడుల వలపించుజాణఁడబ్దులకరీము
పారసీయరబు లేర్పడ వ్రాయఁజదువంగనలువ తలంపునబ్దులకరీము
అడుగువారలకు లేదనుమాట తనమదిఁదలఁపఁడెన్నఁడును నబ్దులకరీము
మించియిభరాము శాహు మెప్పించి మేలు
తగటుదట్టిల్కుళాయీలు పొగరుమిగులు
గుఱ్ఱములు నందలమ్ములు గొడుగు గాంచి
కలిమిపొగడొందెబుడమినబ్దులకరీము.

చ. చదువ్వుల ప్రౌఢ నేరుపరి జాణలు మెచ్చఁగ దంగిదాయలన్
గదిమి యదంచి గెల్పు సిరిఁ గైకొని మించిన మేటి యెప్పుడున్.
మదిఁ దన వేలుపున్నిలిపి మల్కిభరాము శహాను గొల్చుఁ గూ
ర్మి దయులు వార సబ్దుల రీమునకున్ సరియెవ్వరిచ్చటన్.

వ. మఱియు మెఱయు సిరులకు నెలవై తమఫేకుండైన హాజరతి మోఖిసుంజిఖాదిరి యదుగుందమ్ములు తలంపులో నెలకొల్పి గతాతఖానుండును ఫాజీలుఖాన యొడయండును సబ్దులల్లీరాయండును సబ్దుల్కరీమును వీరలకుఁ గూరిమితమ్ము డైన తసీరును హాజరతి శేఖుబుసురుదిఖాదిరిని మదిం దలంచు శ్రేష్ఠి భరామునుండును దనర్చిరి.

ఉ. ఇట్టి తోమాళ్లు రాసిరుల హొమ్చుఁగ మించిన ప్రౌఢయేలికై
పట్టపుఁ బేండ్ల మ్రొక్కఁగని పాటిలు నాయిభురాముశాహు చే
పట్టియనుంగు గానఁదు పఁబాయక మాడు తరాల నుండి క
న్పట్టిన మీను ఖానుఁడు రపంబున మించె నసుంబు కల్మి చేన్.

షష్ఠ్యంతములు.

క. ఈగౌనముల గడుమీఱుచుఁ । జాగపు మెఱవడిని వేల్పు జన్నియను నెలన్
వేగన్నుల దొర మ్రాఁకుల । చేగం గైకొనని యాగిచెలువపు శిబికిన్.

క. నిగనిగమను నెలకలుబలు । దెగలను వెలిపులుఁగుఁ బదుపుఁ దెలి మొగిలుగ మిన్
దొగలన్ పగలన్ జగులన్ । మిగులన్వడి నవ్వునవ్వుమిసుములగమికిన్.

క. తనవారిమనుప మార్తురఁ । బనిపంపఁ గొలంబు నిలుప బలిమిని బుడమిన్
తనరఁగ మానిసి తనమూ । నిసకతివేల్పునకు రాచనెల తాల్పునకున్.

క. గమకమున నెదురుపగతురఁ । గొమరుంబాయముల వేల్పు కొమ్మలఁగడుఁ జు
ట్టములఁగఁ గూర్చెడు నేరుపు । సమకూరిన రాయపక్షి సాళ్వంబునకున్.

క. పలుతలఁపులఁ బోలు పగుతన । తలవాకిట నెప్పుడుఁ బలుకుతలిరుం బోఁడిన్
బొలుపుగఁ గాపుర ముంచిన । మెలఁకువగల నేరుపరి కమీస్ ఖానునకున్.

వ. సిరులుం గీడునవరు కొమరులుంగలిగి మనునట్లుగా నాయొనర్పం బూనిన యుబ్బురంబగు సిబ్బలు గబ్బంబునకుం బ్రావయగు త్రోవ యెట్టిదనిన.

సీ. తగఁ గోటఁ దాచిన మగమాణిక్యంబుల తెలిరంగులెప్పుడు వెన్నెలలు గాయ
మేడలపైసొడు మెలఁతలుఁ దెఱగంటి కొమ్మలు నే ప్రొద్దుఁ గూడితిరుగఁ
జిలువచామల గడ్త వలిసీటిపైఁదేలి యొరిమతో ననయంబు నోలలాడ
మేలిమి బంగారు మేలిపచ్చల డాలు మిసిమి మించికనెల్లఁ బసిమి దొసఁగ

జడలర్పోసిన తొమ్మ చాలుకతన । మీఁదరా రాక యలప్రొద్దు మెఱుఁగుదేఱ
గీవసులనె రాకపోకలుగా మెలంగఁ । దనరుఁ బుడమిఁ బ్రతిష్ఠానమనఁగఁ బీడు.

క. పొడవగు బంగరుమేడలఁ । గడువేడుక నాడుపడఁతుకల మొగములలోఁ
దడఁబడుదు నంచు రేఁడిక । గడకడఁ జనుఁ జందురుండు గ్రందుమున చటన్.

చ. కనఁదగు తెల్లమానికపుఁ గప్పులనొప్పెడు చప్పరాలలోఁ
దనపొడవైన నీడగని తాళక యేనుఁగ టంచుఁ గొమ్ములం
జెనకఁగ వచ్చి కోటపయిఁ జేసిన మత్తపుసింగపుంగమిం
గనుఁగొని పాఱు వేల్పు బొరగారతఁడోదల మస్తరింపఁగన్.

మ. తళుకుల్ గుల్కెడునంచు మేడలతుదన్ దార్కొన్నబంగారు కుం
డలుమిన్నేటను గానిపించుచును విన్నాణంపుఁ దెల్వొంగదుక్
విలసిల్లం గని పైఁడితమ్ములనుచున్ వేల్పుం బుత్రుంబోండ్లు చే
తులఁ దేరం జనఁజూచి నవ్వుదురు రంభల్ గాఁగ జేజేదొరల్.

చ. దళముగ నందుఁ గోటలతుదం దవిలించిన మించు పైఁడి బ్రాఁ
తలకతిఱెక్కెముల్ గని రయంబున మెఱుఁగుల్ గల మబ్బులం మరం
కిలితగనాడ నన్నెమలి పిండుఁగనంగొని చిన్నెకూటియ
ప్పులుఁగులు సంతసిల్లుఁ గడుపుల్ గవినిండఁగ నానుకొర్కెలన్.

క. అగడితలోఁ గెందామర । మొగడలు గనుపట్టెఁ జాల మూఁకైచూడం
దగి మున్నీటం దేలుచు । జిగడని వార్వంపు టగ్గిపిల్లలువోలెన్.

సీ. మెఱసి పోకకసిల్చి మెలఁతయై యొఱపుచేఁ దిలకించు గ్రొమ్మించు తీవెలనఁగఁ
గప్పారు తొంగలి తెప్పెల్లార్చ్చక నగవల నొప్పెడు వేల్పుటువిదలనఁగఁ
గడుసోయగంబుచేఁ బుడమిపై నటయాటఁ జాలుచు మేలిమి పైఁడిబొమ్మలనఁగ
సింగార మమరంగఁ జిటిలి చేయించిన వలరాచవాని పూమలుకులనఁగ
నలువతాఁ జేయఁగలిగిన పొలుపుఁ గూర్చి । కరముఁ జేతులఁ బట్టినఁగందఁ జేయుఁ
దలఁచెఁ గొమ్మలు గానన నలరునట్టి । పుణ్యబోఁడ్లు దనర్తురా ప్రోలిలోన.

ఉ. ఇంచుక కేలవానె గుదియించిన సంద్రము దాఁటుచున్ జవం
బించిన నేలగ్రక్కదల నిట్టటుగా వడిఁ ద్రొక్కుచున్ మవా
ళించిన గట్టుగట్టుక లెక్కకు మిక్కిలి దవ్వుదాఁటుచున్
మించిన వారువంబులట మీఱు చుఁద్రిమ్మరు నెన్నియేనియున్.

చ. ఎనిమిది తావులందొరశరి యేపుగనెప్పుడు నామజాఙఁగా
నెనయుచు గెంపురేకలుపయిం బొలుపొందఁగ నందునేనుఁగుల్

జనర్చుచునుండు నాకసము దాఁకెడు నిక్కునఁ జూపఱబ్బరం
బన నెల యేళ్లతోడ నడయాడెడు జేగురుకొండలోయనన్.

సీ. జిలుగులై తళుకులు గులుకుకన్నులచెన్ను కలువలకొకయింత చెలువుగొలుప
గొప్పలై యొప్పులకుప్పలై పాలిండ్లు విరిబంతులకు వింత సరవిగఱపఁ
జాలుపులై వలరాచ బలుపులై పలుమొనల్ మొల్లలకొకవింత మురువునింపఁ
దళుకులై తేనెలు చిలుకు మోవులరంగు చెందొవలకు వింత సిరులఁజేయ
సొలపువలపుసోగ లపునిచ్చలపుఁ జెలువు నగవు మల్లికకొకమితనయము దెల్పఁ
గోడె కాంద్రకు విరులమ్ము కొంచు రెప్పుడుఁ । బువ్వులమ్మెడు చెల్వలా ప్రోలిలోన.

సీ. నగఁగల్గినసుజాలు మొగసాలవాకిలి కావించునట్టిసిరికొంటినైనఁ
జనిచూడఁగల్గినఁజాలుఁ జేయుననన్ను కానిగాఁ బూవిలుకానినైనఁ
బలుకఁగల్గినఁజాలుఁ బనులు సేయించును వెట్టిమైఁ జదలేటి పట్టినైనఁ
జెనకఁగల్గినఁజాలుఁ జేయునుదన యింటిచుట్టుఁ ద్రిమ్మరగాలిఁ జూలినైన
నంటఁగలిగిన నవ్వావకయ్యనైన
గోఁచివిడిపించి వలపులుగొల్పినిచ్చ
వెంటఁదిరుగాడఁజేయు నప్పాటిలోనఁ
గలుగువెలయాండ్రగమి పొల్పు వలనుఁదిగిది.

క. పలుకుల చిలువలదోరలన । నలుమొగములు ప్రూనిరాని నలువలనంగాఁ
దొలుమినుకుల ప్రోవులనన్ । వెలయును రప్పాటి పుడమివేలుపు లెప్పుడున్.

సీ. వరుసవెంబడిఁగాని పొరిఁగొన లేఁడయ్యె మార్తురన రాము మనికిదెంత
దురములో సిరిగేస్తు నెరసొచ్చిపగవారి గెలిచినకవ్వడి యలవదెంత
మూఁడుపాళెములు తెంపున గెల్చి పొదలు జాబిల్లితాలుపు వేల్పుబీరమెంత
కోటికైనను దోడుఁ గూడి త్రిమ్మరి పేర్మిఁ దగువిక్రమార్కుని తెగువయెంత
నేలపైఁ బల్చి తమరేపు నిలుపలేక । జెడిదమునఁబర్వు పిడుగులకడిమియెంత
యనుచు గేలిగ రచ్చల నాడుకొనుచు । నేచి వచరింతు రచ్చటి రాచవారు.

క. తడవఁగవసమాయందుల । నెడపని సిరులేరికైన నెలుఁగఁగవచ్చున్
నాడువకకోటికిసెట్టిన । పడగల చేఁగోమటిండ్ల బంగరుమలిగల్.

క. గడితపుఁ బిడుగులనైనను । జెడిదపు సింగములనైనఁ బ్రిడచేఁబుడమిం
బడనేడుచు బంటులెన్నఁగఁ । గడలేకతనర్తురచటఁ గడుఁబీరములన్.

వ. ఇట్టుకడలికడ గాఁగలుగు పుడమి పడఁతికిఁ దొడవసంగదనొప్పునప్పిడే లీలనాలు
తేఁ డెట్టివాఁడనిన.

సీ. విన్నేరు తలఁగల్గు వేల్పునౌదలపువ్వు తలఁపనెవ్వని తాత తాతతండ్రి
కలువలచెలికాని గారాపుఁబట్టియై తనరారునేఱేని తాతతాత
దీవులు పదునెన్మిదింటితో నేలయంతయు నేలె నేఱేని తాతతండ్రి
తనయానసుడిగట్టు వెను కఁబర్వఁగఁజాలఁ జేజానమించె నేరాజుతాత
చేరి జేజేలు మఱిపడదారిగములు
నచ్చరలుఁగొల్వ వేగన్నులతని మొదలి
రాచనెలవేలెఁ జేర్మి నేరాజతండ్రి
యతఁడుగొనియాడ నెగడెయయాతిపుడమి.

సీ. తనవాలు మొక్కఁటికేని మార్తురగు రాచగము లెల్లఁ బూవిలుకాండ్రు గాఁగఁ
దనరూపువలకుఁ బైదలుల నెమ్మదులెల్ల వేలైన జేడిసమీలు గాఁగఁ
దనయీగి తొగతేనికిని వేఁడువారెల్లఁ దులకించు కల్వల తుటుము గాఁగఁ
దనగెల్పు పట్లఁ బ్రాఁతలకు మున్నిటి యవ్వలయున్న సుడిగట్టు పలుక గాఁగఁ
దనదు తేజ జగంబనఁదగినతమ్మి । కొలఁకునఁ గొఱ్ఱులిదు వేఁడి వెలుఁగు గాఁగఁ
గడలిలోఁగొనఁగల్గిన పుడమియెల్ల । నానకును లోను గా నేలె నయ్యయాతి.

చ. అనికి నెదుర్పఁజాలు దొరనారసి కానక యయ్యయాతి దాఁ
బెనఁకువ మేటిజన్నములు పెక్కులు చేసి పసిండిఁబాటులం
దనుపఁగ దానినిచ్చునని దయ్యపుమూఁకలు పైఁడికొండపై
ననయముఁ గాపురంబులుగ నన్నియుఁ గాచుచు నుండు నెంతయున్.

చ. తోఁటలు లేని త్రోవలును దొరపుజన్నపుఁ గంబముల్ గడున్
నాఁటనియేటి పెన్దరులు నాడెపుఁ బాములకీనియాళ్ళు నీ
టాఁటని గాటపుం జెలువు లారయ నబ్బుర మెంచి చూడ న
న్మేటియయాతి యేలు పుడమిం దగునబ్బలియుం దలంపఁగన్,

సీ. తలఁపఁడు జేజేలు పోలసుదిండ్లనుగొండఁ గలఁచిననాఁటి యంకిలియొకింత
యొఱుఁగఁడు తనలోన నేప్రొద్దుఁ బాయక యెచ్చువార్వపు టగ్గి యొగ్గుమదిని
మఱచెఁ జాల్పేరింటి మగువనేలినవేల్పు చిలుకువేఁకిమినిఁకొకలఁగఁబడుట
యొఱుఁగఁడు మత్తిల్లి పరఁటిపుట్టుపుగ్రుక్కఁ గొనినయప్పుడుగలకుతిలపాటు
నయ్యయాతి గడంగి నెయ్యమునఁబుడమి
వేల్పులకుఁ బైఁడిరొసఁగెడు విడుపునీట
నిండికొదవేమియును లేక యుండెఁగడలి
యతనిచాగంబు లెక్కనెన్న నలవియగునె.

క. ఆరాఘవేల్పు రాయఁడు । పేరప్పుఁబేరెంపునైన వినఁబడకుండం
దోరముగఁజిల్వతేనికి । నూరటగాఁ బుడమిఁ దాల్చి యొక నాఁడాతన్.

సీ. పదియాఱువన్నెల పసిఁడిగోడల చెంతఁ దిరమైన కస్తూరి తిన్నియలును
పాపమేపరిచ్చ పలకలఁ జెంగల్వ దోరతాలఁ దీర్చిన మాలములును
మగమానికంబుల తెగలబోదెలచేఁత పగడంపు గొప్పకంబములగములు
పెద్దతామర కెంపు బిగిపట్టియలచేత సొబగైనముత్యాల సోరణములు.
వాసియేనుంగు కొమ్ములఁ జేసినట్టి
బోరుతలుపుల చేతఁ గప్పురపుఁబనుల
యొరగులును మించుకోలువునుప్పరిగెలోనఁ
బరఁగు గొజ్జఁగి చల్వచప్పరమునందు.

సీ. అలవేల్పు దొరపంపినట్టితలంపురా పనియడ్డపంబొక్క పడఁతి చాల్పఁ
జెలిమితోఁ దామర చెలిపట్టియునిచిన బలునరంజీ యొక్క చెలువపూనఁ
గలఁగి గాడుపుతేఁడు కానుకంపిన వెల్ల వీచోపుఁబిద్దలు వెలఁదులిడఁగఁ
జైఁడిరాయఁడు కూర్మిఁ బనిచిన సెత్తమ్మి కెంపుగిండియొకర్తు కేలనలమ
వెఁడియును సేలచెఱఁగులనుండు రాజు । లరికినిచ్చిన కన్నియల షఁకువలను
గదిసి కట్టడయగు నూడిగములు సేయఁ । బచ్చసింగంపు గద్దియపైఁ జెలంగె.

క. మానికపు సొమ్ము రంగులు । పూనికఁ జనదైన మేని పొలుపునకుఁగడున్
మానసియారతులయితగఁ । దానాకమరుఁడనఁగ నొఱపుఁదనముఁ నొఱపై.

సీ. ఆహాపరాకు విదేహునికానుకే సొబగైనయట్టి కస్తురిమెకంబు
తెచ్చెరికయ్య మాహిష్మతి యేలువాఁ డనిచినాఁడీ చిన్నయలుఁబోండ్ల
నవధారుకుంతలుం డంపినవీయాము పొగరుచే మీఱునేన్గులగముల
చిత్తగింపుము స్వామి సింధురాజంపెను వడిమీఱునీ మేటి వారువముల
ననుచుఁ జేరొక్కనికటికవాండ్ర గ్గలంపు । రవళిగాఁ జూపి తెలుపఁగాఁ దవిలిపాని
నల్లనల్లనఁ గనుఁగొంచు నల్లసిల్లి । యపుడు పేరోలగంబుండె నయ్యయారి.

వ. అంత.

సీ. గురివెందపట్టెల్ల కనుదోయి సందిళ్ళఁ బీలిదండలు గూర్చి చాలఁదొడిఁగి
యెడ నెడ పికిలిపూలిడిన సంకుల పేర్లు కోరెంద పూసలఁ గూడఁ దాల్చి
గుఱుతుగా మెఱయు జేగురుపొట్లమీఁదఁ దంగేటిపూఁబారలు రాగిల్లఁ దాల్చి
బలుపైన పాలుటాకుల బొట్టు దట్టీల దిందుగాఁదీగెల పిండుసుట్టి
కులుచ చేతులు మిడిగ్రుడ్లు కఱకుమీస

తిరుటిగ్రమ్మెడు మేనులు నిటుకుబోర్ర
తేటనమాటలు జగన్నాపిఁచుగురులుఁ
గలుగునెటుకులు దఁ బోడగనఁగవచ్చి.

గీ. ఓకలిపూలుబూతపిల్లు తేనికకొమ్ము । లలరుఁ జేపపెద్ద వెలగపండ్లు
వెదురుఁబ్రాలుతాతివదనికల్ గసగసాల్ । జల్లిమెకపుఁజాలుఁ జాఱపప్పు.

వ. పులికూనల్ సవరాలు కస్తురిమెకం ల్లేళ్ళు కుందేళ్ళు పం
దులు కాఱ్పోతులు గుర్రేదులును మన్నుంబిళ్ళు సివ్వంగిపి
ల్లలు మొత్తంబు జవాదిపిల్లులు మొదల్గాఁగానలో వానిగుం
పులఁగై కానుక వేసి యాదలల మోడ్పుం జేతులం గూర్పుచున్.

ఛ. బాగిమ్రొక్కి లేచి యిట్లనిరి.

సీ. కొండమల్లయ్యచే నుండనం మరుగాని జంకను గానమేనంకనైన
కాకటియారాజునకు నున్నదందురుగాని కాతెనుపోతును గానమెచట
నలకంబమయ్య దానైన దేమో కాని సింగమొక్కటియైన సెలలలేదు
గాలిదేవరకును గలదటందురుగాని యిట్టి నాక్కటిఁజూచి రౌతుగమెందు
పాళినేటటమీరు వేఁటాడుకతన । నిప్పుడేఁడాధిరోల్ సామి యేఁగుదేమి
నేలయీనిన తెఱఁగున నోలినెపుడు । కడిమినెడయీక తిరుగు మెకంబులడవి

గీ. చెలుఁబోళ్ళు చదీళ్ళును జేరిచొచ్చి । పయిరుపచ్చలు మేసియప్పాటఁబోక
పల్లియలుఁజొచ్చి తోఁటలుపాడుచేసి । కావగంబునఁ గమపులై గాసిచేయు

క. ఏటికిఁ జెప్పఁగ సామీ । మీటినఁజకురొలుకునట్టి మెగములుమిగులన్
గాటములైనయమ్ములు । నాటకతియగాడుఁ బాలమూలన్నియుఁజాలై.

వ. అన్నివిన్నపంబు చెంచులవిన్నపం బాలించి సంతసంబున వారికినుడుగరలిచి
నేఁడు వేఁటయని వీటంజాటఁ బడవాళ్ళంబంచి పేరోలగంబువిచ్చి కొలు
వారల ననిచి నసుచు సంతసంబునఁ దన నగరికిం జని తగుపనులు దీర్చి వేఁట
నంగగు సింగారంబునం బొంగి చేతులు పొంచల్లు గాఁగలుగు సిద్ధంబుల
వాయిదంబుల పెక్కరవలి దవిలి నేలచెఱంగుల యేనుఁగుల చెవులకుం జెం
గొలువఁబోఁజులునడువం బుడమిం బాడముసంబమ్ము గ్రమ్ము చిమ్ముచీఁకట్ల న
దంబుల బెడిదంపుఁజాయలు విరియింప నొక్కవారువంబు నెక్కి వెడలెనప్పు
వేఁటకాండ్రం నాయితంబై.

గీ. లేటివలలును మేటిఁకుందేటివలలు । నెలుకవలలును నవదండ వలలుదొడ్డి
వలలుఁబందిటి వలలును బలువుమకిలవలలు మొదలుగఁ గలిగినవలలుమత్తి

క. ఉద్దవిడిఁ గవియుకుక్కలు । గద్దఱిసివ్వంగులిర్లుఁ గడు నేచిన స్ఫీ
తెద్దులు మొదలుగ వేఁటకు । దిద్దినయవి ప్రోఁగుఁ దాళ్ళఁ దొరచీరగమేల్.

క. బలుపైన వేసడంబులు । జలకట్టెలు నోరణములు సాళ్వంబులు గి
ద్దులు మొదలుగఁగల విడివే । టలపులుఁగులు పదనుతో మిటారింపంగన్.

గీ. కాలుకోడి కాఁజు కక్కెరపూరేడు । కేరజములు మఱియుఁ జేరుగలుగు
చిందమొదలుగాఁగఁ బొందివేఁటకుమీలు । పిట్టతెల్లగూళ్ల బిట్టు చెలఁగ.

క. మరితెరలుఁ జిక్కు ములువం । కరబోనులు త్రాళ్ళునురులు కాలుకులును జే
గురు గండెలు తలముళ్ళున్ । గరిబిలుకులు విండ్లులోనుగాఁ గొంచు వెసన్.

వ. వేఁటకాండ్రు గొలిచినడువ సంతసంబునఁ గొంతదవ్వరిగి యంతట బలుమూఁ
కలమెకంబుల నిలుపున్నట్లుగా నేమించి వేఁటకుండగినప్పోఁజులతోఁ జనిముందట.

సీ. నింగిచీటలువాఱఁ బొంగుసింగంబులరవలి చేదెసలెల్లఁ జెవుడుపడఁగ
పాలసుదొబ్బలను బ్బుపులుల పెన్బొబ్బలఁ గజలియు బలుమాఱుఁగేలఁగి పోరల
వీర్కనేనికమూఁక విఱుచుమ్రాఁ ల మ్రోఁత పెటపెటల్ మలలనిట్టటుగఁ జేయ
మీఱుచునెట్లాడు కాఱుపోతుల కొమ్ము చప్పుళ్ళఁ బులుఁగులు కుప్పగూల
గొరగొరంజను పందుల ఘుర్ఘురంబు
జడిదములఁ బుడమియు వడవడవడంక
నెప్పుడు నైడయూనిచీఁకట్లనివరు గొనుచు
వాంటిఁ జొరరానియట్లుగా నుండె మఱియు.

గీ. ప్రొద్దువాయులు దూఱకపాళ్ళు చేసి । యిసుముచల్లిన రాలక యిరులుగ్రమ్మి
నడవఁగారాని యొక్క కారడవినవుడు । కాంచి వెఱఁగందె నారాచకులతేఁడు.

వ. ఇట్లు కాంచి వెఱఁగందు డెందంబున నయ్యడవిం గొంతదవ్వరిగి ముందట.

సీ. అలరుశస్త్రుతీనై ఒలికి వాకిళ్ల చెంతల పైచిపోయిన తట్టుపుణుగు
గోడలుపూయఁగఁ గ్రుమ్మి గంధంబున మేదించిన ట్టిజవ్వాది యడుసు
నాడాడ సరిబేసు లాడి పోవిడిచిన కుదురు వెదుళ్ళలో ముత్తియములు
బలుపు ఱొనికకొమ్ము టులవలపైఁ ద్రోవఁ దవిలించి కట్టిన సవరములును
వంటకట్టెలకని తెచ్చి వాములిడిన
యగరుమ్రాఁకుల పైఁ బండనాఱఁ బెట్టు
కప్పురంపు టునంటులు గలిగి మెఱయు
నెఱుకుపల్లియ లోకకొన్ని యెదుటఁ గాంచి.

సీ. చెవులకీతెల్లయుచ్చితకాయలెంతేసి పారుటాకులది కుప్పసమిచప్ప
లయ్యకుఁగిట్టనెం తరటాకు గగ్గెరాయీపచ్చతాడిబిల్లేపదాకా
వెళ్లఁజుట్టిన వెట్టి వేళ్లాకో చేతులఁ బండుదీఁగెలవి గొప్పలుకడేలు
తలకువేసీఁకలో తాల్చిరియీలాగు నీయచ్చగురిజపే రెండుఁగలిగె
రాజు గాఁడన్నకంబము రాయఁడితని
వేసమును మేలు బాగెను సేసియుంట
నిపుడుగనుఁగొంటిమని పల్కి నెలుకు దొరల
ముగుదమాటలువిని చాలనగుచు నలరి.

వ. చనుచున్నతో నిచ్చోటువేఁటకు వాటంబని వేఁటకాండ్రు విన్నవించు మాట
లాలించి వేఁటవేట్టుమని పుడమితేఁడానతిచ్చిన.

చ. దురములవారువంపుగమి ద్రొక్కఁగఁ జేచిన దుమ్ము గ్రమ్మినన్
బురుదయియుండు నాకడలిఁ బూనికనేనిక మూఁకఁ జేసిపే
మరుబుసకొట్టఁగా నెగయు మవ్వపుడుంపు ఘనీటి చేతరా
సిరిపయిఁగూరిమిన్ మగుడఁ జెల్వుగ నించిన యాభగీరథా.

క. తెల్లివిన్ బుధమిన్ దగుక । ల్వలరాయా మైదనర్చు వలరాయ కడన్
గలనైనఁ గెలుఁగక । కలనైనన్నైఅయు పెంపుగల ముక్కంటీ.

మత్తకోకిల. పోరులం దెగినీవు మారుతు ప్రొద్దునెన్నడు మొక్కటన్
జేఁబల్విడి దూఱిబంగరు చేలయున్ సిరితోడిసిం
గారమున్ సుడివాలుచిందము గల్గిసొంపులమీఱుచున్
రాఱు వేలుపుఁ జానలిండ్లకు రాసిరిందగు నేర్పరీ.

గద్య. ఇది శ్రీమదన గోపాల మంత్రప్రసాద లబ్ధసారస్వత సుకవిజనవర్ణనీయ వచో
విభవభావనామాత్యతనూభవ పొన్నికంటి వంశవర్య తెలగనార్య ప్రణీతం
బైన యయాతిచరిత్రంబను నచ్చ తెనుఁగు కబ్బంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

క. సిరివంటి బడేబీబీ। బిబిజోడికి వెన్నుఁడనఁగ వెలయుచుమిగులన్
గరకరికలఁ దనరెడు శా । సిరులందు నమీను ఖాను చెలువములగమీ.

వ. అట మీఁది తెఱంగు వినుండు.

సీ. కంబళ్ళయ్యరోమములు గలిగించు నీకొక్క గరుటాలపంతుకుఁ గాన్కనిత్తుఁ
గాత్రేంద్ర మేకములకదుపురాఁ జేయుమీ జింకనొక్కటి నీకుఁ జేరిత్తు
మలలమ్మ వేఁటలో మాపాలఁ గల్గుమీ సింగంపుఁగోదమఁ ద్రెచ్చెదము నీకు
దుర్గమ్మ కాఅలు పోతుల లోను సేయుమీ తొలియుద్దగా నిత్తు మంతనొకటి
యనుచుఁదమ వేలుపులనెల్ల మునుదలంచి
వేఁడుకొని మ్రొక్కి వాకట్టు వేస్కొనుచు
వలను తెస్సైన మిక్కిలినలరుకొనుచు
వచ్చి రేలికలు వేఁటాడఁ జొచ్చిరపుడు.

క. మునువడిన మేకముఁ గొనిచని । తన క్రొత్తు పెకల్చి నెత్రి గడిగి కటారిం
గొనిలోఁ కపొడిచి యొకఁడా । ననఁగ సురావించెనయ్యయాతికఁ గడఁకన్.

వ. అంత నేలుకులు కటకం బలుకులు చెలంగఁ దెచ్చియార్చిన.

తే. తొలుత్రిమింగిన యా నెలల్ నెలవులందుఁ
గడఁగి వెడలించు నెలదిండిగాములనఁగఁ
గొమ్ము పందులు వెడలె ఘుర్ఘురములదరఁ
బొదలలోనుండి యప్పుడార్పులకుఁ గాక.

క. పొదలట్లు వెడలు పందుల । కదుపులఁ బట్టె దలు దిగిచి కవియించిన పె
ట్టిదమైన జాగిలంబులు । చెదరక దాయంగఁ జూచి చెంచులు కడఁకన్.

క. వడిను సికొలుపుటయును నిరు । గడలన్ వెఱవంకఁ జేరి కలువఁగఁగినుకన్
గుడిరొడవఁ దిరుగు నెడమం । గుడిదిరుగన్ సాగిపోక గుటగుటలదరన్.

ఉ. అంతట నొక్క చెంచు కడు నగ్గలికం జని పందిపోటు మై
చెంతకు బోవఁ జూచుటయుఁ జిందఱఁ గొమ్ముల నెత్తఁ [illegible] నిం
త్రింతలు చెక్కలై పడఁ బయింబడి నొంచెఁ బిడేన దాని క్రో
వ్వంతయుఁ గాతి కాఁచియ్యచటా ఱక నేతనుదోఁగినట్లు గాన్.

ఉ. కుక్కలనొంపఁ జూచి మఱికొందఱు కొన్నిటిఁ గొంగవాలునన్
బక్కలు చించినన్ గదిసి పైఁబడి కొమ్ములవారి నందఱన్
జెక్కలు చేసినం గడల చెంచులు వేజముదాల్చఁ బందులన్
ద్రొక్కులువాపి రన్నిటిని వండఁగఁ జెండిన మాడ్కినందఁగన్.

చ. ఎదురుగఁ జీటపెట్టుకొని యెవ్వరిఁ జేరఁగనీకనల్గదన్
గదిసిన కుక్కలన్ దునుము గద్దఱిపంది నొకండు పెన్నుచే

యెదురుకమ్ముపిడిఁబొడిచియంటఁగఁ బట్టుచుఁ గొఱఁగొట్టినన్
మెడలఁగనీక తెప్పినను మెచ్చులొసంగెను రాజువానికిన్.

సీ. వేల్పుమన్నినికై వెఱచి పెన్బొదలలో నొదుగుకాటుకకొండ నొదమఁ నఁగఁ
బ్రొద్దున కైలొఁగిపోయి సందులడాఁగి బెదరి వెడలు నిర్ల పిల్లలనఁగ
నచటెల్లఁ దమచాయనంటినట్లుగనుండఁ దిరుగులాడెడి నీడదిన్నెలనఁగ
నడవిమున్నీరంచు నరుదెంచిపోలేక పూనిగ్రిమ్మరు మబ్బు పోనలనఁగఁ
దాఁగుబ్బలి దెస యేలు దేవరలిగ
పుడమిఁజూపిన తఱబంట్లు ప్రాపలనఁగఁ
జూడమేనులుగరువాల్చు చొప్పగలుగు
నెలుఁగులనుజూచి మదినుబ్బి యెలుకు లెదిరి.

క. వడినొక్కయెలుఁగు చెంచుల । గడచితనఁ బొడువవచ్చు గద్దతియెలుగన్
మెడపట్టి కొన్నఁగ్రిందను । బడిముప్పిడిచిన తఁడు బోరఁబగిలించెన్.

క. వాఁగని వచ్చి పైఁబడు । వానిని బల్లెముఁ గొంగవాఁడుల సురెలన్
మేనులు వ్రాలిచి పెంపున । తేఁకిసంతసము చేసి తేసిరిటడఁకన్.

వ. అప్పుడొకకొండఁడు.

ఉ. చెంగటఁబాఱుతెల్లఁగని చేతులసన్నల నెల్లనిల్పి సి
వ్వంగులబంట్లు డించి తగవానికిఁ గన్నులుఁగుల్ దెరల్చియా
ముంగఁచాఱఁజాపుటయు మున్పగనాయుచుఁబోయి పేరువన్
జంగున దాఁటి పైకురికి చంపికలంచెను వానినన్నిటిన్.

గీ. పెంపుటిల్లులు కినుకలు పెనఁపోయి । కొన్ముసప్పుఁదగిలించు కొన్నసరిగ
రాజుచూడ్కులఁగఁజెప్పంగరానికడిమి । నీటిముఁగ్రుమ్మి నొంచిరి లేటిమగల.

క. ఎద్దులుమఱుఁగులుగాఁజని । గద్దులులై చేరువన్ మెకంబులనాలో
నుద్దవిడి నొంచరలవున । నద్దిరయని యయ్యయాతియబ్బురపడఁగన్.

క. మిడిబోనులఁగాలుచ్చులఁ । బడఁదోఁయుఁబోఁగుల్లోనుపఱచియు తెల్లన్
వడిగలజింకలనెల్లన్ । బొడిచిరి కడుఁజెంచులాఱుపులఁ జదిరిదరన్.

వ. అప్పుడు.

గీ. పాదివేఁటచూడఁబడరెడు రాత్రేని । మదియెఱింగి తడవుమసిన పెలిచె
కాఁజుకారుకోడి కక్కురపూరెడు । చిందలున్న గూళ్ళు చేరఁదెచ్చి.

క. ఎడఁగలుగఁజెట్టి తలుపుల్ । విడనపగావించు రవలి నిచనిగూళ్లన్
బడుపులుఁగులసుసుములతోఁ । గడునేడుకఁదెచ్చి యొకఁడు కానుకచేసెన్.

గీ. అప్రదుష్టుఁ డివేఁట యిడుమని యానతిచ్చు । రాజు ముంగలికడకుఁ జేరంగవచ్చి
లగుడహస్తాళ్వఁబు డేగలోనుగనుగల్గు । వేఁటపుల్గులఁబడిచిన వింటిజోగసీ.
సీ. కొక్కెరపూరేడు గొఱవంకలావుక పొన్నంగి కోవెలకన్నె లేడి
జెళగువ్వ పాతులావిల మాసతప్పడు గాఁడు సెనలిపాల కాకిచిలుక
బలితపువెలిచె పావళము తీతువుచింద కక్కెర యేట్రింత కారుకోడి
కాఁజు బెగ్గురు నీరుకాకి కంకణము కొంగదాబయి గువ్వ వంగపండు
మొదలుగాఁగల్గు వానిని మెదలనీక । కదిసినున్గోళ్లఁ గొనలను గుదిచిపట్టి
పొదలు చనుత్రెని మదికినింపొదవఁ జేసె । నెలమినప్పుడు విడి వేఁటపులుఁగు వెల్లి.
గీ. అతనారావవేలుప్రహాళి యెత్తెఁగి । కడిమితో డుతనవ్వేఁట కాంట్రుఁగడఁగి
పొడవు తైయుండు తెరలెత్తి పోఁగుదీర్చి । బలు మెకంబులవల లందుఁబడఁగ నార్చి.
క. పిడుగులపప్పుడు వడువునఁ । గడుఁరొప్పెడు మెకప్రగద్దికలకల్లుకకయే
కదల వెడలంగఁ ఏయక । పొడువఁగ నారవలి నింగి పోరుకలంగెన్..
శా. రాజం తన్బలుపైన వేఁటతమిచే ఠాగిల్లి కెంగేలిపై
నేజాద్రిప్పుచు లాగి వాగె బలిమిన్ దేయించు నాకట్టమ్మడిన్
తేజీదోలిన ముందువెన్కరగ కెంతే బీతలో బ్రుంగి తా
మేజాడ జరఁగా నెఱుంగకొదిగెన్ హెచ్చై మెకంబుల్ వెసన్.
వ. ఇట్లుగాలింగేలి గొను నుకువడి మెఱవడి గారవపు వారువంబు నడలించి
తెరలోనకిం గదలించి.
క. పొడిచిన నేజావెంటనె । వడిఁ బైకొని చొకళించి వచ్చినపులులన్
మెడ తెగలింపెను బెతిదపు । టడిదంబున నేల గప్పినట్టుగ నుండన్.
క. ఆపగివిద్రేసియుడుగక । యేపునసింగిణికి నారి యెక్కించివడిన్
గోపుల బెబ్బులులంగని । తూప్రలసన్వానినోళ్ళ దొనలుగఁజేసెన్.
మహాస్రగ్ధర. అనుకుం జూపుల్ దగన్ దామకుగులు పుడమిన్ హత్తనీకేగు తేళ్ళన్
గని తేజీఁదోలియంటిం గదుముచు మెఱుఁగుల్ గ్రమ్ముచుండంగ మున్నే
సిసితూప్రుల్ వెడిడియొంటం జెలఁగుచుఁదునుకల్ చేసి చే నేర్పుమీఱన్
దనవాలుం గట్టికన్నుల్ దలఁపుచు మదిలో దాఁచియున్నట్టి కూర్మిన్.
స్రగ్ధర. తుండింపన్ మన్నుబిళ్లన్ దునిమెఁగణుసులన్ ద్రుంచెఁ జిన్వాంగి మారాఁకన్
జెంపాడాం గొండగొల్లన్ నెలిగనెలుఁగులన్ జించెఁ గార్పోతులన్ మై-
కంపల్గాఁ జేసె నిల్లన్ గలఁచెఁజిఱుతలన్ గండ్రికల్ చేసి నేలన్
నిండించెన్ దుప్పలంబన్ని దమునకొకటిన్ లేకయుండంగ నచ్చోన్.

క. ఇట్టి కేళీ కేఁటూడెడుతఱిఁ । దట్టుకున నాకయిత్రి తెరలు త్రాఁటివడిం జెం
గ్గట నఱుకనెఱుకదొర్లా । ర్చ్చటయుఁ దేఁడలుకదాని చొప్పన విను టెన్.

వ. చనంజన మ్మొందట.

సీ. చల్లనితలఁపుఁరాబల్లమీఁదట జిల్ల జేర్కుల్లాడెడు వేల్పుఁజేడియలను
దమపాటఁగరఁగు సిద్ధపుటాల నీటనందఱు నోల లాడుకిన్నరులగములు
గవుల జేజేనప్పు కాంద్రతో వలరాచ మచ్చికఁ జెరలాడు నచ్చరలును
పచ్చలగనులపైఁ బసిమి పచ్చికయంచు వడిమేయవచ్చిన పుడుకుఁబసులు
కెంపు నెలవులు గాంచియుంకించితమ్మి కోలఁకులనివచ్చి కాకున్నఁగలఁగియపుడు
మగుడ నేగెడు నంచలఁదగిలిపట్టి । మెలఁగు తెలిగంటి కొనిరెలుగలిగి మతియు.

సీ. చెట్టుగానడివంకఁ జుట్టివచ్చిన మబ్బు వెలయు నేనికతోలు వలువగాఁగఁ
శైలముండి క్రిందికిఁబడ్వ జెగుఱు సేలు లోడల వ్రేలెడు పల్లజడలుగాఁగ
నెత్తంబు క్రిందటి నెత్తమ్మి కెంపు తాగని పెంపు వేలిమి కన్నుగాఁగ
ననయంబుఁదారిఁగి పేరిన మంచు వెన్నెలల్ ఒలికెడు నెమ్మేని తెలుపుగాఁగ
నెవ్వడుఁబాయకయున్న మిన్నేటివనరఁ । జేర్చిఁగొండలతేఁడను పేరుమెఱయు
నేల్పుమలవింటి దేవర పోల్పు దాల్చు । జన్నపుఁదిండి విడిమట్టు చలువగట్టు.

ఉ. మించినయామచేనుఁగుల మీఁదికిఁ జెంగున దాఁటియాఁదలల్
చించిన గోళ్ళలోఁదవిలి ఒందిన ముత్తెము తెల్లఁ జట్లపై
మంచునఁ జేరి దాకొనిన మాటికి నమ్ములఁ ద్రవ్వి త్రవ్వి య
చ్చెంచు నెలంత లేబునుర సింగపుఁ జాడ లెఱింగి యచ్చటన్.

క. వలిగాలి నెఱుకుబిడ్డలు । నెలవులకడ కెంపుటాలు నిప్పుకలనుచున్
చలిగ్రాఁగఁగ వత్తురత । ల్లులచంకలు డిగ్గి పచ్చలుండగనచటన్.

ఉ. విన్నననేగుతామరల వింద కిలాతపునీఁడలెప్పుడున్
వెన్నెలరాచతాలఁగని వెళ్ళకనీళ్ళమునింగియున్నవీ
మన్నులటంచుఁ జెంచెతలు మాటికి నమ్ముల సేసి నాటమిన్
మిన్నక సిగ్గునం గదలి మెల్లనఁబోవుదు రిండ్లపట్లకున్.

వ. మఱియుం జూపఱ మరులు గొలుపుచు పురుని యుసులసరులై యిరులుకొ
కఱకుఁ జూఱుకుఁజూపుల కోపులవలపులు గొలుపు నెఱుకు టిఱుకుగుబ్బెత
విప్పుఁగప్పుఁ గొప్పుల యొప్పులుగని తెమలి వైవలి పించంబులనుచు నెఱ
పఱచి యందపు గందపుమ్రాఁకుల మోకల బెట్టుఁబట్టుకొను చిలువలతలలను
క్కలకునుకులగు మానికంబుల రంజిలు కెంజాయ చిగురని పొగరున నెగరెవ

కోయిలలును వడిశడిమీఁది కడనడరుచుబీరపుఁగుప్పలై తిప్పతీగెంగొప్పలగు చుప్పలకంగాక జెగ్గలి నేలకుడిగ్గి పెంజిలువలుంబోలె మలలచట్టులమలకలై జాలునెలయేటులును జలువ నెలవులగు కలువరాచ జాచట్లుపలపై వలపుల్తోఁ బడుకొలఁకుల కెలఁకులందగులు మొగిలుతెరల యొరల మణుంగునం గర్గం గుచు మగువలె బిగువుంగవుంగిళ్ళఁ జొక్కు జక్కవల పెక్కువలును మూరు వులై సింగంపుజంగిలికిరవులై విరువులగు నరవలంగరువలి మేపుడుదొరపడ గలపై నిగుడు సొంపులగు కెంపులరఁగులు తొంగలించి మీఁదికింబచరించె ననమించు తలిరుబ్రాఁకులునుం గలుగునగ్గుబ్బలి సోయగంపుటుబ్బునకుమై నిబ్బరికింప నబ్బురపడియబ్బలియుండు తనలోన.

మత్తకోకిల. నీటిపుట్టుగు పట్టియెన్నఁడు నెమ్మిఁగానఁగ లేనియ
మ్మేటి వేలుపురాయఁడా మరుమేపుకందొర మామగా
నేటిసేటు తపంబుచేసెనొ యీవడంకమలంచుఁడా
మాటికిన్ గొనియాడుచుంజని మన్నతేఁడటమందటన్.

సీ. ఉబ్బుబుగ్గలు గబ్బిగుబ్బలు గాఁగ చిత్తరమైన తరగలు తలలు గాఁగ
జాలగుతోగలు ముత్యాలపేసలు గాఁగ మురువగు వెలిదమ్మి మొగము గాఁగ
దోరంపుఁదామర తూండ్లు చేతులు గాఁగ నౌతేఁటిచాల్పు నూగారు గాఁగ
బలులోఁతు సుడియె పొక్కిలి గాఁగ మిక్కిలి కొమరైన ఇందంబు కురతి గాఁగ
గప్పుగల నాఁచు కొప్పై కొప్పు గాఁగ
మేఁతలిడినంచలిరువంక మూతిగ అవ
రాణఁదులకించు పూఁదీఁగెవీణె గాఁగ
బలుకు చెలనాగ యన బోలె నలరిమడియు.

సీ. ఇసుమనఁగావించి యెఱఁగి జాబిలితాల్పుఁ దగఁ గొల్చు నజ్జడదారి తుటుము
గాలి యోగిరము గాఁగ నీటిలోనఁ జబము లొనర్చెడు నిరాబారి గములు
నేచవుల్ మనుమానిలో చూపు గామిన్ను కడలఁ దోఁచు వెలుంగుఁ గాంచువారుఁ
గ్రుంకి మోనీటి కెలంకులందును వన్నె బ్రముగ్గువెట్టెడు వేల్పుమాద్దియలును
బసిఁడి వేఁడెడు వ్వారికినొసఁగ వచ్చి । దరులనిల్చిన జేజేల దొరలుఁ గడల
నడవి పసవులు మెదిచి పైనలందుదబిసి । కన్నియలపిండు నెంతయుఁ గలుగు దాని.

సీ. తులకించు వేలుపు తొరలకేళాకూళి పసిఁడికెందమ్ముల పంటచేను
జుట్టునట్టువ తేజి జోదుఁ గాంచినదంట సగరు లేగిన నాఁటి యుగితిత్రోవ
వెడిదంపు జడదారి తొడదూఱిన వలంతి నలువ ప్రారువమును చెలఁగుచోటు

జగమ్మేలమూటికై జంగఁబాఁచిన జాఁగ । నుడుగుల చెలిమామ యడుగుఁ జేసుర
సన్నగఁదనుఁజూచు వారికెవ్వరికైన । మలబిడారురు మలఁకలనలరు పేరుఁ
బంటు తేరును వెలిమికంటితీరు । నాసఁగు ప్రోడయునై చాలనాఁవరుడాని.

క. రంగుగఁజూప ఆకోర్కులా । సంగన్ దోసంబులడఁపఁ జను దెంచినయా
గంగన్ గనిమైయొల్లను । బొంగందగ ముక్కి రాచపుట్టువు మదిలోన్.

సరసిజవృత్తము. కప్పగఁదోలున్ గొప్పనజాలున్ గనువినుకులనాడికములగు సరులున్
దిప్పబిడారన్ ద్రిప్పనితేరున్ దిరముగఁజనుపులఁదెలిపెడు తెలియున్
గప్పగుతూపున్ గొప్పగురూపున్ గడలినిదలువఁగఁగలిగినపువ్వున్
దప్పకయిచ్చున్ విప్పగమెచ్చున్ దనునటుపొడఁగనఁదడవెవ్వరికిన్.

వ. అనియమ్మన్నీటిరాణి వెన్నుమాటికింగొనియాడుచుఁగొంతదవ్వరిగియచ్చట.

తోదకము. మావులుఁజిన్నలు మాదిపలంబుల్ । క్రోవులుఁబొన్నలు గోఁగులునిమ్మల్
మోవులునోవులు మోహనగులొద్దుల్ । రావులునిప్పలు రాణఁదలిర్పన్.

సీ. మఱిఁగూర్మలుప్పొంగ మొదవు బాతెంతల పురుడోము ముదుసలి పూలులకదుపు
బలుదాడులగుచు బెబ్బులుల బిడ్డలనిచ్చ విసువకపెంచునాఁ బసులపదుపు
తెలిమిమింగిసపిల్లతె డదాఁకకయుండఁబడగలడ్డముపట్టు పాఁపగములు
నెలికపూపలవీఁపు లెక్కించుకొనిసారె నలరించు జంగుపిల్లులతుటుములు
చేరిసింగంపుఁగొదమల చెమటలాఱఁ । జెవులవిసరెడు నేనిక చేడియలును
గారులామున నొడలెఱుంగమినిజూచి । మేఁతలందిచ్చు తెఱనోటి మెకములవురు.

సీ. ఆఱఁగట్టినకావిచీరల కెంజాయ చిగురుజొంపంబుల చిన్నఁబోప
నోలినిచ్చలుఁజేయు వ్రేలిమిపొగలు తుమ్మెదదిమ్ములకురంగులొదవఁజేయఁ
దులకించు మూడవతొలిపల్కురవలి కోవెలకూఁతలకు నొక్కవింత నెరప
ముంగిళ్లబాసపాల్ ముద్దియలిడిన ముగ్గులు పువ్వులకునిండు తెలివినింపఁ
గలుగు ప్రాఁకులుజన్నంపుఁగంబములును । దడఁబడంగనుదగునాక్షతవిసితోఁట
గాంచియబ్బురపడి కోర్కిగడలుకొనఁగ । రాచవేలుపుతేఁడు చేరంగవచ్చి.

సీ. పటికంపుమురువులు పాఁపకొమ్మంటుంచుఁ జిలువలతేండ్లు చేతలఁజెనంగ
జడలలోనిండ గొండ్లిడిన పుల్గుల ప్రోఁత చెఁగ్గుచునల్లడల్ చెవుడువఱుప
గమిగూడినరప గడ్డమువట్టి వ్రేలుచుఁజింకిలీకంబులు చేరియుఱుక
బెట్టుగామైనిండఁ బెట్టినచెదలకై గొఱవంక లెప్పుడు గోర్వప్రవవ్వఁ
బ్రాఁతచదువుల తుదలనేర్పడిన మెఱుఁగు
పుదినిగనుఁగొంచుఁ దాపెలిమ ఆచికడిఁది

దబమ్ముగావించు జాబాలి దండకరిగి
ముందటికేగి స్రాఁగిలి మ్రొక్కుటయును.

వ. అప్పుడాః చప్పుడాలించి.

గీ. అల్లనల్లనకనువిచ్చి యతని పేసి । సోయగంబును బీరంబుచొప్పును రువు
తడవు గాఁజూచి మదినిసంతసము గ్రమ్మ। నపుడు జడదారి రాయఁడిట్లనుచుఁబలికె.

క. అన్నా నీపేరెవ్వరు । నిన్నుంగనుఁగొన్న నహుషునింజూచినయ
ట్లున్నదియారాపేలుపు । గన్నకొమారుఁడవె నీదుకైవడిఁదోఁచన్.

చ. అనవిని రాచవేల్పదొర యాయనఁగన్గొనికూర్మి నెమ్మదిం
జెనఁగొన నయ్య నేనహుషుబిడ్డఁడఁ బేరు యయాతి వేఁటకో
వున సవరించినన్ వెరలు బోనలుఁగైకొనకొక్కయి ట్రివ
చ్చినఁజను దెంచినాఁడ నదిచేపడనోయను హాళితో డుతన్.

వ. అనవుడుఁ జేరువందగినయెడఁ బుడమితేనిం గూర్చుండ నేమించి గారవించి
యిట్లనియె.

క. రక్కసులు వేదబంబుల । మిక్కిలి నామునొనిలొట్టుమిట్టాడంగా
నెక్కటియొకమెకమునకై । యిక్కావల నొంటిఁదిరుగుటిది తగవగునే.

క. మనుపొకరక్కసిమెకమై । తనముందటి కేగుదేర దానివెనుకఁ బాఁ
జనుదెంచికాదె రాముఁడు । ననువేదుచు మోసపోయి యలజడి పడియెన్.

ఉ. నావుడు నయ్యయాతి మదినాఁటిన ప్రేముడి మజ్జగఁబులన్
బ్రోవఁగఁగావబీరమునఁ బొల్పగు రాముఁడు నట్టిబామెచే
నేవగమోసపోయె నతఁడేమిటుఁదాఁగడతేటనాకునో
దేవర యానతీవలయుఁ జేటపడన్ వినవేడుకయ్యెడున్.

వ. అని యడుగుటయును.

చ. అలరఁ బులస్త్యుమద్దు కొడుకైతగు విశ్రవసుండు రావణుం
జెలువగు కుంభకర్ణుని విభీషణుఁగాంచిన వారమీఁటిచే
బలువున నెల్లెడల్ గెలిచి పైఁడిదొరం దెగిపాఱఁదోలి ని
చ్చలమనఁ దావిగట్టు కడసంద్రములోపలిదీవి యేలుచున్.

క. ఏనలేని కడిమిపెంపున । ననిమీఱిన యింద్రజిత్తు నతికాయుని న
త్తునిఁ బ్రితిఁగాంచె రావణుఁ । డనయంబును జగము లెల్లనలజడిఁ జెందన్.

శా. ఇట్లట్టెంమను బోవరాకవగతో నెల్లప్పుడున్ వేలుపుల్
వెట్టింగొట్టముసేయ మత్తిలివడిన్ విన్నటితొల్లున్న యా

గట్టు బిట్టు పెకల్చి రావణుఁడనంగా మీఱి రాకాసి పెక్కె
బిట్టుం జేసె నతండు తమ్ముగవ యొప్పట్లన్ దనుం గొల్వఁగన్.

వ. ఇట్లెందును నెదురులేక యతండు లెక్కకు మిక్కిలియగు రక్కసిమూఁకల ప్రేఁకంబులతో జగంబులు వగలం బొగల నెట్టికొని కుతిలపెట్టుచు నొక్కనాఁడు.

క. అలవాకయు బలె జేజే । నెలవుపయిన్ దాడివెట్టు నిగఁదన బంట్లన్
బిలిపించి సొంపు పెంపునఁ । జెలఁగుచుఁ బయనంపుఁ దముకుఁ జేయించుటయున్.

శా. రాలెం జుక్కలు గుబ్బలుల్ వగిలె సంద్రంబుల్ గలంగెన్ వడిన్
నేలం గుమ్మరిసారెపో తిర్కెఁ దిరిగెన్ ప్రీలెన్ దెసల్ బీతుచేఁ
దూలెన్ వేలుపు లెంకి పాఁపనెలవుల్ దోడ్తో వెతల్ బొందె వే
జాలిం జెందిరి జేసికంటిదొరయున్ సైరించ కావెన్నుఁడున్.

వ. ఇట్లు తమకు సేయించు కడిమి రక్కసుల పెక్కువల బెడిదంపు నడకంబు దమిగ్రక్క దలఁగదలిచని వెండికొండ కెలంకుల మొనలు విడియించె నప్పుడు.

గీ. సరగ మిన్నను కమ్మతి సంజకొలిమి । బెట్టుగాఁ గాల్చి బంగారు చుట్టువాలు
పేదను వెట్టఁగఁ గొనిపోయి పట్టలేక । విడిచెననఁ బ్రొద్దు పడమటికడలి మున్గెఁ గె.

క. కడకడలి వేఁడి వెలుఁగను । జడవారివడిన్ మునుంగఁజని జేగురుప
చ్చడమారఁగ బైదరినఁ । బడమట నెఱసంజ నిండె బలుపుగ మఱియున్.

సీ. పూనికఁ దగు పేటితేంపసిఁడి యుప్పరిగ వాకిటి తోఁపు తెరయనంగఁ
గ్రుంకు మెట్టున వేల్పుఁ గొమ్మలాడుచుఁ జల్లఁ దులకించు చెంద్రపు దుమ్మనంగఁ
గడు సొంపు చేనొప్పు పడమటిమలమీఁది చలువందుఁ గెంపులచాయలనఁగఁ
దమినాడు తెఱగంటి కొమరులు గావింపఁ బోలుపాంసుపగడంపుఁ బలుకయనఁగ
బ్రొద్దువాసెనవంతలోఁ బొడముచుండ । మఱుఁగు కెందమ్మి రేకుల మూకయనఁగ
విరియుచెంగావననలకు వెన్న పెట్టి । నిండె నెఱసంజ కన్నుల పండువగుచు.

వ. అప్పుడు.

సీ. నింగి పేరింటి మున్నీటిలో నప్పుడ పొడమిన బెడిదంపు బుగ్గలనఁగ
నాకసంబను ప్రమానియందు నొక్కమ్మ డిఁ బూచిన తెలిచాయ పువ్వులనఁగ
మిన్ననుకొల్లనిలో మెఱుఁగెక్కి విరియుచు జిగినుల్ల సిల్లెడు తొగలనంగఁ
జదలను నల్లపచ్చడము పైఁ బచరింపఁ దిలకించు నాణిముత్తెములనంగఁ
గదిసి వలరాచ మేపుడుఁ గంటివెల్గు । జడలలోనుండి వడియుచుఁ గడితపడిన
తేటవేలుపుఁ జేటి పెన్నీటిబొట్టు । లనఁగఁ జుక్కలు గనుపట్టె నలుఁదెలివి.

చ. తలఁపఁగ ననుంగులైన యలతమ్ములలోపల డాఁగెఁ గాక తా
వెలికెట కేగఁగాఁగలఁడు వేఁడిపెలుంగని పేర్చియార్చుచున్
సెలుఁగులఁ బట్టఁగా వెదకు చీఁకటిసోఁకుడు పిల్లలో యనన్
గొలఁకులఁ ద్రిమ్మరం దొడఁగెఁ గూర్కుక మ్రోయుచు గండుఁదుమ్మెదల్.

క. తమ్ములు మొగిడించినఁ దమ । కొమ్ములలోఁ జిక్కి నిక్కు కూరిమిఁ జుట్టున్
ద్రిమ్మరుమగతుమ్మెదలో । నెమ్మదివగ గాకయున్నె నెలఁతలఁ బాయన్.

క. ఇరులు బలియుచు నవఁకుల్ । కరమరుదై కరుఁడు కట్టి కదిసిన కరణిన్
బరఁగఁగఁ దోఁచుడుఁ గాటుక । కరవటముం బోలె నిజ్జగంబు దనర్చెన్.

గీ. పూని పదిరెండు ప్రొద్దులుఁ బొడిచె నేని । యింతలోఁ గానవచ్చునే యించుకైన
ననఁగఁగఁ గలిగిన వన్నియ లలమి తండు । రూపుగా మీఱి చీఁకటి యేపుచూపె.

గీ. తనకుఁ బగయగు ప్రొద్దు వెనకకేనక
కనలు చీఁకటి రక్కసి కన్నులందుఁ
దొరఁగు కణకణమను నిప్పుకణములనఁగ
మోలిచె నెడనెడ మిణుఁగుఱుఁబుర్వులంత.

క. వెలిచాయ దోఁచెఁ దూర్పు । వలనం దగఁ దమ్మివిరులు వాతులమూయన్
నెచూలన వెలవెలనగు । తోలుకడయను నెలఁత మొగము తోరపుజిగిగాన్.

క. కరముల రెఁ దూర్పు మలఁజం । దురఁ డావట నిర్గసోఁకుఁ దునుమంటకై వే
గిరమా నిశ సప్రంగతిదే । వర పంపిన కైపుఁ జుట్టువాలుం బోలెన్.

గీ. సీతె యుక్కు సహారించి విన్నునాఁగ । వలులు వెన్నుని గొలువంగ వచ్చు దివ్య
కూటి తబిసీయు బఱెఁగందు గొనబు మీఱఁ । జందురుం డల్లనల్లనఁ జదలఁ బ్రాఁకె.

క. అతతి వెన్నెలదగు మ । జ్ఞాతా జాబిల్లి వెజ్జ జగమున కెల్లన్
తాతిరిసోఁకిన చీఁకటి । బూతము విడువంగఁ జల్లుబూతియుఁ బోలెన్.

సీ. వేల్పురాయఁడు దన వెలిసూపుఁ దెలిగారు సిగ్రొక్కులఁ గాన కెడఁగలంగఁ
గటిమేనిక్కార పాలికడలిఁ జిల్వలతేనిఁ దెలిదీవిఁ గనలేక తిరుగుచుండ
ముక్కంటి వలిగట్టు నిక్కు మెట్టును నాల పోతుఁ గానక చాలఁ బీతుకుడువ
వలుమొగంబుల మేటి పలుకుఁదొయ్యలి నంచ వెలిమేని గానకున్న వెదకఁబోవ
వన్నెరంగుల్బుతోనరంగులై తలిర్ప । నిగిడి తెలిచాయ వెల్లియైనిండె నసఁగ
నిక్కు జగముల నెల్లను జిక్కు టిల్లి । నిలిమింపం గుచుఁ బండువెన్నెల దనర్చె

వ. అప్పుడు.

సీ. అనుకువెన్నెలఁజాల్చి తునిచి సేవెలు చేసి వెన్నెలపాలను జున్నొనర్చి
గట్టివెన్నెలపిండి గొట్టి వెన్నెలవెన్న గలయ వెన్నప్పాలుగా నమర్చి
గడితంపు వెన్నెల గండ్రికల్ సిగరిగాఁదియ్య వెన్నెలలోనఁ దెచ్చిపెట్టి
రొడలవెన్నెల చక్కెరిడి జోక్య వెన్నెలఁబూనిక నాళీలు గాను గూర్చి
పండువెన్నెలయను వెండిపళ్లెరములఁ। జెలఁగి యుల్లాద్రముపడ్డింపఁ జెలులుఁ దామ
వేడుకలు మీఱ బువ్వంపుఁ గూడు గుడిచి। పొదలు తమితోడ వెన్నెలపులుఁగులమరె.
వ. అప్పుడు.
క. బలునైన రైన్నవి గూర్పఁగఁ। బాలివోవని శేతపాయప్పుం బాగరులతోఁ
దలిమములెక్కుడి వెన్నెల। పులుఁగులఁ గని తనదుమనని బాదలువిరాలిన్.
వ. వలరాజు పూఁదూపుల కులికి వేలంబు వెలికింజని రావణుండు ద్రిమ్మరునట్టియెడ.
సీ. కస్తూరి మొదలుగాఁగలపంబు చేసిన గందంబు ననుపూఁత గాఁగఁ బూని
వెన్నెలపారవంటి వెలిపట్టు వలిపంబు జిలుఁగుఁ బావడమీఁద నలవరించి
వేలుడుగాఁదీర్చి కీలుగంటున ద్రొత్త చతుపకంబుల సరుల్ పెనఁచిచుట్టి
పసిమి నువ్వాంగు మట్టసపు సొమ్ములతోడ నాణిముత్తెపుఁ జేరులను వుపటిచి
యందియల మ్రోఁత చెవులకు విందు సేయఁ
జదల నెక్క సక్కెమాడెను సన్నగాను
బిగువుఁ జన్నుల ప్రేఁగున జెగడు గుడువ
మరుఁడు దోడుగఁ జను దెంచు మగువఁ గాంచి.
గీ. వడివడింజని పట్టి యోవాలుగంటి। నీదు పేరేమి యెవ్వఁడు నీమనుగఁడు
పూని కాంతదారి మాందారి ప్రొద్దుకడను। నెందువోయెదు తలిదండ్రు లెవ్వరన్నిన.
ఉ. రక్కసిరాయ రేఁడనుము రంభను మిక్కిలి నన్పుకత్తెనై
జక్కులతేని పట్టికేని జవ్వనపుంతయు జన్నగట్టి రే
యొక్కతెనుండలే కతని యొద్దికిఁ బోవుచునున్న దాననే
నక్కడలిన్ దగంగలుగు టందలు విన్నదె చెప్పనేటికిన్.
క. తడవయ్యె నాకుఁ బోవలె। విడవయ్య తలంపు లోరుల వెలయోంద్రపయిన్
బడిపట్టఁ దగవుగాదిది। సడిసేగియు వచ్చు వేల్పు సామికినైనన్.
గీ. అనుడు రక్కసిరాయఁ డోయతివ జగము। లన్నియును బంపు సేయంగనున్న నన్ను
రావణుని గానెఱుంగవో నీవు తమిని। నెఱిఁగి తేనియుఁ బలుకరాదేయి తెఱఁగున.
క. సిరిరామోఁకాలొడ్డిన। కరణిన్ బైకొనుచు నేనకదియఁగ ననునీ
వెరవుగపడనాడుచు నాక। తిరిపెపుఁ జెలిపట్టిఁ జేరఁదివి రెద వేమీ.

వ. అనిష్టలికి తలంప్రసిలుపనోపక పయింబడందమకించు నతనితల పెటింగి రక్క-సునకది యిట్లనియె.

ఉ. కోడిగమేటికయ్య నలకూబరుఁడంటినవాఁడ గాన నేఁ
గోడలనీకునావుడును గొంచకయాతఁడు కూర్మి హెచ్చఁగాఁ
జేడియయేటిమాటలివి చెల్లునటే వెలయాలికిచ్చటన్
జాడియువావియున్ గలదె పల్కు-కుమట్లనుగాక వెండియున్.

క. వెలయాలుఁ జెలువుఁ జెరువున్ । జలిపందిరి యొకరిసొమ్మె సమకూర్చిమదిన్
దలపోసిచూచి తెలిసినఁ । దలిరాకుఁబోఁడి యింకఁదరితీపేలా.

వ. అనిపలికి.

గీ. బలిమిఁ బైఁబడివలరాచ పనియొనర్చి । విడిచిరక్కసిదారవోయె వేలమునకుఁ
దన్మికంటియు నాతండుతగవుదాఁటఁగి । తన్నుఁ జేసిన చేఁతకుఁ దలఁకుమదిని.

సీ. బలిమితో బిగ్గరఁబదినోళ్ల నానఁగాసొంపలుజిగిమోవి కెంపుతోడఁ
నెలగచేతులగోళ్లఁజీరనెత్తుటఁదోఁగి నజ్జునజ్జయినచన్మలలతోడఁ
గదిసిమైకందంగఁ గాఁగిటబిగియింపఁజొక్కుల్లువోయినసొమ్ముతోడ
మొనసినతమిఁబోఁకముడిదివ్వఁజెఁగఁగాఁ జినిఁగినమఁజల్వచేలతోడ
నోపికెలుఁగక తనలావుచూపికలయ । బడలియదవదయైయున్న యొడలితోడఁ
గాఁకనీడ్చిన విడినకీల్గంటుతోడ । వచ్చెనలకూబరుండున్న వలనికతివ.

క. వచ్చి తన యమగులంబడి । యచ్చరపూఁబోఁడి వానికంతయుఁ జెప్పన్
హెచ్చగుచుఁ గినుకమదిలోఁ । బిచ్చిలనప్పసిఁడిజేని బిడ్డఁడుగడిమిన్.

క. ఇదిమొదలుగాఁగ బలిమిన్ । ముదితఁలఁదాఁబట్టెనేని ముదితలలువడిన్
బదివగిలిపోలియుఁగాకని । యదరుచు రావణుఁగూర్చి యలుకంబలికెన్.

వ. అంత.

చ. పొదలెడునట్టిచుక్కలను పువ్వులు జాలిదుర్పనొప్పన
చ్చదలనుసజ్జ రేయనెడు నాయఁదాఁ దెలిరంగుగందమొ
ప్పిదమొగఁజిట్లఁగాఁ జెనఁగి బెట్టగు నాయలఁతన్ గలంగుచున్
నిసురకుఁబోలెఁగ్రుంకుమల నెత్తముచేరెను జందురుండొగిన్.

క. తెరియపుడునిగిడిమగుడన్ । జిగిరించిన పగటిపేరిచెట్టునుబోలెన్
దగదగమని యొడ్డు కెంపునఁ । దగిఁజదనర్చుమిగులఁజారొక్కను తెలివిన్.

సీ. అరయవెన్నుఁడె దేవరనివేల్పు గమిచాటఁగా నెత్తుపైఁడిజేగంటయనఁగఁ
దాలుకడకటలిలోఁ దిలకించుసిరిగేస్తు నకుపైనఁదగుసీటియుక్కయనఁగ

జేజేలగాయని తేజీతలాటమై పరఁగెడు పికిలి పూబంతియనఁగ
బూరుపునాఁడేలు దొరపట్టి సీటుతోఁ గేలఁబూనిన కెంపుకేడెమనఁగ
నిట్టపట్టు గుఁగ్రేని నెట్టెమునను । సొంపుచేనొప్పు తామర కొలఁపనంగ
మొదలిమావ్వరతేజు పెన్నుద్దయైన । ప్రొద్దుకెంజాయ నంతయుఁబొడమియొప్పె

వ. అట్టియెడ రావణుండు.

సీ. చనియుంగలము వేఁడి చల్లార్చి యల్కతో జముఁ గిబీరంబెల్లఁ జక్కఁజెట్టి
కొలముపాఁగెమున నప్పులసుదిండిని వల్లి తెగినీటిజేని పెంపిగుఱఁజేసి
గాడుపునందేని కదలిపోఁదూలించి యలకనేలెడువాని కలిమినాఁచి
తివిరిజాబిలిపాల్పుఁదిరిపంబుగావించి వేల్పురాయని సొంపు క్రొవ్వుగెల్చి
బలువుచేవారి నెలవులు పాడుచేసి । చెలఁగి జేజేలకొమ్మలఁ జెఱలువట్టి
కలననెదిరింప నెవ్వరిఁగానకపుడు । కదలెఁదనదీవికలరి రక్కసులతేఁడు.

ఆ. ఈకరణిం బదిమొగముల । రాకాసియొనర్చినట్టి రాయిడి చేతన్
జీకాకగుచును వేలుపు । లాకతిదేవరకు నుడువనరుగుచు నెదుటన్.

సీ. కరువలినెగయుతుంపురుల మున్నురమెల్లఁ గ్రమ్మెడు పుప్పొళ్లదుమ్ము గాఁగఁ
గరిపపైఁ గదలెడుతరగలమొత్తముల్ సమకొన్న కొమ్మల గములు గాఁగఁ
దనలోన నెలమిని దరిఁజేరియున్న ముత్యాలెల్లఁ దెలిచాయ పూలు గాఁగ
గొప్పలై వెన్నెల కుప్పలో యననొప్పు బలితంపు నురుగులు పండ్లు గాఁగఁ
జాలుకొను తెల్లరంగునఁ జాగిమించు । చెలువుమీఱుచు వేలుపుఁజెట్టువోలెఁ
బరఁగియొంతయును బొంగుపాఁకడలిఁ । జేరి పలుమాఱు మది సంతసిల్లు చునందుం.

సీ. జగములుగలిగింపఁజాలు నల్వకుఁబుట్టినిల్లైన పొక్కిలి తమ్మివానిఁ
దొలుకారు మొగులు పైనలుమించన మేనఁగడు నొప్పు పసిఁడి పచ్చడము వానిఁ
గలిమిదేవేరి నక్కలికితోఁ బుట్టిన కెంపు నక్కునఁదాల్చు సొంపు వానిఁ
గొలువవచ్చినప్రొద్దు నెలయునాఁ జేదోయిఁ జుట్టల్గు జిందంబు సొగయు వాని
నాలిఁగన్నయ్యఁదనయంపకోలమల్లిఁ । గట్టి కడనొంచి మించిన కడిమివానిఁ
బ్రాఁత చదువుఁ తుదల నేర్పడుచు నొప్పు । నతకగలవానిఁ దమ చారి నడఁచువాని.

చ. చిలువలతేనిమైయనెడు సెజ్జను మించిన మంచుఁగొండపై
నలిఁబొలుపొందు కార్తొగులు నాఁదగు చామనమేని నిద్దపుం
జెలువున మీఱుకుందనపుఁ జేలమెఱుంగున నొప్పువెన్నునిం
గలువల చాన గేస్తుఁగని కన్నుల నీరొలుకంగ మ్రొక్కుచున్.

వ. పలుదెఱంగులం బొగడి వగలుమిగుల నాగిలి పొగులుచు నెఱుంగురాలు పడి
వేలుపులిట్లనిరి.

ఉ. కంటికిరెప్పచందమునఁ గైకొని జేరఁ బ్రోవ నిచ్చినా
తృప్తిమి గాక మీరు మదినాప్పరించిన నాకుఁ బూఁటయౌ
మంటిమి యొండుచోటు మఱిమాకును గల్గునా చూచిమా సిరుల్
గెంటకయుండఁగా వుమఱిఁ గీల్కొను ప్రేమచిమమ్మునందఱన్.

సీ. తునిసి కూఁకటి వేళ్లకును బెల్లగిల్లఁ గాఁబుడుకు బ్రూఁకులు నేఁ బడఁగఁ ద్రోచి
వాడవాతలఁ గెంపుమేడ తెల్లజూల మొదలివట్టు గలంగఁ జదియఁ దాఁచి
యంగళ్ల తావులెఱుంగి రాకుండంగ బంగారు గోడలరంగుఁ జెఱిచి
నెలజాలఁ దీరిన యలమాళిగలలోని మేలిమచ్చులు క్రీలఁ గూలనూకి
యంతఁ బోవక సోఁకు నూనంతు తెచి । కొలువ జేజేలరాయని కొలువుమేడ
వైజయంతంబు ప్రడమిపై వ్రాలఁ ద్రొబ్బె । నగ్గుపగ్గగ నతని యేనుఁగులు తేసి.

సీ. ఉలుపచాలవటంచు నలుగు వేలుపు తేని వంట గాదని యగ్గినంటఁ గట్టుఁ
బాలసూదేఁడని వేఁడి వెలుఁగుపట్టిని గొట్టుఁ గని కొల్వఁ డనుచు రక్కసు నిన్నాంచు.
నీళ్ళు చల్లఁడటంచు నీటి తేనిఁ గలంచుఁ గడు వీచితని గాలి గాసిఁ బెట్టు
వదలించుఁ గానుకకై పైఁడి రాయనిఁ గడకొత్తి ముక్కంటి జడలు పెఱుకు
నరగవరు పుడుఁ బనులకచ్చరలఁ బనుచు । నేమి చెప్పుదు మయ్య మా యిడుమపాటు
తలఁచుకొన్నను గుండియల్ తల్లడిల్లు । జియ్య యిఁక నైనఁ బ్రోవవే చిత్తగించి.

వ. అనివగచి పలుకు వేలుపుల మాటలాలించి వారికి వెన్నుండిట్లనియె.

చ. వెఱవకుఁడయ్య రక్కసుఁడు వేమఱుఁ బెట్టిన బాము లెల్ల నే
నెఱుఁగనె వానికిన్నలువ యిచ్చినమాట దలంచి దానికిన్
దఱియగునంతకున్ మదినిజాళిత నిప్పుడు వేగఁ దీర్తు నే
మఱిఁ జనుఁడన్న వారువగమానుచు వచ్చిరి చొక్కిపట్లకున్.

గీ. అంతఁ బ్రొద్దుకోలంబున నలరుమేటి । దశరథుఁడు పెండ్లియాడ్యోనుదగిన సొంపు
మెఱయఁ గౌసల్య కైక సుమిత్ర యనఁగ । వెలసియొప్పెడు ముప్వురు తలిరుబోండ్ల

వ. అంత.

గీ. తమ్మిపొక్కిటి వేలుపు దశరథునకు । నలరు కౌసల్యకును రాముఁడన జనించెఁ
గైకభరతుఁ సుమిత్రకు లక్ష్మణుని జాలఁ । గడిమి మించిన శత్రుఘ్నుఁ గాంచిరలరి

గీ. ఎలమి నవ్వువ్వుఁ బోండ్లకు నిట్టు గలిగి
రాముఁడన లక్ష్మణుండన రహి నిభరతుఁ

డనఁగా శత్రుఘ్నుఁ డనఁగ నెయ్యము నమెఱసి
యిద్దఱిద్దఱు కవగూడి యొనసిరెప్డు.

వ. ఇట్లుగూర్మి కందుపొందెఱుంగని విదియ చందురుని యందంబున నానాటికి
నీటుగలిగి పెరుగుచు.

క. నెలపూఁదాలుపు పగిదిన్ । విలునేర్పున సాటిలేక వెలయుకొమరులన్
లలిఁజూచి పొంగు దశరథు । కొలువునకరుదెంచె గాధికొడుకు కడంకన్.

చ. వెరవున లావునన్ గడిమి బీరమునన్ బొలుపొందు రాచదే
వర మెఱయంగ నేర్చిన కువాళపు మన్నియ మూఁక నేలతో
ల్పొరి బలు గోడ్పు తమ్మి చెలిపట్టిని సంభ్రమము వెల్వ బ్రమానిఁ జం
దురు బలిఁ జాగపున్ మొదవునన్ను అపించిన యోగినేర్పరిన్.

క. కలుములకుబేర యసగెలు । పులవేలుపు రాకొమార పుడమిన్ మెయితో
మెలఁగువలరాయ పలుకుల । చెలువలరాయా దురంపు సెకకన్నెటీ.

మాలిని. కలుములచెలి చాలంగైపు తోఁబాల వెల్లిన్
గలిగి చెలఁగుచున్ జాగంబుతో మించు తేఁన్
వెలయఁగొలములోనన్ బీరమున్ లావుమీఱన్
గలిగి పొలుచు నైతోఁ గమ్మవిల్వాని మేటీ.

గద్య. ఇది శ్రీమదనగోపాల మంత్రప్రసాద లబ్ధ సారస్వత సుకవిజనవర్ణనీయ వచో
విభవ ఖావనామాత్య తనూభవ పొన్నికంటి వంశవర్య తెలగనార్య ప్రణీతంబైన
యయాతిచరిత్రంబను నచ్చ తెనుఁగుఁ గబ్బంబునందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

క. సిరిగుబ్బ చన్నుఁగొండల । దరులగతి మొగులుపగిదిఁ దవిలి తిరుగున
మ్మరుతండ్రి మనుపున సమాల । నెరయున మీఱ్ ఖాన సింగిణీసుల్తానా.

వ. అటమీఁది తెఱంగు వినుండు.

గీ. ఇట్లువచ్చిన జడదారి కెదురుగాఁగ । నరిగి సాఁగిలి మ్రొక్కి-తా నతఁడొసం-
నట్టి దీవనఁ గైకొని యలరి తవిసి । నపుడు బంగరుగద్దియ యందు నునిచి.

క. అడుగుందమ్ములుగూరిమిఁ । గడిగి తగం గారవించి కరములరుచుని
ప్పుడువచ్చిన పనియేమని । యడిగిన తాతబిసిఁ జూచి యోగీయున్నతోడన్.

క. నిన్నుని మాటలరూపై । యెన్నఁగఁదగిన త్రిరాము నికఁకఁబాయమునం
బిన్నని చూడకమటినా । జన్నముఁగావంగఁబనుపఁజనును నిపలుకన్.

వ. ప్రేమఁ దిం గొడుకు ననుపఁజాలకుండియు నతని పరుసదనంబునకు వెఱచి
యనిచిన ననుచు సంతసంబున నంతయు రాముఁడనుఁగుఁ దమ్మునితోడ రాజడ
వారి పజ్జం జనునప్పుడు.

చ. వెలుచగుఱ్ఱాపుతోఁబునుక పేరులు దూల వెసందనాలుకన్
నెలవులు నాకికొంచు నిరుసేతులఁ గేడెము వాలుఁబూనియై
పొలసుఁ గవుల్కనంగసురఁ బొట్టకుఁ గ్రొవ్వఁటఁ జునార్చుచున్
పొలవకవచ్చు తాటకిఁ గనుంగొని రాజడదారి రామతోన్.

క. అదె తాటకియసురక్కసి । గాదగొని యేతెంచె దీనిఁ గూల్పుము కడుబె
ట్టిదమగు తూపుల నిది యాఁ । డదియని చూడకుము మిగులడాయఁగవచ్చెన్.

క. అని పల్కనరాముఁడు గ । క్కున లక్ష్మణుచేతివిల్లుగొని యెక్కిడి తూ
పున దానిఁ బుడమిఁగూల్చెన్ । దనతమ్మునితోడ రాచదబిసిచెలఁగన్.

వ. ఇట్లు తాటకిం గూల్చిన.

మ. మదిలోఁ గిన్కను బండ్లు గీఁటుకొనుచున్ మారీచుఁడే తేర బ
ల్లిదపుంధూపున సంభ్రమవ్వలికి నోలిన్వానిఁ బోనేసి వే
కదియన్వచ్చు సుబాహుసం దునిమి వేడ్కన్ జన్నముం గాచి యా
పిదపన్ రాజడదారి వెంట జనకుం జేర్కొంచు రానర్మిలిన్.

క. తనరుచు మిథిలకుఁ జనిపెం । పున విల్లెక్కించు పందెమున గెలిచి జగం
బున మించు చాలు పేరిటి । ననఁ బోఁడిం బెండ్లియై తన గ్బెన్ని గులన్.

గీ. ఇట్లు చాలుపేరి యెలనాగఁ బెండ్లియై । గాధిపట్టి ననిచి కదలిచనుచుఁ
దెగియెనుర్వు రాచపగ సెలవేలుపు । బీరమెల్లఁ జక్కఁబెట్టియతఁ.

సీ. తగఁ బ్రోలికేగిన దశరథుఁ డర్మిలి రాముఁ బట్టముగట్ట రహిఁ దలంగి
కైకమాను పఁదండ్రి కట్టడచేసినఁ దానతమ్ముఁడు నాలుఁదోడ రాఁగఁ
దనవీడువెడలి కొండలముతో వెనువెంటఁ జనుదెంచువారల ననిచి పిదపఁ
బోడవులోల్ల కమేటి జడచారించదము ల్సవరించుకొని గంగయవలికరిగి
గుహునిమన్నించి యమ్మేటికోర్కలొసఁగి । నిలుపుచును జిత్రకూటపు మలకునేగి
కాంచి తపసులు తమ్ముని గారవింప । నచటనాకకొన్నినాళ్ళుండె నంతనచట.

మ. కొడుకుంబాసినవంతఁ దండ్రి తెగినన్ గోర్కెన్ వసిష్ఠుండు వై
న్నడి దాశాఁజని చిత్రకూటమున నన్నంగాంచి రమ్మంచు వే
డుడుగుం దమ్ములమీఁద ప్రాలుభరతున్ హాళింగడు న్రాముఁడ
ప్పుడొడంబాటుగఁ జెప్పి పేటికతనిం బుత్తెంచియాప్పిమ్మటన్.

క. దండకవను కానకుఁజని । యుండఁగ రావణుని చెలియ లొగ్గిగలయికకై
దండకు రాఁ ల్ష్మణుఁడది । మండాడఁగ ముక్కు సెవుల మనుకువ మాన్చెన్.

ఉ. గాసిలు దాని సూఁడునకుఁ గాఁ ద్రిశిరుండు ఖరుండు దూషణుం
డీసున రాఁగ వారినని నేపఱఁ ద్రుంచిన రావణుండు దా
జేసియు నంగు రక్కసుల తేఁకఁబసిండి మెకంబు రూపుగాఁ
జేసి యలంపఁ బంపుటయు సీత కనుంగొని దానిఁ దెమ్మనన్.

ఉ. తమ్ముని నాలిఁ గావనిడి దానిఁబడి జని వేఁటబంబుచె
య్యిమ్ములఁ గానలేక యలయించుచుఁ బోవఁగఁ గిన్కతోడఁ దా
నమ్మివేసి యేయుటయు నా మెకమప్పుడు ద్రెళ్ళుచుండి యో
తమ్ముఁడ లక్ష్మణా యన నదంకర పిల్లుచు సీత పంపినన్.

గీ. ఒరులపని యేమి జేజేల దొంలనైనఁ । బొంచముకడిమిని గలనిల్పఁ బోలి యడఁ జేయు
నన్నబలిమియె తెలుంగు యునతివ మాట । కులికి లక్ష్మణుఁ డంతంత నొద్ది శేగ.

క. ఆతనిఁ గనుఁగొని రాముం । డో తమ్ముఁడ నేలచూలి నొక్కతె డించి
ళ్ళితె తరెయని దూఱుచు । నా తెగింపు మెగంబుఁ గొనుచు నరుదేంతన్.

సీ. జడదారియై వచ్చి తడయక రావణుం డతివఁ గొంపోయిన నాకుటీరంబుఁ
గొమ్మఁగానక కానఁ ద్రిమ్మరి రాముండు లక్ష్మణుండడవి నోలముల వెదకి
పనవఁగా సీతను గొంపోవు రక్కసుఁ గని పోరి మడిసిన కడిఁదిప్రలుఁగు
నకుఁదగినట్టి చందము దీర్చి యరుగుచుఁ బంపచేరువ గాలిపట్టిఁ గాంచి
యతఁడు దెలుపంగ సుగ్రీవు నలరఁ జేసి। తమ్ముఁ గొలిపించుకొని వని నాయమైన
వాలిఁ దునుమాడి మఱితనవాఁడనని న । యంగదుఁ నిల్పి కొన్నినాళ్లచట నుండి.

గీ. నేలచ్చూలి వెదకఁ గాలిబిడ్డఁడు లోను । గాను గలిగినట్టి కడి దిక్కొమ్మ
మెకపు గముల ననుపమించి యందఱిలోన । ననుమఁదు స్పకడలి యవలికరిగి.

గీ. సీతఁ గాంచి యల్లఁ జేరి యారాతావేలు । పానవాలు గాఁగ ననిపినట్టి
యుంగరంబొసంగి యువిద నెమ్మదిలోని । వగపు కొంత కొంత వాగులఁ జేసి.

వ. అట్లు రాముండనిపిన యానవాలిచ్చి యచ్చెలువంగని నయయుబ్బరం గొబ్బున
బొంగి సింగారపుఁ దోఁటలోనుగాఁ దోఁపులు వెకలించి కాపులున్న రక్కసుల
నొక్కసంబుగా నొక్కుమడిన తఁడు మొదలుగాఁ బలువురఁ బొలసు మేపరు-
జముని నెలవునకనిచి పెనఁకువఁ బట్టువడ జెట్టు వేడుకపడు గాఁడుప్రవట్టీమీఁద
రాకాసి మొన్గలు గనలి.

క. పట్టుకొని కట్టి రావణు | కట్టెదుటను బెట్టితోఁకఁ గ్రందుగఁ గోక
ల్చుట్టించి యింగలంబున | ముట్టించిన తనువుఁ దలిగి మొగమిగురింపన్.

క. ఉలికిపడి యతని పీటం | గలతాపుఁ జెల్లఁ గలయఁగాఁ ద్రిమ్మరి కో
వెలచాయఁ జేసె మిక్కిలి | యుబరుచుఁ బలుమాఱు ద్రుళ్లి నాడుచుఁ గినుకన్.

వ. ఇట్లు గాసించి యక్కపివరుఁడు పట్టి క్రమ్మఱి యక్కొమ్మ చేతి గుఱుతు గొనివచ్చి యుద్ధియు స్సుద్దియుద్ధఁడై నెఱింగించిన బొంగి రాముండతనిఁ గౌఁగిటం జేర్చి గారవించి యుడుగర లిచ్చె యనిచిన పిమ్మట వేఁడి వెలుంగు నసుంగుఁ జాలించి లిపించి కడలి దాఁటి చన వలయుం జాటింపుమనవుడు నతండట్లు చేసిన మఱునాఁడు.

ఉ. కొమ్మ మెకంపు వెల్లువలు గొల్వఁగ వేగిర మేగుదెంచి సం
భ్రమ్ముకడం దగన్విడిసి రావణు తమ్ముఁడు చేరవచ్చినన్
రమ్మని వానికిన్ననుపె రక్కసి పట్టము సంగి యేటి తేఁ
డమ్మె ను ప్రోవయి మాము దినల్గుఁ దావిలు కేలఁబూనుచున్.

క. కడునలిగి ప్రతి సేలించియు | బడలింపఁగ లేని కడనపట్టిరియె మఱి వా
డెడి దపుఁ దూపని నారిం | దొడిగిన బలుచిలుకుఁ జూచి తొలఁకుటుడుగుచున్.

క. అప్పుడు చూచిన నేమని | చెప్పుదు నక్కడలి కాకి చిప్పలు నిసుముల్
గుప్పలు దెప్పలు తిప్పలు | కప్పలు చిక్కంగఁ దుమ్ము గ్రమ్ముచునుండెన్.

గీ. కడలియప్పుడొడలు గైకొని చనుదెంచి | కడిఁది ప్రానికములు కానుకిచ్చి
తప్పు చేసినాఁడఁ దగఁ బ్రోవుమని రాము | నడుగుఁదమ్ములందుఁ బడి వడఁకుచు.

వ. తొలుమిను కులకడలనుం గాన రాని యాతేనింబలు దెఱంగులం బొగడి.

ఉ. తెన్నన కేను గాదనను దేవర మీయసమిజ్జగంబునం
దెన్నటికిం దిరంబగుచు నెన్నిక కెక్కుచు నిల్చునట్లుగా
దిన్నఁగఁ గట్టగట్టుఁ జను దెమ్మనినన్ సిరిగన్న తండ్రి ఁదా
మన్ననఁ జేసి పంపి తనమందిరమునుం గొని రాముఁ డిట్లనున్.

క. మనవాఁడై నస్ప్రుఁడు చె | ప్పిన మాటలు వింటిరింకఁ బలుతివకమలల్
గొనివచ్చి కట్టుకట్టుఁడు | చనవలయున్ గడలి దాఁటి సరగున మనకున్.

సీ. నెలతాల్పు దేవర యలిగినఁ బని గాదు వెండిగుబ్బలిదేక యుండనిండు
నేలగ్రక్కున్న క్రుంగ నిల్వ రాదెరికిఁ దెగియేడు కొండలు దివకరండు
నలిరేయుఁ బగలును నడకగానఁగ రాదు పుట్టుగ్రుంకుడు గట్లు పెట్టిరండు
ద్రేవళ్ల దెంకులఁ దివియుట గారాము లలిఁ బైఁడి కూలదేక నిలపిరండు

మఱియుఁ జడు పేరుగలిగిన మలలనరసి। యున్న తావులు గదలింపకు చిరండ్ష్
మీరలంచును బిలిచి నేమించి పనుప । నరిగి కొమ్మ మెకంబులు నట్ల చేసి.

గీ. పేదకి మఱికల్లుమలెల్లఁ గదియఁ జేర్చి। కట్టఁగట్టినఁ గౌసల్యపట్టిమల్లు
వెల్లువలమున్న నడిపించి వెనుకఁ గదలి। తమ్ముఁడును దాను మున్నీరు దాఁటియవల.

వ. వేలంబు విడియించి మిడిమేలంబుగా నాలంబునకు వెడలు రాక్షసి యొడయనిఁ బెడిదంబున కోర్చి యతని ప్రేఁకంబులయిన మూఁకల నేలం గూల్చి యంత.

సీ. అనిలోన మార్కొన్న యతికాయుఁ జంపించి కడిమి పిడుగజిహ్వుఁ బడఁగవైచి
ఖడ్గరోముని మేను కడికండలుగఁ జేసి పేర్చి విరూపాక్షుఁ బోరఁ దండించి
యింద్రజిత్తును జమునింటికి ననిపించి కుంభకర్ణుని నేలఁ గూలనేసి
బలఁగంబుతోఁ గూడ బలియు రావణుఁ ద్రుంచి మఱియు రక్కసుల నందఱను నొంచి
పిల్చి రాకాసి ప్రోలు విభీషణునకుఁ । దిరముగా నిచ్చి సెకబాసఁ జేతఁబట్టి
చాలు పేరింటి పూఁబోఁడి నోలిఁ గూడి। తానుఁ దమ్ముఁడుఁ దగ నయోధ్యకును వచ్చె.

గీ. ఇట్లు వచ్చి రాముఁ డెల్లు తేఁ నిబ్బొద్దు । చూలిగా దుష్టపట్టి వాలిబిడ్డ
మ్ముని విభీషణుండు మొదలైన వారలఁ । గోర్కులొసఁగియని పెంపేర్కొనఁగ.

వ. ఇప్పగిది ననిచి రాముండు కడలేని సిరులు దొడరి కడలి కడగాఁగల పుడమి తన పేరనిది కనువినుకలి నెలవు పుట్టుచేవిరివిగాఁ జెప్పంబడి జగంబు లెఱిఁగిన దగుటం జేసి నీకుం గొంచెంబుగాఁ జెప్పితి నట్లగుట మీవంటివారికి నాంటిన దవినడ తేరం జన్నదని యజ్జడ వారి గారవించి పంచిన నయ్యయాతి మగిడి కాఱడవిలోఁ జను దెంచు నప్పుడు దప్పిగొని నలుగడలుం బరికించి.

క. తనదండ ప్రూఁకులుఁ లో । మును గట్టిఁ బాలసంది మొలచిన చెట్లుం
బెనఁగొన చీక్కట్టి గ్రమ్మం । గనఁదగు నొక పాడునూయి గనుఁగొని యంతన్.

సీ. ప్రాటమా బైయల్లి మలుఁగు మైడాఁగిన నీటి రాయని కూర్మి నెలఁత యనఁగఁ
నామఃతోడి సయ్యాటకై యచ్చోటి కరుగుదెంచిన కానసిరియనఁగ
జిలువకన్నియలతోఁ జెలిమిఁగావింపఁగా వచ్చిన వలరాచ లచ్చియనఁగ
నడవి సోయగమున కబ్బురమంది కన్గొనఁగఁ జేరిన పాఁపకొమ్మయనఁగ
ననుఁగుఁ జెలిని బోలె నలరుఁదీవియనూఁది । నిగుడు మనములోని నెగులు చేతఁ
జష్టుడేమియైన సరగనాలించుచు । నున్న దాని నొక్కయువిద గాంచి.

వ. వెఱఁగుపడి వారువంబు డిగ్గి చేరంజను దెంచిన నయ్యయాతిం గని మున్నెఱింగినది గాన మదిలోనఁ బొంగునడలు నిలుపలేక.

క. వలిపెంబు దెఱఁగు మోమున । నెలఁజేరిన మంచు పగిది నెఱయం గాఁగో
వెల్కొల్పు చందమున నా । యెలనాఁగ కలంగి పెద్ద యెలుఁగున నేడ్చెన్.

వ. ఇట్లు తెగిన గాము నమ్మగువం గనుంగొని మది గరంగం గదియవచ్చి.

చ. అడలున నెంతయుం గలఁగి యగ్గలికం గుడిచేయి సాఁచి మై
వడఁకెడు కొమ్మ కేలు చెలువంబుగఁ బట్టి యయాతి నూతిలో
వెడలిచి యప్పుడమ్మగువ వేనలి కన్నులు మోము చెక్కులున్
మెడ చనుదోయి నెన్నడుము మేను పిఱుందును గాంచి వేడుకన్.

క. కరమరుదుగ నప్పొలఁతుక । గరగరికకు వెఱఁగుపడుచుఁ గలికి నీవె
వ్వరి దానవిందులో నే । కరణిం బడవలసెఁ జెప్పుము కలతెఱఁగనుఁడున్.

క. తను వెదకవచ్చియటని । ల్చిన ఘూర్ణిక యనెడు దానిఁ జెలికత్తియఁ గ
గ్గొనసది యత్తెఱఁగెల్లను । మును వెలుఁగుటఁ జేసి రాచముక్కంటి వారన్.

చ. కనుఁగొని నెమ్మదిన్నెగులు గ్రమ్మఁగ రక్కసి యొజ్జయంచుఁ జే
రొక్కనిఁదగు నట్టి శుక్రునకుఁ గూరిమి కూఁతురు దేవయాన నాఁ
దనరిన యిన్నెలంత నాక తప్పున కై వృషపర్వుపట్టి నూ
తను బడఁద్రోచిపోయెనని దాని తెఱంగది విన్నవించినన్.

గీ. అతివ వృషపర్వుఁడన నెవ్వఁ డతని యనుఁగుఁ
గూఁతు పేరేమి తనుఁబట్టి నూతఁద్రోయ
నెంత పని యేమి జేసె నీయలరుఁబోఁడి
యనుడు నవ్వాలుఁగంటి యయాతిఁ జూచి.

క. వినువృషపర్వుఁడనంగాఁ । దనరు నెఱరక్కసుల ఱేఁడు తనకనిలోనం
బెనఁగఁదగు మార్తు నెందుం । గని యెఱుఁగక జగము లేలుఁగడ లేని సిరిన్.

గీ. అతనికూఁతురు శర్మిష్ఠ యనఁగ నొప్పుఁ । గూర్మి సకియలు పొసుచి గొల్వ నెపుడు
నా చెలియఁ గూడి యీకొమ్మ యాడుకొను । చునరమరలు లేని చెలుములననఁగి పెనఁగ ।

వ. తిరుగుచు నొక్కనాఁడు.

క. రంగగు తొడవులఁ బూఁతల । నంగుగఁ గైసేసి యందు నాడెడు తమిచేఁ
బొంగారెడు వేడుకతో । సింగారపుఁదోఁటకరిగెఁ జెలువలుఁ దానున్.

సీ. మెదలుతుమ్మెదదిమ్ము లొదల చేనప్పొంగి దులకించు ప్రూఁబొదల్ దాటిదాటి
పలువాటి విరులతావుల తావులగు తీవ యొయ్యెలల్ తగనెక్కి యూఁగియూఁగి
వలిపపయ్యెదల కొంగులు దొలంగఁగనిక్కి కొమ్మలందుచు నన్ కోసికోసి
పైఁడి మెట్టికలెక్కి పైకేగి చేఁతగట్లాదు దాఁగురుమూఁతలాడియాడి

పరువులెత్తెడు నంచలఁబట్టిపట్టి । గట్టిపుప్పొడి మెట్టలు మెట్టిమెట్టి
యలసి చెమటలు వాయ నోలాడఁదలఁచి యందఱును గూడి కొంతదవ్వరిగి యచట.

సీ. పసిఁడిసోపానములపైఁ గుంది కట్లకై కడునుద్ధులైన జక్కవలకవలు
పరువంపుఁ దొగలవెంబడిఁ జేరియుప్పవపట్టైలాడెడు తేఁటిపట్టికిదుప్పు
తమకంబులుప్పొంగఁ దఱఁగయున్నెయ్యల నెక్కి కరమూఁగు రాయంచ కన్నియలును
మాటికి నెత్తమ్మి మఱువునఁ బింపిళ్ళు గూయు బెగ్గురు వాచకొమ్మగములు
మలసి చెలువంపుఁ గలువల మాటునందు । మేఁతదలఁపక గ్రాఁగురుమూఁతలాడు
నీటిపులుఁగులత్తుటుములు నిగిడి మెఱయ । సిరులనీనెడు సొబగుచేఁ జెలఁగి మఱి

సీ. నలువగుకలువ మొగ్గలు జడల్గా నాఁచు పొలుపైన కుచ్చులిబొంతగాఁగఁ
గడునొప్పుసంకులు కామాక్షికవగాఁగఁ దామరవిరిముద్దు మోముగాఁగఁ
నైవ్రాలుతొగరేకుకకపాలగాఁగఁ బుప్పొడి మైనలందినబూదిగాఁగ
సిరిమీలు లేఁదూఁడు సింగినాదముగాఁగఁ దలిరు లేఁదీఁగలాతంబుగాఁగ
ముదురుమంకెనపూవు కెమ్మోవిగాఁగఁ । దమ్ములు చూపఱఁ గొలిపెడు కొమరుఁదనపు
జోగురాలును బోలెను సొబగుమీఱు । కొలను గాంచిరి మదిలోని కోర్కెలలర.

వ. ఇట్లు గాంచి దగ్గఱం జనునప్పుడు.

క. ఒడికపుఁదనసొబగునకై । కడు చెన్నులు గలుగఁ జూచి కొలనాయమ్మల్
నడకొలఁకులంచువారికిఁ । గడు వేడుకఁదమ్మితావి కానుకఁ జేసెన్.

వ. చేసిన నచ్చెలువలు వలపుమించిన సొంపునం జెంపుగని కలంకదొఱంగి సిరిదొలంకు
కొలంకు కెలంకునకుం జని నిల్చి.

గీ. పలుదెఱంగుల సొబగైన వలువలూడ్చి । చెందిరపుఁ గావిపావడల్పూంచుపట్టి.
చిగురుగరులన్న ద్రగుమరు చిలుకలనఁగ । నెంతలెల్లను గొలనిలోఁ బల్లికిఁ జనఁగ.

గీ. తఱఁగచేతులఁ బరువంపువిరులమాలి । యమునలు కానుకగాఁ జేసి యపుడు కొలఁకు
తెలియవారలయడుగులఁ జేర్చెఁదనదు । నాఁచుపేనలి పూఁదావి ననిచినిగుడ.

వ. ఇట్లు కొలను సొచ్చి.

సీ. తమమోములకుసుల్కి తగవడంకెడునట్లు తళ్కుగొట్టెడు నీటితమ్ములలరఁ
దమచన్నుఁగవలయందములకోడుటఁ బోలె జక్కవలొక్కమైఁ జదలనెగయఁ
దమ్మకొప్పులకులోఁగి తలఁగిపోయెననంగఁ గప్పువిప్పుగునాఁచు కడకుఁ బోవఁ
దమకన్నులకు పీఁగి తలఁకుచందంబునఁ బెల్లుగాఁ గ్ర్యాలు తల్లడిల్లఁ
బూని తమచూపులకునోడి పోవుకరణిఁ । బలుమొగంబులఁ దమ్మైదల్ గలఁగి పఱవ
ముందుముందుగఁ జెలరేఁగి మూఁకలగుచు । నీటిలోనికిఁ జనుదెంచి నెల్లతలలర్చి.

గీ. చల్లులాడఁగ నప్పుడు చదలనెగసి । మగుడు తెఁ నీటితుంపరల్ దగియెఁ జూడ
వారినీరాటకును మెచ్చి వలపుర్గాయఁ । డానికురియించు పువ్వులవానలనఁగ.

గీ. ఓలలిడి పట్టసరిగిన వాయ్యనీట
మునిఁగి దవ్వుల లేత్తురు ముదితలంతఁ
దెలిమొగుల సొచ్చి వెడలుచుఁ జెలువుమీఱు
మెలితుఱఁగలి గొని మెఱ్ఱు మించులనఁగ.

కం. మగువ వడినీఁదుకొనుచు తా । నాగిఁ దవ్వుగఁ బోవఁ జూచియొక్క తెకలుచం
దగవైచిన కేశములై మైఁ । దగులుడు నదివేల్పు తేనిఁ దలఁపించెఁ గడున్.

కం. తమ్ములు నక్కొమ్మలకనుఁ । దమ్ములుఁ గనఁగొనుచు నన్నదమ్ములటంచున్
జుమ్మని క్రమ్మోయుచుఁ దుమ్మెద । దిమ్ములు వతిమూఁగ మునిఁగి తేలుదురలివల్.

కం. విలనాగల గుబ్బలమదిఁ । జెలులని జక్కవలు వచ్చుఁ జేరఁగఁ దమకా
భ్యలుపున్నదో యాబటువగు । చెలుపున్నదో దానిఁ గెలుఁగఁ జెల్లునె యచటన్.

తరల. పలుదెఱంగులఁ బోవు చందురుఁ బట్టనన్నిటికన్నియై
యలిగి వేవెనువెంట నేగెడు నట్టి జాబిలిమేపరుల్
బలెజడల్గనునీటఁ దేలుచుఁ బైపయిం జనుదేరఁగా
నిలువుటీఁతల వచ్చుకొమ్మల నెమ్మొగమ్ములు పొల్పగున్.

కం. పొలఁతులనీడలు దగియెన్ । బలువైయుచ్చెలుల పొలుపుఁ బడయఁగఁ గోర్కెన్
జెలువనెలంతలు నీటన్ । దలక్రిందయి తపము సేయఁ దగిలిరనంగన్.

పంచచామరము. దరింగరంబు నిల్పి పొల్చి దాఁటి నీటిలోఁ బొరిం
జారిన్మునింగి తేలి తేలి పొల్తుకల్ దలిర్చు ర
చ్చరల్ మలంగలంచ మిచ్చ సంభ్రమంబుఁ బుట్టుచున్
దురీన లేచునట్టి జాడ దోఁప జూప తెన్నఁగన్.

వ. ఇట్లు నీరాటసల్పునట్టియెడ.

కం. సురకరువలి చమదెంచిన । దరిఁ బెట్టిన కోకవెల్లఁ దడఁబడి పోఁగా
నరిగియవి దెచ్చి చెలులు । బ్బురమగు తమచీరలెల్లఁ బూఁననంగన్.

కం. లలినీనెలఁతయుఁ దానును । వలువలు పిండ్పడఁగఁ దాల్చి వైళమె చెలువల్
దలఁచింపనైతిగికనుకన్ । గులుకుచు రక్కసులతేని కూఁతురు తెగువన్.

ఉ. నెట్టనరేంద్ర నింబగలు నేరమి వెట్టునటంచు వేలుపుల్
వెట్టియుఁ గొట్నములు వలుపవీలని చేబలువొప్పసోఁకుడ్డం

బట్టము గట్టుకొన్న నృపపత్నికిఁ గూఁతురనట్టి నేను నీ
కట్టిఁడి బైలఁ గట్టుమనె కావరమేటికిఁ జెచ్చెసిక నన్.

వ. విని యయ్యేలానాగకు దేవయాన యిట్లనియె.

క. ఉసురుటాకృతి యైపోయిందు లే | వెసరెంపుగ నుండి వల్పపిడ్డదుకుఁ గాఁ
గసరెడ విడితగవగు నా | పసిబిడ్డవె వాయి దెఱచి పల్కెదవు చెలీ.

క. అనవు డనుడుగ కమిక్కిలి | కినుకం గేరడము లాడ గేలిగఁ గొనుచున్
వినివిని వేసరి యోర్వక | యొనసి వగతోడఁ గూడ నీవచ్చు చనియెన్.

మత్తకోకిల. ఓలి రక్కసి వంగడంబున కొజ్జకూరిమి కూఁతురన్
నేలవేలుపుఁ గన్నియం దగ నీవు గట్టిన పుట్టమున్
దాలువందగు నమ్మ నాకని దానికర్మిఁ బల్కఁడా
నాలకింపక నూతఁ ద్రోచి గయాళియై చనియె న్వశిన్.

వ. అనియక్కలికి తెఱఁగెఱింగించిన వినికటకటంబడుచు మగిడిపొగడందగు తేజి నెక్కి మక్కువతో యయాతి తనప్రోలికిం జనియెనిట దేవయాన యుశర్మిష్ఠ చేసిన యెగ్గు దలంచుచుం జనిచని.

క. తనతోడ వచ్చు ఘూర్ణిక | యను చెలికత్తియను జూచి యయ్యింతి మదిన్
బెనఁగొను వగలం బొగులుచుఁ | గనుఁగొనలం గిరుకవాడమఁ గాఁదమకమునన్.

గీ. చెలువ వృషపర్వ విడనేఁ జేరనొల్ల | నయ్యకీజాడ నుడువు నీవనుడు నదియుఁ
జని యెఱింగించుటయు వంత వెనఁగొన గ|నొంటిఁ గాల్నడరక్కసి యొజ్జ వచ్చె.

సీ. కలువలు ముత్యాలఁ గనియెడు నానాఁగఁ బొరిఁబొరిఁ గన్నీటి బొట్టు జాఱ
నిరులాఁకటమెసంగి యెరవేయు చుక్కలో నాఁ గప్పుఁగొప్పునననలు వ్రేల
వలఁబడ్డ జక్కవల్వాలె వల్పె పయ్యెద నిట్టూర్పులను జన్నుమిట్టలదరఁ
గళుకుతై తమ్మిపైఁ గ్రమ్ము మంచును బోలె మొగమునఁ జెమటతుంపురులెలర్పఁ
బండివాడిరయల దొండపంటిపగిది | మొనసి వఱువట్లు వట్టికె మ్మోవి దనరఁ
జెమ్మదఱిగిన సొగసుతో విన్ననై | దేవయానఁ గనుంగొని తెగి చవగచి.

క. మును ఘూర్ణిక చే వినుటం | దనకూఁతుం గారవించి తలిరుఁబోఁడీ
చనునే వగవఁ గనాకయొడ | ననయము నగు నలువకైన నవుగామ లోగిన్.

గీ. కొమ్మ శర్మిష్ఠ తా ర్వాచ కూఁతురగుట | నెఱుఁగకీలాగు నిచ్చోట నెగ్గొనర్చి
తప్పు చేసిన నదినీకుఁ దడవఁదగునె | కొండికయుఁ గా దెయదియన్నట్లు డెవినుము.

ఉ. చెన్నుమానికంబులును జెల్వగు గుఱ్ఱపు దామ లేనుఁగు ల్పదా
ల్వన్నెపసిండి కొప్పెర గడుంవంగను బాలు లకిచ్చి యెన్నియేన్

జన్నము [illegible]న్నఁ జేయుచున సంబున మీఁదెసు వారు సాటియే
కన్నియ యల్క లేక యెడికంబుగ నుండెడి ప్రౌఢ కర్యోదక్.

క. తిట్టినఁ గొట్టిన బన్నము । మట్టిన నలుకయును వగపు మనుదోఁ గుచునే
పుట్టున నలరిన మరలం । బుట్టువు వారలకు లేదు పుణ్యంబోఁడీ.

వ. కావున నలుకనలఁచువలకు నిలుకడయగుట దానివిడువవలయుఁ దెలియుమదియు
నుంగాక ప్రోచువా రెవ్వరొక్కకోదవ గలిగిన మదిని దండ గదిది యేమి రమ్మనవుడు
దేవయాన యతనికిట్లనియె.

క. నిండుదలంపునఁ దరా । పొండను గారవము లేని పొరపొచ్చెమునం
గొండంత పసిఁడియిచ్చిన । నుండఁగాఁ దగునె వారి యొద్దం దండ్రీ.

క. నెట్టుకొను చట్టుటికంబును । జెలికారము మరుపుదనకుఁ జేసిన మేలుం
దలఁపక రెగ్గులు పలికెడు । మలుచలకడ నుండిరేని మోసము వచ్చున్.

వ. కావున నేను వృషపర్వుని వీడు సొర నొల్లననిన తండ్రి.

క. పుట్టినిల్లుఁ బాసిననా । కెట్టు మెయి నిల్చుమనసు లేదుగదయునె
పుట్టునను పీవ నీతో । నెట్టనఁ జనుదెంతునను చు నెగులున బలికెన్.

వ. అత్తెఱంగున నుండ వృషపర్వుండటకు వచ్చి వంతతో నెంతయు విన్నదయి యున్న
— కన్నియం దోడలపయి నిడుకొని బహలికఁ గడ లేక కడలుకొను నడలునం
దగులు నాజ్జలం గనుంగొని మ్రొక్కి యిట్లనియె.

సీ. ధరములోఁ దెలగంటి దొర సింగలపు వేల్పుఁ గడిమి గెల్చినది నీకతనఁ గాదె
కలనిలో జముని రక్కసితేం నెదిరించి గాసిఁ బెట్టుటయు నీకతనఁ గాదె
యనిలోన నీటిరాయని గాడ్పుఁ దెరలించి పెతమాలు డెల్ల నీకతనఁ గాదె
కయ్యాన జక్కుల గమికాని ముక్కఁటిఁ గుతిల పెట్టుటయు నీకతన గాదె
తమ్మిచూలిదయి వెన్నుండు దలఁకి మాకుఁ । గలఁగుచుండుట రొల్ల నీకతనఁ గాదె
కాకయుండినఁ దలఁప రక్కసుల కెల్లఁ । జేకునిల్చునె జేజేల పేర్మి కతన.

క. అనిపలికి దేవయానం । గనుఁగొని రక్కసుల తేఁడు కలఁగకు నీకి
కినుకేమిటఁ దీరెడునది । వినిపి పుమొనర్తు నట్లు వేగిరమనుడున్.

వ. దేవయాన యిట్లనియె.

క. అట్టేని నీదుకూతిమి । పట్టిని శర్మిష్ఠ నాకుఁ బని సేయంగాఁ
గట్టడ సేయుమటన్నను । నెట్టన రక్కసుల తేఁడు నెమ్మది లోనన్.

క. కరమలరి కూఁతురను పెం । పరయక యాతండు దేవయానకొసఁగె వే
వ్వురువిరిబోఁడుల తోడుత । వరుసను శర్మిష్ఠఁ దెచ్చి వరపుడుగాఁగన్.

వ. అప్పుడా నృపపుత్రుండు తనకూఁతు నిచ్చుటకు సంతసిల్లు దేవయ్యను జూచి పల్కి
నకిట్లనియె.

క. ఏకసతీకాలమిఁటుం | జూడము ముంగుంగులు గూడుచుఁ గొనబున ని
ట్టిడేరి కట్టుదప్పిన | చేడియ నిఁక నైనఁ బెండ్లి సేయందగదే.

గీ. అనిన శక్రుఁడసిరియె నా సోఁకు జేనితోఁ | గలదు దీకొకటి కంచుఁడు దొల్లి
పెలుచ నేల వేల్పుఁ బెండ్లి గాకుండెను | మనుచుఁ గిసుకఁ బలికి యతఁడు చనియె.

గీ. అంతకతమున నీయింత కుండఁదగిన | చెలువు నెవ్వని గూర్చునో నలువ యనుచు
వంతనున్నాఁడఁ గాక యీ వాలుఁగంటి | పెండ్లిఁ దూఁగించు టదియెంత పెద్దమాట.

వ. అనవుడు.

క. అయ్యాకచుఁడ నెవ్వం | డయ్యో యీ ముద్దరాలి నట్లనఁగఁ గతం
బెయ్యది యనవుడు నత్తోలి | దయ్యంబుల యొజ్జ వలికెఁ దగ నాతనితోన్.

సీ. వినుమ నరక్కసులును వేలుపులుఁ దొల్లి కలనిలోఁ బోరాడి పొలియుచుండఁ
దెగిన సోఁకుడు మూఁక మగుడ నా బలువిద్దె పెంపు చే బ్రదికి రంపిల్లుచుండ
జేజేలు పాలివోయి చేయునట్టిది లేక కిఁక తోఁ బొగిలి యాఁకి లెటిఁగి
యద్దిసేర్చి రాఁ బ్రోడ యెవ్వఁడో యనఁ జాలఁ దలపోసి తమ యొజ్జ దండకరిగి
విన్నఁదనముల చే సొంపు చెన్ను డఱిగి | యుండ జూచు బ్రమొక్కి ముందఱ కరుగు దెంచి
కలఁక డగ్గుత్తి కలచేత నెలుఁగు రాలు | పడుచునుండఁగ నిట్లని పలికి రపుడు.

గీ. రాజమగఁడైన వెనుకను గాజుకడియ | మన్న సామెత సిక్కెంబె యయ్యోమాకు
నీవు గిల్గియు నిటువంటి నెగులు గల్గె | నింక మా చంద మేమని యెన్నుకొనఁగ.

క. వినురక్కసులును వేల్పులు | ననియెడు నీ రెంటఁ దెగల నా శుక్రుఁడు నీ
వునుగద నడిపెడు వారతఁ | డనిసీల్గిన పోలసుదిండ్ల నందఱ మనుపన్.

క. బలిసిరి రక్కసులనిలోఁ | బొలిసిన వారెల్ల మనఁగఁ బోయిన పోకై
యలసిరి వేల్పులు మగుడం | దలఁకొను బ్రదుకాసలేమిఁ దలఁపవు దీనిన్.

క. అనయము నీతో సరివాఁ | డనిలో రక్కసుల మొనల నన్నిటి మనుపన్
దనవారిఁ బ్రోవఁ డితఁ డన | వినుచును నీ సడికి నెట్లు వెఱవవు తండ్రీ.

గీ. ఒరునిఁ బ్రోచుటకొఱకుఁ గానరు గుదెంచి | చెనఁటి నైనను వేఁడఁ గాఁ జెల్లుఁ బుడమి
వెల్లచు జేజేలఁ గమిఁ బ్రోవ వెచ్చుఁ డరిగి | రక్కసుని వేఁడె నత్తని కిఁ దక్కువేమి.

ఉ. దేవర పట్టి నిక్కుచు మదింబసి బిడ్డఁడు నాక పేర్మి సం
జీవని చేరఁ బంపఁ దది నేర్చును నీతని చేతఁ బెంపునుం

జేవయు[illegible]ల్లువారలకుఁ జిన్నఁదనంబు దలంపవచ్చునే
కావునదీనికియ్యకొనఁగాఁదగు మాపయిఁగల్గు ప్రేముడిన్.

చ. అనవుడు నెట్టకేలకతఁ డర్మిలిఁ బంపఁగఁ జుండువచ్చు మ
న్మును బాడఁగన్న మేమతని నుద్ధురాలంకెను రూపుఁజూపి ర
మ్మనికడుఁ గారవించి మదినారసి కూరిమిఁ జెప్పుచుండఁగా
నతన రెడు నేర్పుచేఁ జదువుచుండెను దెవ్వని దేవయానతోన్.

వ. అట్లుచదువుచు.

క. చట్టుఁదనంబునఁగడుమా | పట్టునఁగనికరముఁగూర్మి బయలుపడఁగా
నెట్టుకొనవేల్పుటొజ్జల | పట్టికచుండొరిమతోడఁ బనులొనరింపన్.

ఉ. ఎన్నఁడుఁగంటరే వినుమిత్తైఅఁగెల్లను సోఁకరాయ యీ
కన్నియ దేవయాన మదిఁగ్రమ్మెడు ప్రేముడి నిచ్చలుంగచుం
గన్నులఁగానకుండిన వగంచురపిల్లి యొడల్దొలంగుఁడా
నెన్నరియేమి చెప్పనఁకనఁగ్గలికింగల కూర్మి నెట్టినో.

క. ఇత్తెఱఁగునఁ దొయ్యలికి | న్నెత్తురు పాత్రగుచునతఁడు నిచ్చలుమఱలన్
హత్తిన ప్రేముడిఁజదివెడు | నత్తతి నొకనాఁడు తేపటంతఁ గడంకన్.

క. తనకుఁదగు నేలవేలుపుఁ | బను లెల్లనుదీర్చి ప్రేల్మి పసరముఁగావన్
వెనుకొని యడవికేనరిగినఁ | గనుకర్క్కసులువాని గిటుసఁపివెసన్.

గీ. పట్టియొక క్రమ్మానితో నంటఁగట్టివైచి | మరలవచ్చిరి యంతఁ దామరలవిందు
కచునియునికికినడలుచు గడనుఁబోవు | కరణిఁగచుపట్టి పడమటికడలిమునిఁగె.

వ. కచుండు రామికి దేవయాన తద్దయుం బరపిల్లుచు నిట్లనియె.

గీ. అకట ప్రొద్దుగ్రుంకె నావులుఁజను దెంచెఁ | గచుఁడు రాఁడిదేమి కతమొ నేఁడు
చిలువగమలు రక్కసులుఁ గొట్టుమిట్టాడు | నడవిలోన నేమి యయ్యెనొక్కొ.

క. అనివగచు దేవయానం | గనుఁగొని లోచూపుచేతఁగాంచి కచుండేఁ
బనిచిటి సంజీవని నడ | యునువుగమైనుసులునించి యతనిఁ దెచ్చెన్.

వ. ఇట్లు పెక్కువరుసలు రక్కసుల యుక్కువంబున మక్కున బ్రతికింపనుండి పెండియు
నొక్కనాఁడు.

క. అడవికి కేలిమిపసరము | బడిఁజన రక్కసులెటింగి పట్టుకొనికచున్
వడిబూదిచేసినోతుం | దొడిబడఁగాఁ గల్లునీటితో నిచ్చిరొగిన్.

ఉత్సాహ. గుట్టుతోడ నట్లు సంగఁ గ్రోలియేనునన్నులో
గుట్టుపాటియుండునంతఁ గ్రుంకుమెట్టు చిత్రపుం

జట్టుమీఁదఁ బ్రొద్దుచేరె సంజతోఁడనీటిరా
పట్టుపయ్యెఁ గెంపుగోఁడపట్టుపైఁడిసానవాఁ౯.

క. అక్కచుఁడు రామినప్పుడు । పొక్కుచు నీదేవయాన పోడము వగనయ్యో
తక్కసులచేత మడిసెనె । యక్కటతనుఁగన్నతల్లి యటుమట గుడువన్.

ఉ. అక్కరులామొగంబు చెలువాకనుఁ దమ్ములసోయగంబు నా
యక్కను జేతులానడుము నాపిఱుఁ దాతోడలాయొయారపుం
బిక్కలు మెట్టుఁదమ్ములను బ్రేముడినామదిఁ బాయకుండఁగా
నక్కచునెట్టుగామ అతు నాఁడిదయ్యమయింత చేసితే.

క. మును నలువ యొటిఁగి మదివా । కినుమునఁగావింపఁబోలు నిమ్మెయిఁగాకుం
డిననింతతడవుకచునిం । గనుఁగొనకుండుటకు నెట్లుగా నిటులోర్తున్.

క. అనివాఁడు రాక యుండినఁ । దనమేను దాఁ అంగమదిని దహాతహాపము దీ
ర్చనిఁగాంచి చాలవేసరి । యొనసినవగడిందుపఱుప నేట్లుంటికిన్.

క. వినువేల్పుటొజ్జకొడుకని । కినుకన్ రక్కసులువాని గీటడఁచెదరా
తనికింతవగవనేటికిఁ । జనుఁగాకలపుట్టువేసుచక్కఁకెఁగడఁకన్.

వ. అనవుడు మిగులవగలనాగిలి యిమ్మగువ యిట్లనియె.

చ. గొనముల ప్రోక యంగిరసు కూరిమిమన్మఁడు వేల్పుటొజ్జపే
ర్మిని గనుఁగొన్నబిడ్డ మఱిమీకునుజట్టు కడింది రూపునే
ర్పును గడు నేమముం గలుగు ప్రోడవితా తొలువేల్పు మూఁకచేఁ
జనినకచుం దలంప మదిజాలిఁగరంగదె యెట్టివారికిన్.

సీ. జగములఁగలిగింపఁ జాలునల్మొగముల దొరపట్టియైన యంగిరసుమన్మఁ
డరయ వేల్పుల్లకెల్ల నయ్యగారనందగు నుడుగుఱేనికిఁగూర్మికొడుకుఁగుత్తు
వేత్తాలునోఁచిన నోముల పంటయై కనుపట్టఁగాఁ దారకన్నబిడ్డ
భృగువుమూఁడవయప్పతగఁదీర్పఁగలిగిన పెనువిద్యచగునీకు నసుఁగుఁజట్టు
నేలవేలుపుమొదలిటి నేమములకు । నెలవు చెలువపుగమికాఁడు పిలుకుమారి
రక్కసుల చేతఁబోయిన యక్కచునకు । వగవకెట్లోర్తు మైయెల్ల నొగులదండ్రి.

గీ. అతనిఁజూచికాని యారగింపనటంచు । వగచుచున్నదీని తెగువయొజెఁగి
చిదిమికడుపులోనఁ జేవెట్టికలఁచిన । యట్టులైననోర్వ కడలి మ్రొగ్గె.

మ. వినులోఁ జూపున నేలపైనడవులున్ వెళ్ళ న్మలల్సంద్రముల్
వ్వెనుదీవుల్లగు పల్లియల్వెదకి పాఱించిల్వపేడ్లిమ్ములు

స్విను ద్రోషల్లడు వేలుపున్నెలవు లన్నింజూచి యేఁ గానలే
కనయంబున్మదినబ్రమున్స్వగపు నాకంతంత్సుం గ్రమ్మఁగన్.

గీ. మఱియు నట్లుచూడ మదిలోనఁ బోఁచిన | గఁటి బూదియగుచుఁ గల్లుతోడఁ
గలసినాడు సంధ్యఁగడుపులోననయున్న | కచుని సంతసంబు గడలుకొనఁగ.

క. కచుదోసంబున రాకా | సులు చేసినయట్టి కానిచొప్పనుమదిలోఁ
చెప్పసికొనియులుకవాడమినఁ | గలఁగుచునిట్లంటి నిజ్జగంబులనిల్పన్.

క. తొలుబాములబలునేమం | బులతోడం బెక్కుజన్నములు నేయంగాఁ
గలతెలివిఁ జెఱుచునియ్యెడఁ | గలుద్రావందగునె యొఱుకగలవారలకున్.

క. అనికలు ద్రావుట దైవ్వా | కిని గాదని పలికి పంతగించుచు సంజీ
వని చేతఁగడుపులోఁగచు | ననువున బ్రతికింపఁ దలిసి యతఁడిట్లనియెన్.

ఉ. ల్దావుఁగడంకయు న్మఱిన లంగని మేనును బొందఁగల్గనే
దేవరవిద్దెచే బ్రదికితం డగ నీకడుపింక వెళ్ళనే
త్రోవ యొయానతీవలయుఁ దోఁచినలాగున నన్నుఁ బ్రోవఁగా
నావుడు నోటకుండుమని నామదిఁ బీడగదెంచు నెట్లొకో.

వ. అని పలుదెఱంగులం దలపోసి.

క. వినుకడుపు వ్రక్కలించుచుఁ | జను దేరఁగ సోలిపడ్డ సరగనె కడఁకన్
ననుబ్రదికింపఁగ సంజీ | వని చెప్పితిఁ గచున కపుడు వదనిక రూర్మిన్.

గీ. బ్రతుకు త్రోవయిట్లు పరఁగ నేఁ జెప్పినఁ | గచుఁడు వెడలె నిండు గడుపు వ్రచ్చి
పుట్టుగట్టు చఱిం బొడము తమ్ములవిందు | కరణి మేని తెల్వి కడలుకొనఁగ.

చ. వెలఁగుచు నిట్లు దాఁ గడుపు వ్రచ్చుచు వెల్లిన మేనిలోను సుర
దొలఁగుట నేలపైఁబడినఁ దోడనె నన్బ్రతికించి నేర్పుతో
వెలసెను వానికిం బ్రతుకువిద్దెయు మిక్కిలి సొంపుతోడ న్వే
ల్పులుగొనియాడుచుం గురియు పువ్వులవానలు మీఁదఁబర్వఁగన్.

వ. ఇట్లు సంజీవనివడసిక చుండు తాఁ దడవున్నవాఁడయి మాతో నాక్కునాఁడిట్లనియె.

క. మీరును మీదేవేరియు | గారవమునఁ బ్రోవఁ దడవుగా నిటనుంటిన్
గోరినది గల్గెనంపుఁడు | తారను మాతండ్రిఁ జూడఁ దలఁచితి ననుచున్.

ఉ. పిన్నవుగాన నీవు కడుఁ బ్రేమడి ముంగిటిలోనఁ ద్రిమ్మరన్
నిన్న బలెందల్లంప బడు నీవిటనిల్చిన పెక్కులేండ్లు మా
కన్నులు వాచు నీమొగము గానక యెప్పుడుఁ జూడకున్న నా
యన్న యిదేటికిం దమక మారసిచూచిన వింతకాఁడవే.

క. నీవనఁగ దేవయాననఁ । గావతే మాకు వింతగా దేకద నీ
కీవేగిర మేటికి మది । నావుడు నతఁడిట్లనెన్ని నాళ్ళుండి వెసన్.

వ. తేనపీటికిం బోయెదనని విన్నవించుటయు.

సీ. కరము పెద్దయిన యంగిరసు చెంతకుఁబోయి చక్కఁగాఁ జాఁగిలి మ్రొక్కెననుము
జేజేల ఱేజయై చెలఁగెడుమీతండ్రిఁ గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చుకొనియెననుము
తనతోడఁబుట్టువుఁదారనెమ్మదిలోన నర్మిలిదైవార నడిగెననుము
కడు జయంతుఁడు లోనుగాఁగొమాళ్లనుగూడ వేల్పుచున్నీని దీవించెననుము
మఱియుఁ దక్కినవారి నామాటగానె । తగినలాగునఁ బలుకుమందఱకుఁ జాల
నలరు నీవని చెప్పెనే ననుపనతఁడు । నరుగ నమకట్టి యున్నచో నప్పుడెఱిఁగి.

సీ. ముదుదువెన్నెలగాయు ముత్యాలతిన్నెపైఁ బైఁడి యచ్చనగండ్లు పాటవైచి
మేటి యాడియాడి తామరకెంపుఁబీటపై నోమనగుంటల నుజ్జగించి
పాఁపమే పరిపచ్చ పన్నారులోవులఁగుబుకు గుజ్జనగూళ్లు గుడుచుటుడిగి
తనయీడువారైన తలిరాకుఁబోఁడ్లతో సిరిబొమ్మ పెండ్లిండ్లు సేయకడఁకి
తోడి చెలులెల్ల వెఱఁగుతోఁగూడరాఁగ । గొనబుఁగనుదమ్ములనునీళ్ళు గ్రుక్కుకొనుచుఁ
జిన్నివేసలిజాఱఁగఁ జిన్నవోయి । తెగువనచటికి నేతెంచె దేవయాన.

వ. ఇట్లువచ్చిన నక్కచుం డిట్లనియె.

మత్తకోకిల. తోడఁబుట్టుగు కన్న నీవాఁగిఁ దోడునీడయి ప్రాణఁగా
నీడ నెకొద లేకయుండితి నింక మాతలిదండ్రులన్
జూడఁబోయెదనయ్య వారలఁ జూచిరమ్మని పంపెనో
చేడియా మదిలోన నాదగు నేమమారయుచుండుమీ.

క. అనిపలుకఁ గొమ్మ మిక్కిలి । తనమది గలఁగంగ నిట్టితలఁపులుగల వే
మును నీకు [illegible]కుడదగులము । నానరించెం దమ్మిచూలి యుల్లము లంపుల్.

సీ. ముగురువేల్పులు మెచ్చు భృగువునకర్మిలి మనుమఁడన్నది నీకుఁజవుగాదె
యునయంబు దాలి వేల్పుటయ్యగారికినగూర్మి యల్లుఁడన్నదనీకు ననువుగాదె
పొగడు నీలువుచేతఁ దగుదేవయానకుఁ బెనిమిటియననీకుఁ బెంపుగాదె
తుదవృషపర్వుండు మొదలైన రక్కసుల్ మన్నించుటది నీకు వన్నెగాదె
తోడఁగియాఁగామినీ మదిఁదోఁచకున్న । ననుఁగులగు పెద్దవారల నడిగిచూడు
మేలవిడనాడ నాలిగో నేలునన్ను । వినుము చెప్పెడమాటలు గన్నెయా నేల.

క. అనఁ జెవులు మూసికొనుచుం । దనమదిలో నలిగి కచుఁడు తలిరుంబోఁడీ
వినఁదగని పల్కుకు పలుకం । జను నేతలపోయునిట్లు చాలును దుగుమీ.

క. విను వృషపర్వుఁ జెప్పిన తెఱఁగునం । దన తండ్రియు నాక్రూరాప తలఁపఁగ నదిగా
వున నీవు నాకుఁ జెల్లెల । వనువగు నా యట్టిమాట లాడఁగ నీకున్.

ఉ. నావుడు దేవయాని మది నాఁటిన యల్క నశైను నీకు సం
జీవని పంపుసేయ దని చేరికఁ బల్కె నతండు మిక్కిలిం
దావగ నాంది యోపలఁత నాకది వమ్ము బు పోయె నేనియున్
నీతనిఁ ట్లనావలన నేర్చిన వారికిఁ బంపు సేయదే.

క. అనికిన్కతోడ నిటువలెఁ । బనిమాలిన పాటు నన్నుఁ బలికితివటు గా
వున నీకు నేల వేలుపు । పని మిటి గాకుండు నను చుఁ బలుచన్నాడి పెన్.

వ. ఇట్లు దేవయాని పలికి కచుండు తన నెలవునకుం జనియె నని పలికి శుక్రుండు వృషపర్వుం
డును దోడ నేగుదేర పీటికిం దోడ్కొనివచ్చిన దేవయాని శర్మిష్ఠ గోలువఁ
బాటలం చేటమాటలం దోఁటలం బ్రొద్దుగడపుచు నుండె నంత.

చ. కాలెడు తేజుచేఁ బసిఁడి గుబ్బలియున్నటె వెండికొండయుం
గొరఁగునటంచు సంద్రములు కాఁకల నింకునటంచు నెల్లెడ
న్నెఱయున సంపుఁగప్పురము నించిన గొంబులఁ గల్గువారలం
దలుగొని యాపుచుండఁగ సతంబుగ రాసిరి గన్న చేర్పరీ.

క. పురుకుత్సు రంతిదేవు స । గరుని మాంధాతఁ బృథుని గయుని దిలీపున్
భరతు యయాతిం దెగడెడు । సరవిఁ జగములను మించు చాగపుఁ గడలీ.

మాలిని. నలుమొగములచూలు న్నల్లనామేని డాలుం
జెలఁగునడుగుజాలున్ జిందముం జుట్టువాలు
న్వలచు కలిమియాలు న్వన్నె మువ్వల్వ మేలుం
గలుగునతఁడు నీపైఁ గల్మితో నుండు మేటీ.

గద్యం. ఇది శ్రీమదనగోపాల మంత్రప్రసాద లబ్ధసారస్వత సుకవిహితవచోవిభవ
భావనామాత్య తనూభవ పొన్నికంటి తెలగనార్య ప్రణీతంబయిన యయాతి
చరిత్రంబను నచ్చ తెలుఁగుఁ గబ్బంబునందుఁ దృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

క. సిరిమీఱిన ధ్రాజిలిడే । వరమానిసితనము పూని వచ్చిన సెకకున్
దొరవేలుప బలుసిలుకడ । తతికొండ యమీనుఖాన తలఁపుల నెలవా.

వ. ఆటమీఁది తెఱంగు వినుము.

చ. కరువలిరక్కసుల్ కెరలి గ్రమ్మి వడంకఁగఁ బ్రాఁకు వేల్పులన్
దొరకొని యాకురెంటెములు దోఁచఁగఁ గోవెల కూఁతఁ జెప్పఁగా
సరయుచుఁ జారల్లంగడిమి నామని వెన్నుఁడు నొంపఁ జెందు నా
త్తురుబలె తేఁజిక్కొల్లరెఁ దోఁపులఁ జూపఱ చూడ్కి పండువై.

సీ. అలమింటఁ జెలఁగు రా చిలుకలచాలు పూల్ వేలుపు మన్నిని పిండ్లు గాఁగఁ
బూఁచెనియలఁ జాలఁ బొదలు తేఁటుల మ్రోఁత రహిమించు నుఱుముల రవలి గాఁగ
మూఁకలై ప్రౌఢమైన చీఁకటి మ్రూఁకుల చాళ్లు గార్కొన్న మొగుళ్లు గాఁగ
వెలుతురీనుకజాలు దరిదేనియలసోన వదలక కురియు పెన్ వాన గాఁగ
వేసకలు మీఱఁ దోఁటల నాడు కోములు వెలఁదు లెల్లను మెఱుఁగుఁదీవియలు గాఁగఁ
గ్రమ్మియుప్పొంగుచును దొలుకారువోలె । వలపు నెఱపుచు నామని పొలుపు మీఱె.

గీ. ఎలమి మైజాజి యూరంపు టేనుఁగులను । నొంచు నామనియను తెఱనోటి మెకము
గోళ్ళనంగను దగి మేఁడుగులను మొగ్గ । లమరెఁ దమరంగు మిన్నెల్ల నలమికొనఁగ.

క. క్రొంజిగురుజొంపము । లందగె బలుమావులంత లలి నెల్లెడలన్
జెందిరపుఁ గాశపటగల । నందంబగు మరుని తేరు లనఁగాఁ బొలుపై.

మత్తకోకిల. ఏచె మావులు గ్రోవులున్ దగు నిప్పలున్ గురివెందలున్
బూచెనిమ్మలు దాడిమమ్ములుఁ బొన్నలున్ సురపొన్నలున్
గాచెఁ జిన్నల కన్నమున్నగ గంగరావులు మోవులున్
రాచెఁ గొమ్మలు సింగిణాఁగులు రావులున్ గడుఁ దీవులన్.

శా. ప్రేలుంగొమ్మలు నేలదారసిలినన్ వెల్లంగ రాకుండఁగా
లోలోఁ ద్రిమ్మరు నాలిగాడ్పులు పగళ్లన్ రేలుఁ బూఁదావులన్
జాలన్ ప్రుచ్చిలి పోవఁ బట్టుకొని పజ్జన్ బచ్చగండార్గళో
సోలన్ గానకెట్టె మామనియనన్ జూపట్టెఁ దేఁ దోఁటలన్.

గీ. అపురెంబు ప్రొద్దుకుప్పలై యంతనంత । మెట్ట దామరపాకుల మీఁద జాఱి
పైఁడి చూలాలి వేవెళ్లు వాయఁ దోఁట । కలిమి చెవి వెట్టు కలవంటకంబులనఁగ.

చ. చలిమిరిగాడ్పు చే నెగసి సన్నపు సుళ్లను చాక సంభ్రమం
దలవిలసిల్లెఁ బుప్పొడులు దట్టముగా మది గ్రమ్ము కూర్మి చేఁ
గలఁగి విరాలిఁ గుందు తెఱగంటి నెలంతల మీఁదఁ జొన్పు పూ
విలుతుని పైఁడి చుట్టలుఁ గువేలములుం బలె సొంపు పెంపునన్.

క. అగిసె నిరుల్ కరువలిచే । నెగయం దోఁచెఁ దటిచాల్పు లేగుంద యుచ్చై
తొగరాచ పదువులన్ వెను । తగులుచు నెలదిండి పింఛ దాల్కొను పగిదిన్.

మ. ఎలమిన్ దుమ్మెదమ్రోఁతవాసెరవలై యింపొందవత్తిల్లుకో
వెలసీకారుల కూఁకపాటలమరన్ వేణుక్వాణనాదిగా
డ్పుల పేరంగల నట్టువుల్ గఱపఁగోప్పుల్ చూపులేఁదీవపా
త్రలకయ్యావని ప్రావృషత్రెప్రసరుల్ దాల్పఁగ నచ్చెన్ గడున్.

వ. మఱియు విరితేనియ లానిపూని మత్తిలి తత్తఱంబున దిరుగు తేఁటిమొత్తంబుల రొఱకలసన్నం గరువలి గట్టునట్టువ గఱప నామనిరా తేనికా నాట్యమాడిన పాత్రలముందఱఁ గ్రంకుగానెత్తి నవ్వంపు నప్పటంబుల తెరలనఁదివ్రులనం గ్రమ్ము పూదుమ్ముల మమ్మరంబులం గొమ్మలంగానక క్రిమ్మరు కలికి కీరాలికల పలుకుల రొదల నెదలు గలంగ మెలంగు తెరువరుల నేయ బాసటంబు చికిన మరుని ములుకులు వోసి తుమ్మెదమ్ముల నలరు నలరులం గాంచి వలతేని కానిపనికిఁ గినుకం గనుంగొను తోఁటకలిమి చెలియచూపుల సొంపునం గొంపుపోసనంబులగు దాసనంబులును దాసనంబులు చీఁకటి క్రమ్మఁకుమ్మఁకలలోన నిరులఁ బొరలు తమదామయగు పేఁటి వెలుంగు నింగికి వెఱచి పఱచిన నతఃమైవుట్టుగులం బట్టిలోనడుకొన్న వఱవున సన్నగేకిసలు గొట్టు నిర్గపట్టి కింకునుంబోలెఁ జెలంగు కోవెలలును గోవెలల్గొఱరుం జిగురులు మిఱ్ఱుంగని మన్నికత్తిలో నానిన మానికంబులు వెడలించు నించుమొగులుం దెగలని చెట్టుగానాడు జుట్టునట్టువపిట్టలు కఱిచలువ తెఱవలను తలంపు మెప్పుక జడలకొడియ వడివడింది వయయ్యాలలూఁగు మగువలనగవు వెన్నెలలోన చొక్కుల పెక్కువలుం బోలెఁ గానిపించు పొన్న మొగ్గలును బొన్నమొగ్గలు హత్తిన ముత్తెపుందొడవులయ్యెడనిడి పూఁదేనియల జలకంబాడు తోఁటవేలుపుఁజానకు దిద్దిన సిద్దంపుఁ బసపుముద్దల యొద్దికందగు పెద్దమ్మపండ్లును సన్నపండ్ల యచ్చపుఁ బచ్చడాలు చాలన్నియుచుం గారుగొఁగులపైఁబర్వఁజనుపకంబులని కలంగి తొలంగి చేరికతిరుగు తత్తరంబుల తేఁటిమొత్తంబులం గేలిచేసిమించు తీవచాసల యెలుంగులనంగులుకు పలుకులుగల కలికిచిలుకలును జిలుకముక్కుల నాక్కఁబడు మారేడుంబండ్ల చెన్నుగని తమరియున్నల చన్నులపోలికలని విరాలింజాలింబడు తెరువరులం జూచి నగచు క్రమ్మఁకులకన్నీరునుం బోలెజోరునంజాలు పూఁదేనియలును బూఁదేనియ కాలువవాళ్ళ సుళ్లంబడి వడివడిందిరుగు మరుని కెంపుబొంగరంబులుంబోని మెట్టదామర మొగడలును దామర మొగడల్యందెగడు చిన్నిచన్నులు గల కన్నియల యన్న చూపం బూఁదేనియలాని తీనియలయందుంబాడు నేర్పులకు మెచ్చి పచ్చవిల్కాఁడు గురియించు విరివానలు బోలెఁ గరువలిచేఁ దొరుఁగు పరువంపు ననలునుం గలిగి వలరాజు లాయంబునుం బోలె మావులకుం దానకంబై చాల

సోయగంబునుంబోలె మోవులం బాపటలసొంపుమీఱ వెలయాండ్రచన్నుల చెన్ను
గ్రొఁదుటలంబొదలి తోఁపుచూపఱకుఁ జేరామునిగా నాచునియొప్పెనంత.

క. తొరపుఁగన్నెల వేవుర । తొరహిశర్త్మకొలువఁడుల కింపుచుసిం
గారపుఁదోఁ కఁ జనియెన్ । గారవమున చేవయానకడునాట తమిన్.

సీ. మెదలెడు గంఘుఁఘుమ్మెదల పెఱరొదలచేఁ బొదలెఁ ఘుగురివెంద పొదలు దూఱి
కలకలఁబల్కు చిల్కలకోలంబులఁ జాలనలరు పొన్నలమూఁగి యలరులాఱి
చెలఁగుచుఁ గిలకిలల్ గులుకు కోవెలలకు నలఁకువల్ గడపు జిన్నలకునుఱికి
ననలచేమరుని న్నున్ననలచేఁ జెన్నైన పొగడలకును దమ్ముఁ బొగడనరిగి
కలికిరొలదేఁటి కనుపులకలికియులికి । పెనలుగొనియెడు చిన్నిగుంపెనలకేగి
మరలకానట్టు మెట్టుతామరలు చిదిమి । తోఁటనాడుచు సెలఁతుకల్ నీటుమెఱసి.

ఉ. తొంగలిపువ్వుఁదేనియలఁ దూకొనిమత్తిలి తుమ్మెదల్ పయిన్
బొంగుచు వ్రాలనొప్పెసఁగు పూచిన పొన్నఁగడంగ కాంచిమున్
మ్రింగిన యాపిసంబు వెసమీఁదికిఁబచ్చిలు వేఁడికంటియా
జంగమటంపు మ్రొక్కెనొక చాన నెంతలుచూచినవ్వఁగన్.

క. వడిఁజనఁదనయడుగుఁగల । కడుఁ గెంపుఁదనంబు పుడమిఁ గ్రమ్మినఁదమిచే
నాడితలిరువడియె ననిఘటఁ । దడవఁగనగి రొక్కకలికిఁ దారాడుచెలుల్.

చ. మనపొకచోటఁ దుమ్మెదలు మూఁగినమల్లెలు గోయఁబోయినం
బెనఁకువఁగుట్టినం గలుగుబీతుమది దొలఁకంగఁ గ్రమ్ముచుం
దన కడకంటి చూపుపయిఁ దార్కొన గొజ్జఁగులందుఁ దేంట్లు వ్రా
లినవని చేరనోడి యొకలేమ కడుం గడఁ జొప్పుఁదమ్మిచేన్.

పంచచామరము. సరుల్ పెనంగొనంగ జిల్గుఁజన్నుఁగప్పుజాఱఁగాఁ
గురుల్ వెసన్నసల్ పొసంగఁ గూడిచాలమీఱఁగాఁ
దరుల్ బెడంకుచుండనాని తారసిల్లియేగి క్రొ
వ్విరుల్ గఱిచి కోసెనొత్తువెంటఁజానలంటఁగాన్.

సీ. బొట్టుగు కేమావిఁ బొదలించె నొక్కర్తు చూచియుఁ జేనంటి సొబగుమీఱఁ
బొన్నఁ బ్రేంకణమును బూయించె నొక్కర్తు చలువపువ్వునును బాటుకుఱఁగలింపఁ
బొగడను గండూషిఁ దగవిరుల్ గలిగించె నెమ్మిఁ గల్లుమిసి తన్నియునొకర్తు
కొసరివావిలిఁ గొండగోఁగును ననిపించె మూర్కొనిమాటోడి ఘుదితయొకరు
క్రోవిఁబూవులు నిండించెఁ గొమ్మయొర్తు । కదసికూరిమితోడుతఁ గాఁగిలించి
చనుపకంబునఁ గ్రొన్ననల్ దనియనించె । మునితయొక్కతె తనముద్దుమోము జూపి

సుగంధి. చాలుఁజాలు నెంతకైనఁ జాలునున్న గన్నెరుల్
కేలపూలకేల గోలకేయు నిందులోనఁ బో
నేల తాళుమన్న నన్న నెట్టునిట్టైనక్కటా
మేలు మేలు ముద్దరాల మెచ్చువచ్చె నామదిన్.

వ. అంతటియు నొక్కరుడు.

క. చెలితీవయ్యలూఁగఁగ । నలగుంజ [illegible] మొగంబు [illegible]
బలిదిండి దగులనెల్లయు । దు [illegible] గడిమి [illegible]

తోటకము. పొలుపుల్ గనుఁగోవలపుల్ గొలుప [illegible] । [illegible]
వలరాచసిరుల్ వలెవారొకచోఁ । బలు [illegible]

సీ. చిన్నారి పొన్నారి చిలుతపాయంబులఁ [illegible] చేసి చేసి
యెలజవ్వనపుమంపు గలిగి [illegible] చిలుకలఁ [illegible]
పూలతేనియలంచుఁ జాలాలిగోరువంక [illegible] గొట్టంబులఁ [illegible]
కోవెలబాలింత కొమ్మలకిమ్ముగా నావరించితగఁ [illegible]
పల్లు అనుదేటి చిన్ని పాపలకుఁగలికి । పువ్వుఁదేనియ [illegible]
కడలుకొను వేడుకలతోడఁ బడఁతులగను । [illegible]

రగడ. మావులు దగుమరుమావుల కిరవులు । తావులకును [illegible]
కోవులెమదిఁగైకోవులెకన్నియ । మోవులు పగడపు [illegible]
గుంపెనలకుఁగాఁగు [illegible] లేటికి । [illegible]
మానుపమ్మా నగు మానుపనేమగు । [illegible]
వేవలిపువ్వులు వేవలిజాతెఁ । [illegible]
బాగడ్డమాటికిఁ బాగడ [illegible] । మొగలి [illegible]
రంతేటికి గోరంతేమల్లెల । [illegible]
చనుపకములు గొనఁజను నేమాటికి । [illegible]
నెమ్మినుండియా నెమ్మికి నదరెఁ । గొమ్మా [illegible]
జాలుంజాలని జాలవెయావిరి । గోలు [illegible]
మారేటికిఁ బులుసూతేటికిఁజన । గోరంటులకొన [illegible]
విరిగిపయింగడు విరిగిరిచానలు । విరులు [illegible]
దమ్మిలుదిగి [illegible] దమ్ముల పేరటు । [illegible]
రాకునెలంత పరాకు నమ్మ [illegible] । [illegible]
మబ్బెందలె మాకబ్బెందలె చెలి । గుబ్బెతయదియా గుబ్బ [illegible]

కారసే కేయొడి కారవుఁ గింకను । నేరము మాకిది నేరము బొంకను
నీడకుఁ జెలి రాకీడకుఁ గోయఁగ । నాడకు రా విడ నాడకు పాయఁగఁ
బనసల పైఁ బూఁబనసల్ గనుఁగొను । పనుపడ్డవి మరుపనులౌనవి యనును
మరువము చెలి నామరువము లోయను । కలువో విరులక్కలువోఁ గోయను
మాటకు మారక మాటకు వత్తురె । బోటులు మఱిమీ బోఁటులు మెత్తురె
యనుచుఁ దగిలి సయ్యాటలఁ బాడుచు । ననవిలుకాని వినఁ గొనియాడుచు

వ. ఇట్లు నీటు మెఱసి తోఁటలనాడు బోటులాట సాలించి.

క. కప్పుం గొప్పులఁ జన్నుం । గప్పుల మొగముల నాడల్లఁ గప్పిన మెఱుఁగుం
బుప్పొడి విదిరిచికొని మతి । యప్పడఁతుక లరిగి కప్రపు సఁటులఁ చెంతన్.

సీ. పువ్వుఁదేనియ కాల్వ పొంత పొన్నలలోనఁ బొలుపొందు చెంగల్వ కొలని దరిని
బూచిన చనుపకంబులు చుట్టి వచ్చిన గురివెందతీవ పందిరులయందుఁ
జలువల నెలవులై యలరారు నెలతాల తిన్నియల్ పన్నీటి తేటనలికి
విరివిల్తు నతని దేవేరిఁ గస్తురిఁ దమ్మి తేకుపై వ్రాసి గుఱించి నిలిపి
కమ్మవిరినీట జలకంబు గానుగూర్చి । నగవు ముత్యాల తొడవులు దగనమర్చి
కలికి క్రొన్నన పొదబాసికములు చేర్చి । సిరులనెదిరించుచును పెండ్లి సేయుచుండ

గీ. నాలిగాడ్పుచు కాలరి యోలి నరిగి । వారివేనలి విరుల నింపారు తావు
లెల్లఁ గానుకగా నిచ్చి చెలిమిఁ బిలువ । నచట వేఁటాడుచున్న యయ్యాతివచ్చి.

క. తెలిమొగులలోన వెలిఁగెడు । తొలుకారు మెఱుంగు పగిదిఁ దోరపు టొఱపుల్
దులకించు నాటతమి చే । నలరుం బొదవెడలి వచ్చు నలశర్రిత్తన్.

వ. కాంచి యగ్గుబ్బెత సోయగంబున కబ్బురపడి యబ్బలియుండు తనలోన.

సీ. తమ్ములు చుక్కలు తాఁ బేళ్లు మరుపొదుల్ పసిఁడి యనంటులు నిసుకతిప్ప
సుడిచదల్ బంగారు కడవలుఁ దీవియల్ చివురు చిందంబు పసిండి యొద్ద
ములు తలిర్వెన్నెల మొల్ల మొగ్గలు నువ్వుఁ బువ్వుమీఁబునన దూపులను నిండ్లు
నరతొగదొరసోగ సిరి వ్రాఁత చెలువముల్ రహిమించు జేజేల రాచతాలు
నివిగదా పోలికలు చూడ నింతులందు । నొడలి యొప్పులు గొనియాడుచున్న నెక
నవి బెడంగుగ నీచాన యందు సాటి । సేయవచ్చిన నేరక్కి సిగ్గుగాదె.

గీ. మరునియురుల్నఁ దగిల్లేఁటి సిగులవఱలు । తెఱవ కురులకు సరరామి దీర్తెఁగాక
కడిమిఁదమ పెంపువోఁబూరిగ ఱవ సేల । రహియఱన్ వేలుపులిరాచరాలకెల్ల.

క. మరుఁడరనెలకడ దాచిన । విరిదూపును నల్ల చెఱకు విండ్లును బతెవే
ఘనుఱుష్పలరు చేరుచుక్కయు । నరుదగు కనుబొమలు మిగుల నతివకు నమరెన్.

ఆ. నెలఁతుకకన్నులనఁగాఁ । బొలుపగు నెలవెలుఁగు మేపుఁబులుఁగులతోమిచేఁ
గొలఁదియెఱుఁగక తినిన వె । న్నెలఁ గ్రక్కెడు ననఁగ నెసఁగు నెలఁతొనునగవుల్.

క. తమ్ములఁబూనిల్తుని క్రో । త్తమ్ములఁ జీకిటిగొనక యడకించుఁగడున్
గొమ్మనిడునాలుఁ గన్నులఁ । గ్రొమ్మించులు గలిగిపొల్చు గులికెడుచూపుల్.

గీ. పెలుచఁదమడాయుధమైన సంపెంగవిరిని । గెలిచెనని ముక్కునకు గడగొలిచియుండి
త్రుళ్లియాడెడు తుమ్మెదపిల్లలనఁగఁ । బొలుచు నెలఁతుక చూపులు చెలువమమర.

గీ. కప్పురము పాదులోపలఁ గరము సరది । నాటి వెన్నెలయును తేటఁదీటుఁదడప
మొనలు చూపిన ముత్యాల మొలకలనఁగ । నారపుతోడుతఁ జెలి పలువరుస దనరె.

క. లలిఁబంచదారలోపలఁ । దిలకింపఁగనించి జుంటితేనియలుకడున్
జిలుకఁగఁ బెరిగిన పగడపుఁ । దలిరనఁగా నతివ పెదవి తగుఁ గొనియాడన్.

తరల. చిలువ చెంతిమెకంబు చెట్టని చెప్పకొంచు రుకల్ల యీ
పొలఁతి నెమ్మొగముం గడంకను బోలఁజాలక నెమ్మదిన్ 25960
25.3.73.
గలఁగి మక్కలరాయఁడెంతయుఁ గంది వెల్వెలఁబాఱఁగా
కలరువిల్తుని మేనమామగు నయ్యకాకొదగల్గునే.

గీ. చెలువమెడ తుంటవిల్తుని చిందమరయ । నందునిరుగడ వైచిన కుందనంపు
సరులు పూఁబోఁడి చేతులు చాలనరయఁ । గాకయుండిన నీగరగరిక గలదె.

చ. చెలినుపురుల్ గడున్ దొరయ సేనముతో నెలకుండఁగఁ గ్రైవ
స్వాలి మలయల్లు వానితల వాడని పువ్వయి నిచ్చనేమునీ
నెలఁతుక చేతులన్ బడిన నేలరవంబగు వేల్పు చాల్పున
ర్మిలినని చేగె నమ్మొగలి రేకులనం దగు వాఁడిగోళ్లొగన్.

గీ. అతివ చన్నులు జక్కవలగుట కేమి । సందియంబింక దండల చాయనిగిడి
రెక్కలైయుండ సొంపునఁ బిక్కటిల్లి । వలిపపయ్యెదయను చిన్ని పానుదగుల.

క. గరగరికనిచ్చగలుగక । బురుదంగలఁగుటయ కాకపొలుపలరంగాఁ దా
మరమొగ్గల పేరిటితా । మరమొగ్గలు పోలఁగలవె మగువ చనుఁగవన్.

క. బంగారుఁ జీవయుంబలె । నంగునఁదగు పొలఁతి మేన నారు దనర్చున్
బొంగారు మెఱుఁగులోపలి । సింగారపు మిసిమి గ్రమ్మజీరయపోలెన్.

చ. మురువునఁ దమ్మిచూలి మది మందరెఱింగినయట్లు నేర్పుతోఁ
దరులను పైడి కట్టెలను దానెతిరంబుగ నుంచెఁ గాక యే
తెరవుననిల్పు దీనిదగు ప్రేకపుగుబ్బల ప్రేఁగునన్ జదల్
దొరసినయట్టి నెన్నడుము తోరపునల్లకడంక నుచ్చెలిన్.

క. ఎనయుసూతిప్పయని చె । ప్పిన నేమనవచ్చుఁ జెలియ పిఱుఁదుం బళిఁ గా
నునుప్పోయది యిటువలెఁ గడుఁ । దగ్గుపో కాదనరు దానిఁ దద్దయుఁ గడఁకన్.

క. పలుచెఱఁగుల్ఁ దమనేరుపు । కొలఁదిన్ నెఱజాణలెల్లఁ గొనియాడిననిఱ్యా-
నాగ మెఱుఁగుఁ దొడలన్ । దల్రిడైనమననంటి తరమూపోలన్.

క. తలఁకకుమ కుని యేకతమునఁ । బలికిన మొఱవెట్టునపుడె పరికింపంగాఁ
బొలఁతుక పిఱుఁదొడలంగా । శిలువోలమిడాఁగి వెఱచి లెక్కింపంగన్.

మ. తమకుంబోలికలైన వేయనుమదిం దాఁబెళ్లఁ దామల్కతో
నెమకన్ నీళ్లన్ నిండియున్నవన నెంతేనొప్పు నున్ గోళ్లనం
దమ్ములైమీఱెడు తెల్లడాలుగమిలోనన్ గొమ్మమీఁగాళ్లు చూ
చిమదిన్ జూడఁగ వీనిసాటిగలదే చెప్పంగ నెచ్చోటనున్.

వ. అని యిట్లు నెమ్మది నక్కొమ్మ సోయగంబులు కైవారంబులు సేయుచున్నంత.

సీ. బలుమించుతలమించునలిమించు సిరిఁబొల్చు మేచాయ విరులసంపెంగలఁ జేయ
నెఱతీరుబలుమాఱు లలిగేరు నెమ్మోము చెలఁగి తమ్ములను దమ్ములను జేయ
జగడాలఁబగడాల నగుడాలుగల మోవి చెందమ్మిరేకులఁ జివుళ్ళ సేయఁ
గరము చీఁకటి గప్పు కప్పువేనలి యొప్పు తేఁటులఁ గొకవింత నీటు సేయ
నలువ జగములఁ గలిగిన పొలుపు గరఁచి । యొంటి వెన్నెల కరువులో నించి యతివ
గాఁ దలంచంగఁ బోలు నీకలికి నవుర । యనఁగ నటవచ్చు నద్దేవయానఁ గాంచి.

వ. మున్న న్నెలంత నెఱింగియు నెఱుంగని వాఁడపోలెఁ జక్కఁదనంబునకు నిక్కయు...
శర్మిష్ఠఁ దెలియవలసి యక్కొమ్మ కిట్లనియె.

క. పలుమాఱు నిందువత్తుము । తొలుత నినుం జూచి యెఱుఁగఁ దొయ్యలి నీకున్
గొలమెయ్యది పేరెయ్యది । యలకొమ్మయు నీవు నేమి యగుదురు ఱావిన్.

వ. అనవుడు.

సీ. మున్ను నన్నెఱుఁగుదు విన్నావి వృషపర్వుఁ డనువాని కొలువేల్పు రాయని కొమార్తె
శర్మిష్ఠ నాఁగ నీచాన నన్నలనాఁడు నీట ద్రొబ్బించిన నెలఁత గాదె
నాటి తప్పునకు నీ నను బోఁడ్లతో నాకు వరవుడైయున్న దీనాలుఁగంటి
ననుఁ బెండ్లియాడిమన్న దీనిలోనుగాఁ గల నెలఁతుక లాడిగములు సేయఁ
గడలిఁ బుట్టిన పొలఁతుకల్ కదిసి కొలువ । వెలయు నల వేయి గన్నుల వేల్పువోలె
బెంపుతో నిచ్చఁ గడలేని సొంపు మెఱయఁ । బడమి నాతోడి సవతిగా నడుపవలయు

వ. నావుడు నతం డిట్లనియె.

క. చెలియా లేచకన్నియల నేలవేలుపుల్ । తగిలి పెండ్లియాడఁదగవు గాక
పుడమి నేలవేల్పు ప్రవ్వఁబోఁకుల రాజు । తెలిమిఁ బెండ్లియాడఁ దలఁపఁదగునె.

క. అనిపలుకు ర్ధాచవేలుపుఁ । గనుఁగొని యచియు నగవు మోముఁ గమ్మం దమ్మిన్
దనరఁగ నచ్చోడియ యి । ట్లనియెన్ మదిలోనఁ గోర్కులనయము పొదలన్.

తరళ. కడఁగి విన్ను వెలుంగు దాఁ గుఱి గాఁగ నబ్బలు గానలో
ననవలు చేన్న ననుం గనుంగొని యప్పుడర్మిలి నూతిలో
వెడలఁదీయుచుఁ గేలు వట్టితి వేకదా యికఁ బెండ్లికిం
గడమ యెల్లను సొంపులింతియె కాక మీరలెఱుంగరే.

క. చదువులకు నాజ్ఞయికడుఁ । బాదలిన నాయయ్య పొత్తు పుంగూన్సరి చే
నిదితగ నని పించెదనె । మ్మదిలోపల నీకు నింతమనికతమున్నన్.

వ. అనవుడు.

క. అట్టేని పెండ్లియయి చే । పట్టెదనిన్ననుడుఁ బొంగి పడఁతుక సోఁకుం
జట్టపుటొజ్జలనటకు । నెట్టనఁ బిలిపించె నతఁడు నెలదాల్పు బలేన్.

చ. చను దేరంగని మింటి మాంకము నిచ్చల్ పోవు మజ్జారెయా
వినుద్రోవన్ నడయాడకేల యిటకున్ విచ్చేసెనో యబ్బురం
బనఁగన్నుల్ మిఱుమిట్లు గొల్ప మెఱుచాయల్ గాయనీ రెండలన్
దనయున్నట్లుగఁ జేరవచ్చు నతనిన్ దౌదవ్వులన్ జూచుచున్.

క. వడిఁ బుడమి తేఁడు వలెవా । టిడుకొన్న పసిండి ప్రాఁత నెసఁగెడు వలువన్
నడుము బిగియించుకొని మతి । యడుగుల పై ప్రాలి లేచి యతఁడును దానున్.

క. చను దెంచియు హము గ్రమ్మెడు । చను పకములలో నిమూవి చక్కిందగు క్రొ
న్ననచప్పరంబులోపలఁ । దన రేఁకు కప్పురపు జగతిఁ దమి ఖున్న నెదన్.

క. నెమ్మినిఁ గూరిమి చెలులగు । కొమ్మలు వేవురును గొలువఁ గ్రొమ్మించులలో
నిమ్మగు లేనెయ్యుంబలె । నమ్మొయికి నివచ్చి దేవయానకడంకన్.

గీ. మ్రొక్కి లేచి కేలు మోడ్చుచుఁ దనచంద । మెల్లఁ జెప్పి యయ్యయాతిఁ జూపి
తలఁచి చూడ నున్నె తగులైతిఁ గావునఁ । బెండ్లి మిటితఁడె నాకు వినుము తండ్రి.

ఉ. ఈవిరిబోఁడి నైకొను మిదేటికి సందియమంచుఁ గూరిమిన్
దేవర యాన్నతిచ్చిన మదిన్ దుళకింపుచుఁ బెండ్లియాడెనున్
వలరాజునన్నును దిరంబుగ సొంపునఁ బెంపు మీఱఁగాఁ
గావునఁ గూఁతుఁ గావలసి కాదనకే చనువియ్యఁగాఁదగున్.

గీ. ఇకనికేయకొమ్మ దిలోన నెంచనన్న । నారులకొసంగఁదలంచిన నాకటువినుము
తగినపనియన తెన్ని చందములనైన । నాడలుదొఅంగుచు నిపుడ నీయడుగులాన.

కం. అని తెగువఁబల్కుకు కూఁతును । గనుఁగొని మదిలోనఁగూర్మి గడలుకొనంగాఁ
దనరి సుతఁడియ్యకొనియెఁ । దనతలఁపునఁగ చునిమాట తలపోసి వెసన్.

వ. ఇట్లియ్యకొనిసాకాసి యొజ్జ తనపజ్జనున్న యయాతిఁ జూచి నీకు నిద్దేవయాన
జేకొనవచ్చునని యొడఁబఱిచి యారాజునుంగూఁతును దోడ్కొని వీటకిఁజను
దెంచునప్పుడు వృషపర్వుండెనుసన్నచ్చ తననగర విడిది సేయుటయునతండు.

సీ. పదియాఱువన్నెల బంగారుసజీవి పనిగడియారమప్పరిగగడచి
దురములోఁ దెఱగంటి ద్వారను గెల్చిన నాఁటి కతలు వ్రాసినతొట్టికట్లు దాఁటి
శేరాచపాలఁ గూర్చిన రచ్చపట్టులో రహిఁబాడు పాటల రవలియరసి
తలపురాగనెలసంతనచేసినట్టిపెన్ జగతిపై ముత్యాల చవికెయొసటఁ
దమ్మికెంపులుగట్టిన తావులందు । వారువము నిల్పి తఁ వెంట వచ్చినట్టి
మన్నెవారల ననుపుచు నున్నయెడను । నంతవృషపర్వుఁడప్పుడు చేరనరిగి

మ. పాలుపోక ప్రపనంట్లు కస్తురిమెక బుల్ మేలిజవ్వాది పి
ల్లులు రాచిల్కలు మానికంబులును జిల్గుల్ మంచి ముత్యాలు పే
రులు మేల్ బోగపుఁ రేఁచెనుల్ పసిఁడి తేరుల్ పల్లకుల్ లోసుగా
నులు పాచేసె యయాతికిఁ దలఁపులోనుప్పొంగుచుం గూర్మితోన్.

వ. మఱియును.

సీ. జేజేలదొర ప్రోలు చెఱవట్టి తెచ్చిన పాలివోనియచ్చర పువ్వుఁబోండ్లఁ
దామర చెలిపట్టి తావుగోల్లాడఁగాఁ దగులుపడ్డట్టి యేనుఁగులగముల
నని గెల్చి నీటిరాయని వీడు చూఱాడి వ్రాలికైకొన్నట్టి వారువములు
నిగుడి జక్కులఱేని నేల వెల్లదోచఁగాఁ గలిగిన వేల్పురాకంట సరులు
కోట్లకొలఁదులు బంగారుకోలువు సాల । ముంగలను నిల్పి మదిలోనఁ జెంగలించి
చేరి కానుక చేసినఁ జిత్తగించి । యుడుగరలనంపి వృషపర్వు విడిదికనిపి.

కం. తేజీడిగి తనయంతటి । రాజులు మేలప్పయనుచు రాఁగాఁ జనితాఁ
దేజనను మేడలోపలి । జాజులచప్పరములో నెసంగుచునుండెన్.

గీ. అంతఁ గక్కసి యొజ్జ ధ్యానాన తిచ్చి । పంపవృషపర్వుఁడప్పుడు సొంపుమైఱయఁ
బలుచెఱఁగులఁ దవపారుపత్యకాండ్ర । చెలువుమీఱంగ వీథులైన్నేయఁ బనుప.

ఉ. అలవలరాజు చేతి యలరమ్ములనందగు తేమి చెల్వపుం
బొలఁతుల మోముఁ దామరలఁ బోలని సిగ్గున వీఁగి పెక్కురూ

పూలఁజెనిహారివాల్లు పొంతలఁజేరిన నిండుఁజందమామ
మలవలెమీఱెరంగులలమందారగ్రదోరణముల్ బెడంగులై.

క. గంధపుమాఁకులకురుఁజుల । సందులనుంబూల చలువచప్పరములుగాఁ
బొందింపఁగ్రమ్ముచీఁకటి । మందటిలేక మేలుకట్లుమాసికములచేన్.

సీ. ఏదారిఁజూచిన మేదించిజవ్వాది బురదతో గోడలుపూయువారు
నేతావుచూచినఁ బ్రాంతతాలూడ్చి నెత్తమ్మికెంపులగెసల్ దార్చువారు
నెవ్వీదిఁజూచినఁ దావులుప్పొంగఁగా విరులచేఁబందిళ్లు వేయువారు
నేతిన్నెఁజూచిన సంపుమించగుపట్లు నించికప్పంబుగ్రమ్మి చువ్వారు
నెచటఁజూచిన నాణిగా నేర్పరించి । పెద్దముత్యాలముగ్గులు పెట్టువారు
నెందుఁబగడపుమేరువు లెత్తువారు । నైరిపీటనుగలిగినవార లెల్ల.

వ. అప్పుడు.

ఉ. ఎల్లియసోఁకుటాజ్ఞయతఁడేపునఁజేయును గూఁతుపెండ్లియు
చల్లనపైఁడిపళ్లెరములందును గంధముఁబూలుఁబచ్చఁబ్రాల్
పెల్లుగనించిపాల్తుకలు పేఁటముల్ దగఁజెప్పివీటిలో
నెల్లెడఁబ్రమ్మరం దొడఁగిరింపుగ వాయిదముల్ చెలంగఁగన్.

మ. వరుసన్ శుక్రుఁడునాఁడువేగఁ దనచెల్వన్ జూచియోకన్నెకున్
దొరయారూపును బాయమున్ గలిమి చెన్నుంగల్గునీనేర్పు తేఁ
పొరుదైకల్గఁదలంచినట్లు యెడసేయంబోలు నేయింకనే
ర్పరులౌకొమ్మలఁబంపుమా తగుపనుల్ గావింప రాణింపఁగన్.

క. వివరింప నెడము లేదిఁక । నువిదకు సోబనపు జలకమొనరింపంగా
జవరాంద్రఁబనుపు మనవుడుఁ । బువుబోఁడియునలరితగినపొలఁతులఁబనిచెన్.

క. పనిచినఁగొందఱు నెలఁతలు । ననిచిన సంతసముతో దసగెవుదొలంకన్
జనియుదిరిపైఁడికలుకుల । పనిమెరవడి నలరుగరుడపచ్చలచవికెన్.

చ. కలికియొకర్తుచేఁదుడువఁ గస్తురిచే నరఁగల్కె నొక్కపై
దలియొకకొమ్ముముత్తెములు దార్చెనుబ్రముగ్గుగ నొర్తుపెట్టెఁగెం
పులపని పెండ్లిపీట యొకబోటియు బంగరుచేలవైచె నొ
ర్తులలినిదేవయానఁదగఁదోడ్కొనివచ్చెను వేడ్కతో నసన్.

సీ. కొప్పమెల్లనవిచ్చి కురులుచిక్కడలించి తలయంటెనేర్పుతోఁబాలఁతియొర్తు
పసపుతోఁగూడఁగప్రపము చాలమేదించినలుఁగుపెట్టెను గూర్మిమెలఁతయొర్తు
మిరిపితావులుగ్రమ్మ మంచిగందమ్మున నటకలియొడిదొఁడాయ్యాలియొకర్తు

బంగారుబిందెలఁ బన్నీరుగుల్కుచు జలకమార్చిరి కొందఱలరుఁబోండ్లు
వలిపపావడఁదలయొత్తెఁజెలియొకర్తు । కదిసిచెంగావిసువ్వల్వఁగట్టెనొకతె
నెరులునేర్పునఁ దడియార్చె నెలఁతయోర్తు । చెంగలిజాజులు వేనలిఁజెరివెనొకతె

సీ. మట్టెలుపిల్లాండ్లు మటెవీరమద్దియ లెలమిఁదొడిగెఁ దొయ్యలియొకర్తు
గంటలమొలనూలు కడిఁదియొడ్డాణంబు నుంగరంబులు వెట్టె నువిదయోర్తు
ముత్యాలపేరులు మొగపుఁదీఁగెయు జన్నసరములు గీలించె జాణయోర్తు
పచ్చలకడియముల్ బంగారుగాజులుఁ బదకముల్ సవరించె ముదితయోర్తు
తమ్మికెంపుల పంజులకమ్మదోయి । చేరుచుక్కయు నుంగరచెవులపువులు
బవిరలును గొప్పవలయును బడఁతియోర్తు । దిద్దెఁగస్తురి నామఁబు దీర్చెనోర్తు

క. పాలఁతిమొగముఁబోలుదునని । మలయంగానిండుఁ జందమామనువడిఁదొ
య్యలికడకుఁబట్టితెచ్చెనొ । యలరుచు ననొకతె నిలువుటద్దము నిలిపెన్.

క. కారుమెఱుంగన మరుడే । వేరియుఁ దానఁగఁబైఁడి పిడిదండన బం-
గారపుబొమ్మఁగాసిం । గారంబున దేవయానకడుఁ జెలువొందెన్.

వ. అంతనక్కడ.

సీ. పచ్చలపని నొప్పు పైఁడిముక్కాలిపీట యిడియె వేడుకతోడ నింతియొకతె
కైదండలిచ్చి రాకలువరాయనిఁదెచ్చి యందుమీఁదటనుంచె నతివయోర్తు
సవతెచ్చటనులేని చొకట్టుపోఁగులు తిగిచెఁగొల్కులెడల్చి మగువయోర్తు
కడుమించు డాకేలగండపెండేరంబు మెల్లన వదలించె మెలఁతయొకతె
వచ్చిసికజాజిసరములు విచ్చెనొకతె । కంటసరులును ముత్యాలకడియములును
బదకములులోను గాఁగలబలుపుసొమ్ము । లొయ్యనొయ్యన సడలించెనువిదయోర్తు.

క. నెలవంటిమొగము చెమ్మట । మొలకలఁదగఁ గొనువణఁక ముంగురులాడన్
దలయంటెనొకతె తేఁకిఁ । గలపంబునఁ జేసితావిగట్టిననూనెన్.

క. సరిచేతొడవులు ప్రోయఁగ । సరగనెఱులు దువ్విదువ్వి సరసందముగా
సిరిగంధపు టుటుకలియిడె । విరిబోఁడియొకర్తు రాచవేలుపుదొరకున్.

చ. జలకములందు లేవనుచుసందియమొప్పఁగ నూరకున్నఁబై
ఢలినిగికాకికన్ నగుచుఁ దామరకంటియొకర్తు తేటవె
న్నెల పటికంపుబిందియల నింపినగొజ్జఁగిపూవునీటిచేఁ
దలగడిగెన్ యయాతికినెద్దంగడు సంతసముల్లసిల్లఁగన్.

వ. అప్పుడు.

క. ఏలనాఁగటియుకతె దలిమపు । వలిపంబులుగట్టునిచ్చె వడిసడుగులఁ బా
వలుదొడిగెనొకతె యొక్కతె । తలఁబావడయొత్తిగిచి తడియార్చెదగన్.
సీ. నిలువుటద్దంబొకనెలఁత చూపఁగనొర్తుక్రొన్నెలనామంబు గోరఁదీర్చెఁ
గలికియొక్కతెరావ కల్వరాయనిమేనఁ గలపంబు చేసినగందమలఁదెఁ
జానయొక్కర్తుకచనుపకంబులసరుల్ చింగులువారఁగ సికనమర్చెఁ
జెలువయొక్కతె గప్పెఁగలికి రాయంచచుబంగారు చెఱఁగులపచ్చడంబు
పరగవెలలేని చౌకట్టుబన్నసరులఁ । బసిమినాప్పారుపచ్చల పతకములును
గండపెండేరములులోనుగాఁగఁగలుగు । సొమ్ములొకయింతిగైచేసెసొంపుమెఱయ.
క. ఎడలేదు లగనమనుచున్ । బడిబడిఁబిలువంగ నపుడుబలువాయిదముల్
గడలు కొనంగానచ్చర । పడఁతులదవళములు పెండ్లిపాటలు నెలఁగన్.
క. చెలియేనుఁగుపైఁబన్నిన । యలదంజప్పరములోన నతివలువీచో
పులుపివతేఁడు రెండవ । వలరాయని పగిదివచ్చివాకిటదిగియెన్.
గీ. కలికియొక్కతె మగమానికములగిండి । నించిపన్నీరు వోయఁగా నేలతేని
యడుగుఁదమ్ములుగడిగెఁదొయ్యలియొకర్తు । తుడిచెనెలగానిపయ్యెదతుదఁజెల్లఁగ.
ఉ. కారుమెఱుంగులందెగడు కైప్రననొప్పు నెలంతలంతబం
గారపుఁబళ్లెరంబులవగన్ నునుముత్తెపుముగ్గులోననిం
పారెడుకెంపుదివ్వియల నందపుఁగెందొడవుల్ చెలంగఁగా
నారతులిచ్చి రప్పుడు యయాతికిలేనగవొప్పఁగర్మిలిన్.
ఉ. తామరకెంపులంతటను దాచినముక్కలి పీటమీఁదటన్
గోమలులంతఁబెండ్లికొడుకుం దగనుంచినఁబొల్పుమీఱఁగా
బ్రాహ్మినుకుండెఱుంగునను రక్కసియొజ్జయొసంగెఁ గూఁతునన్
గోమునఁబెంచుకోర్కి సమకూరుటకుం దనజాసమెచ్చఁగన్.
సీ. అలనాఁడుజగములు గెలిపించినను మెచ్చి తారకుండిచ్చిన వారువములు
కనిపైఁడికంటి రాకాసితేఁడిచ్చిన పాపమేపుడుపచ్చ పతకములును
శివితోఁగొడుకుపెండ్లికిఁ బిల్వనరుదెంచి బలితెచ్చి యిచ్చినబన్నసరము
తనకువేలుపుతేఁడు తలఁకికానుకసేయవృషపర్వుఁడిచ్చిన వెలఁదిపిండు
నేమిసేయించునోయనియెదఁగలంగి । కడలియంపిన బల్మమానిక్యములు మఱియు
మామయల్లునకిచ్చెఁగారామ మెఱయ । హెచ్చుసొంపునఁగూఁతునునిచ్చునపుడు.
వ. అంతనిట్లుకావించి తెరమఱుంగునననప్పుడమితేని నునిచిననుచుతమిం దనకూఁతుం
దోడితేర శుక్రుండువనుచుటయు.

సీ. అనఁగఁ దమ్ములచాయ పుడమియొత్తకయుండఁ జిగురుమించిన తీవఁ జెలువమమర
మ్ముదితయొకర్తు పయ్యెద చెఱంగున సారె చెక్కుటద్దంబుల చెమటదుడువ
మోమువంపఁగ జాలుముత్యాలపాపట సకియొకర్తు పలుమాఱు చక్కనిడఁగ
వావిచ్చఁ గప్పుపల్వరుస చీఁకటిగ్రమ్మ మరియొకర్తు తెలనాకు మడిచి యొసఁగఁ
గలికికన్నుల చూపులుగ్రమ్మికొనుచు । సిగుడఁ బటికంపుటాకట్టు సేలయుల్ల
నలరుకస్తురినాటిన యట్లుగాఁగ । దెలివిఁ జతుందెంచెఁ గడునాన దేవయాని.

వ. ఇట్లువచ్చిన తెఱవం దెరవఱుంగుననిడి తగు తెఱఁగులు గావించిన పిదప నత్తెర దిగిచిన సమయంబున.

గీ. తాళిగట్టెపుడె తలిరాకుఁబోఁడికిఁ । బుడమిఱేఁడు వేడ్కగడలు కొనఁగఁ
దనరు పెక్కువాయిదమ్ములమ్రోఁతలు । చెలఁగి మూజ్జగములు చెవుడుపఱుప.

క. చెలియొకతె యెత్తి పట్టినఁ । దలిరాకుంబోఁడి తేనెతలముత్తియప్రం
దలఁబ్రాలువోసినతుదన్ । నెలఁతుకతలఁబ్రాలువోసె నేర్పదలిర్పన్.

మ. నలిఁ గెందమ్ములచాయ కెంపులబలెన్ రంజిల్లు నమ్ముత్తియం
బులు రాపాడుచు దోయిలింపుచును మోమున్ జందురున్ నవ్వు వె
న్నెల లల్లల్లన సోఁకఁగా నుమిగులన్నిక్కంగ నాక్కున్మడిన్.
దలఁబ్రాల్ వోసె నెలంత రాచనెలకున్ దార్కొన్న కోర్కెందగన్.

గీ. మించుమీఁది పెద్ద మంచుతుంపరలన । మగువ వేనిమీఁద దిగఁగఁ జాఱ
నలరిపుడమి తేఁడు నాఁదలఁ దగుముత్తి । యంపుఁ బ్రాలు నించె సొంపు మెఱయ.

క. పోల్పఁ జొలిమిన్కు తెఱఁగున । వేల్పించిన పిదప రాచవిరివిఁటిదొరన్
వేల్పులకున్ మ్రొక్కించిరి । పాల్పడి యల పెండ్లిపేఁటుపజ్జనకడఁకన్.

క. తగఁ బ్రాకెనయును దీఱిచి । నగవులపనులైన వెనుక నాలవనాఁడౌ
ప్పుగ నాగవల్లి సేయఁగఁ । బగడవుటుప్పరిగలోనఁ బడఁతుకయెల్లన్.

సీ. చెలఁగుచు మంచిపచ్చలు దెచ్చి మేళ్చి దట్టంబుగాఁ గ్రుచ్చి తాచి తాచి
వెన్నెలల్ వెదచల్లు వెండిముత్తియములు నేర్పుతోఁ గ్రేవల నించి నించి
యచటెల్లబలుగావి నద్దినట్లుగఁ జేయు నెఱిమించు కెంపుల నెఱపి నెఱపి
చెంతఁ దివ్వెలఁబోని చీఁకట్లు వెదచల్లు తెఱఁగంటి రాల్గాఁ దీర్చి తీర్చి
రమణమీఱఁగ గోమేదికములు చాలఁ । జెలువమొప్పారనంచులఁ జేర్చి జేర్చి
కొలఁకునైనువ చిలుకలకొలుకులపుడు । పొలుపుదీర్చిరి మదిలోనఁ బ్రోదలుతమిని.

మ. చెలిచన్నుంగవ బోలఁ జాలుననుచున్ జెందమ్మిపూమొగ్గలన్
జెలువల్ కిన్కనుగట్టి వేసిరసఁ గాఁ జెన్నొందుచున్నాల్గు వం

కలసుప్పొంగుచుఁ బూజకుండలలరేఁగ [illegible]
గలయంజుట్టిననూలితోడ దివియల్ గన్పట్టు [illegible]

చ. నెలఁతుకలిట్లు ప్రోలుతగ నేర్పు చెలంగఁగఁ జేర్చి [illegible]
చలువవెలుంగు నిర్మితిఁ దగుచందము తెల్ల నమర్చి పిమ్మటన్
గళువల చప్పరంబుకడఁ గట్టిన గొజ్జఁగిమేడలోపలన్
వలచిన కెంపుగోళ్ళసిరి మంచము పైనొగి నుస్చినత్తరిన్.

క. తెలనాకులు బాగాలును । నలమిన [illegible]
గలకెల్ల నిడిరి విద్యా । మ్ములు దగ నప్పూతమి [illegible]

వ. అయ్యెడ.

సీ. బుగులుకొంచు నుదారిదగ నామతించు కస్తూరి [illegible]
పసిమిమించులు మించుపదియారులు [illegible]
మొంగారంగులను ప్రేలుముత్యాలకుచ్చుల [illegible]
గటిమాణిక్యంబుల గమ్మ [illegible]
జెందిరపుఁగావు లంచలబంధుకట్లు । [illegible]
మొదలుగాఁగను జదివించిరదను జేసి । [illegible]

చ. పోసఁగెడువేలుపున్మాదవుఁబోలినయార్యుల [illegible]
బసిమిడనర్చు కుందనపుఁబల్లకులన్ [illegible]
వెసఁగడుఁ గూర్మితోడఁజదివించిన పిమ్మటగారవంబుతోఁ
బసుపునకిచ్చెనంత వృషపర్వుఁడు [illegible]

వ. అప్పుడు శుక్రుండు.

క. అల్లునకిచ్చెను బచ్చల । పల్లకియును దమ్మి కెంపుఁబతకపుదొడవున్
జల్లులసమకట్టులరన్ । బల్లించినవారువమును బంగరుగొడుగున్.

క. జాలుకొను పెంపుతోఁ దగ । నీలాగునఁ దగవునడిపియింపు దలిర్పన్
లోలోనలరుచుఁ దనయు । ల్లాలింగని శుక్రుఁడనియె నర్మిలితోడన్.

క. ఇలువడియుఁ జెలువుఁ గలిమియుఁ । గలవానికిఁ గన్నెనొసఁగఁగాఁ గొడుకు
ట్లిలువడియుఁ జెలువుఁగలిమియుఁ । గలవానికిఁ గన్నెనొసఁగఁగాంచితి

క. ఒండుకొదలేకతూరుపు । కొండపయిం బ్రొద్దువొడిచెఁగొమా [illegible]
డెండఁబడకుండఁ గూఁతుం । గొండికయనకంపవలయుఁ [illegible] నాడు

వ. అమ్ముదిత యంపునది యైకూఁతుంగనుంగొని యిట్లనియె.

క. మగఁడేకొలఁదినినడపినఁ । దగనట్లేననీకుఁగొలఁది తామరపైయె
గిదిన్ నడచెదవో నీ । దగునేరుపు చూతమింకనలరుంబోఁడీ.

క. మగఁడేడుగడయుదేవర । మగువకు వేఱొండు లేదు మఱిగావున న
మ్మగఁడోగిరంబుగుడువక । తగదింటికి నారగింపఁ దన నెట్టియెడన్.

చ. కినియక యర్థిలిన్ మగనికిందగులైనయనుంగులేగుదెంచి
చినఁ గడుఁ బెంపుసేయుఁదగుఁ జెచ్చెరనెమ్మది సంతసిల్లుచున్
దనబలఁగంబునన్నలును దమ్ములలోనుగవచ్చిరేనియున్
జనిమిటిపుంప్రు పెంపునను. బ్రేముడిఁజేయుటపాడి చెల్వకున్.

క. చొచ్చినయింటికిఁదగని । న్నిచ్చినయింటికినివన్నెయేచందమునన్
దెచ్చెదవో చూచెదఁగా । నిచ్చలుమనవంగడంబు నెన్నంబోగడన్.

గీ. వినుము మగఁడేరి నేనియు మనుపఁగోరు
నలుగునట్లనె చెలువయుఁదలఁపవలయు
నన్న తమ్ముఁడు తండ్రి మామనుచుఁగూర్మి
నొంటిపాటునఁగూడి కూర్చుండఁ దగదు.

క. ఆవెన్నుఁడు లచ్చియుబలె । దేవియు దేవరయుఁబోలెఁ దెలివిడలిర్పన్
నీవును మగఁడును బావుం । డాడియనంగూడి మనుఁడు తరలనికూర్మిన్.

చ. పెనిమిటిదండు డాడిఁజని పెంపునఁ గ్రమ్మఱు దాఁకవీడియం
బును సిరిగందమున్ విరులుముట్టకయుండఁదగున్ బాలంతి తే
జునఁగడు నొప్పుమట్టుసపు సొమ్ములతోఁగులుమాపుచీరతోఁ
దనకలికొప్పుతో మిగులఁదాల్కెను ముత్తెపుసేసబొట్టుతోన్.

సీ. ఇదివేల్పురాయని యనుఁగునెచ్చెలి సుమీ బత్తితోఁ గూర్చుకవత్తుగాని
ప్రొద్దుపట్టికినిది బోనకత్తియ సుమీ ప్రోదితోడుత నడపుదువుగాని
పైదలియది గాడ్పు దాదికూఁతురు సుమీ కూర్మియొప్పంగ సాఁకుదువుగాని
యదిపైఁడివారరాణి యఁనుగుఁజెల్లెలుసుమీ యువిదగారవము సేయుదువు గాని
యనుచు శర్మిష్ఠ యాఁడిగంబమరఁ జేయ । నలరుఁబోఁడ్లను వేర్వేఱనప్పగించి
చెంతఁదలవంచుకొని తనచెలులనడుమ । విన్ననైయున్న రక్కసికన్నెఁజూపి.

క. ఇదిపుట్టుబోగి దీనికిఁ । గొదవేమియు లేకయుండఁగూర్చుకరమ్మి
చెదరఁగఁజూడకనీవలె । ముదితాకటుఁగూడ నీళ్లు మొదలగు నెడలన్.

వ. అని పెక్కుచందంబులఁగూఁతునకుం జెప్పి పయనంబు సేయుటయును.

చ. దళముగఁ గల్వ పేరుల తుదన్ దిగజాఱు మంచునట్లు కన్
గొలుకులఁ జిగ్గు నీరుఁ గని గుండె దిగుల్లనఁ దల్లి యిట్లనన్
జెలువను గేలుఁ బమ్ములను జెక్కులు నొక్కుచుఁ గౌఁగిలించుచున్
వెలవెలఁ బాఱు మోముపయి విన్నదనంబు నొలంకుచుండఁగన్.

క. ఉల్లము నొగవ నేటికి । నెల్లుండియె పిల్వనంప నేతెంచెదు నా
తల్లి విగద నీ తమ్ముఁడు । వ్రల్లికయున్ దోడు రాఁగ మదినడలేలా.

ఉ. లచ్చియు రూపు వంగడము లావును రాచటికంబు గౌరవం
బెచ్చుగఁ గల్గి యిజ్జగము నేలెడు మెన్మిటిఁ జెంది తర్విలిన్
బిచ్చిలు సొంపుతోడ నినుఁ బెంచిన మచ్చికఁ బాయలేక నా
నొచ్చెము లేదుగా తలఁప నొక్కటియుంగన నీ తెఱంగునన్.

గీ. అనుచు గారవించి యనుఁగుఁ గూఁతును దోడు । కొనుచుఁ జెలులుఁ దాను గొంత దవ్వు
వచ్చి యంత నిల్చి పచ్చల పల్లకి । లోనఁ గూర్మ నునిచి మేను నిమిరి.

క. ఉంచుము నమ్మము క్రమ్మతి । పొందను నీ చెలులఁ దోడఁబుట్టువులగు నీ
చందు నిమారుక్కని ననుపుము । నిందుగఁ దగనుండు నీవు నీ పెనిమిటితోన్.

క. అని పల్కి కూఁతు ర్వంపిచఁ । జనియెన్ శుక్రుని పొలంతి చానలుఁ దానున్
నును పైఁడి గాలి చెఱఁగులఁ । బనుపడి యుడి జీనితోడి పల్లకి గదలన్.

వ. ఇట్లు గదలుటయు శుక్రుండు వెంటనరిగి యటమున్న వెడలి పీడు విడిసి యున్న యయా
తిం గనుంగొని యిట్లనియె.

క. ఏదియు నెఱుఁగదు ప్రోదిన్ । బోదునఁ బెరిగిన దితేఁడ మొన్నటి దనుమీ
పైదలి నేరము గలిగినఁ । గాదని తెలుపు నవు గాని కడు నలుగకుమీ.

వ. అని యప్పగించిన శర్మిష్ఠం జూపి యిట్లనియె.

క. చెలువున వృషపర్వుం డను । బలియుని గారాపుఁ బట్టి పసిబిడ్డ సుమీ
వలరాచపనులు వెలిగాఁ । గలిగిన సొంపులను నడపఁ గాఁ దగు దీనిన్.

వ. అని చెప్పి యతండు సేయు గారవంబున సంతసిల్లి.

చ. పుడమిని గల్గు తేండ్లు తగఁ బూనికఁ గానుక లిచ్చి నిచ్చ నీ
యడుగులఁ బ్రాలఁగా జగములన్నియు నేలుచు వెండి పైఁడియం
గొడుకులుఁ గూఁతులుం గలిగి గుబ్బను లేని కపిండు పల్లకీల్
గొడుగులు శిబ్బెటిల్లఁ గను గూరిమితో మను పెక్కు లేండ్లొగిన్.

మ. అని దీవింపుచు శుక్రుఁ డంతటను నెయ్యం బొప్పఁగాఁ గ్రమ్మతెన్
జనరౌన్ రాజును బేరులుం గడిఁది నిస్సానంబులున్ మ్రోయుగాఁ

గన్నుపెనుబైల్ బలువాఱుడంబులు చెలంగన్ వీడుచేరంగ నం
తను వానం గలవారలెల్లఁ గడఁకల్ దైవార నొక్కుమ్మడిన్.

క. కలపడగ లెత్తి కస్తురి । కలయంపులు చల్లి యాణిగల ముత్తెపుము
గ్గులు వెట్టి వీధి వీధులఁ । గలయంగా మేలుకట్లు గట్టిరి వేడ్కన్.

చ. అఱదటు చూడఁగా నమరె నందులఁ గ్రందుగఁ గుందనంపుఁ జెన్
గుఱుఁజులమీఁదఁ దార్కొనిన క్రొత్తగు పుత్తడిబొమ్మలెల్లెడన్
సౌరిదిని తేఁ సోబనపు సొంపు గనుంగొన వచ్చినట్టి య
చ్చెర పువుఁబోఁడ్ల చందమునఁ జక్కఁదనంబుల సొంపు పెంపునన్.

సీ. ఎడలేక యుంచంగ నిడిన తోరణములు పెల్లు పైఁ బడెడు కరుళ్ళుగాఁగఁ
దళుచుగాఁ బెట్టిన తావి ధూపపుఁ బొగల్ గుంపులై మెలఁగు మొగుళ్ళుగాఁగ
గములైన కటిమాణిక్యముల మేడలు లోనఁ గలఁగి డాఁగినయట్టి మలలు గాఁగ
నెల్లప్పుడును బిక్కటిల్లు చేతుల మ్రోఁత రహించు తరఁగల రవళిగాఁగ
మేలిపటికంపుగోడల డాలు చాలఁ । బెంపుతోఁ బర్వు తెలినీటిసొంపుగాఁగఁ
బాడమిల్లోపల వేటొండు కడలివోలె । నెసఁగు నవ్వీడు సిరిపుట్టినిల్లు గాఁగ.

ఉ. మంది గుఱాలు నేనుఁగులు మావుతులున్ దొరలెన్నఁ బెక్కురై
క్రందుగఁ గూర్మితో నెదురుగాఁ జనిపోఁజులు దీర్చఁ జూచుచున్
గొందలు మందలున్ బయిఁడి గోలల హెగ్గళు లెచ్చరింపఁగా
నిందని యామ చేఁబొదలు నేనుఁగు నెక్కి మదిం జెలంగుచున్.

వ. వీడుచొచ్చి యారాజు రాచవీదిం జనునప్పుడు.

ఉ. చూడఁగ నేగుదెంచి కడుఁ జుక్కల తోడుత రాయ ముత్తెపున్
మేడల మీఁది కెక్కినుల మేనక గ్రేణి యొనర్చు ప్రాయపుం
జేడియ లబ్బురంబయిన చెంగలువల్ తగఁ జల్లి రందఱున్
వేడుకతోడ రాకలువ విందుపయిన్ మదిఁ గూర్మి లెచ్చఁగన్.

క. అంతట నాగసరంబుల । నింతులు తానములు మిగుల హెచ్చింపుచు సా
మంతము పరవన్ బువులు వ । సంతములో నుగను గొనుచుఁ జను దేవళియున్.

సీ. వేలుపు పూఁబోండ్ల గేలిసేయునాయారి చెలువలు దగవీరమలహారియును
గ్రొక్కారు మెఱుఁగులు క్కనద్రుక్కఁగాఁ జేయు వెల్లదుకల్ చింగారపీరణములు
వలరాజు పెంచినచిలుకలవలెఁ జాలఁ బెంపొందు నెలఁతుకల్ పిల్లగోళ్ళు
పూఁదీఁగెలోయనఁ బాలుపొందుపడఁతుకల్ పెల్లుగాఁ బైఁడి తప్పెటలువఱియు

గలిగినవి యెల్ల నేర్పుతోఁ దలిరుఁబోఁడ్లు । కడఁగి క్రేంయింప పొంగడి కత్తెరిరిది
పైఁడికోలలుపూని వేపడఁడటుంచుఁ । బల్లకీ ముందఱను బరాబరులు సేయ.

వ. అరుదెంచి.

క. ఆదట నేనుఁగు డిగి తన । పైదలియుఁ దానుఁ బైఁడి పల్లకముల మ
త్తెనువ లారతులీఁగొఁ । బ్రోదిఁ దన నగరు సొచ్చెఁ బూనిక మెఱయన్.

వ. అనాపుడు నటమీఁద తెఱంగెట్టుండెనని యడుగుటయు.

ఉ. లాలస రీగజాంకుశ తలంపులసొంపుల తమ్మిచూలి యు
న్నేలయు నింగి పట్టముగ నిండ నమర్చిన నీయసంబుచేఁ
గాలిమెసంగుతేని యొడికంబును జుక్కల సోయగంబు ము
త్యాల బెసంగు డిగ్గుపడునట్లుగఁ జేసిన భాగపుంబలీ.

క. సొలఁతులకు మేటిపగఱకుఁ । దలఁపులలో నుండు చక్కఁదనమునఁ గడుఁ జే
బలువు గడంకల నెన్నం । గల జాణల రాయ మేనుగలవల రాయా.

బంధురవృత్తము. అని మొననెదిరెడు బలుపగతుర మూఁకను కడలింగని యేనికపోఁ
జని చెడు పఱపగునల తఱిమలచేతందగఁ ద్రచ్చి మెలంకువ సం
తన కలిగిన గెలుపులసిరి నెంఁతఁ దక్కంగైకొని యాయకతో
నెనరుగ ససపుంగలువల సైదోడ్డీటుగఁ గూర్చిన నేరుపరీ.

గద్య. ఇది శ్రీమదన గోపాల మంత్రప్రసాద లబ్ధసారస్వత సుకవిజనహితవచో
విభవ భావనామాత్య తనూభవ పొన్నికంటివంశవర్య తెలగనార్య ప్రణీ
తంబైన యయాతిచరిత్రంబను నచ్చతెనుంగుకబ్బంబునందుఁ జతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

క. సిరి రాచవేల్ప కడునీ । వరితనమున నీటిదాల్ప వలముకి సుడిపా
ల్దొరవంటి యొప్పుగల డే । వరజాణ యమీనుఖాన వలపులతేఁడా.

వ. అటమీఁది తెఱంగు వినుండిట్లు యయాతి దేవయానం బెండ్లియై వఱలు సిరులతో
నుండునంత నక్కన్నియఁ దలిమం బెక్కంపందలంచి తలిరుంబోఁడ్లు.

సీ. నలచిన్నెచినఁ జాలనలరు కప్రపుఁ బావి పొలుపొందు నెమ్మేన బుగులుకొనఁగ
చేనలిఁ ధుర్రిమినా విరి సర్గంబుల సొంపు లలమి తేఁటుల నెల్ల నామతింపఁ
బెళివి కట్టాణిముత్తెముల పేరుల రంగుకలిమి పాలిఁడ్ల వెన్నెలలు గాయ
వఱపుల చిఱునవ్వు కలయఁబూఁజాలుఁగా ముద్దొఁ జెక్కులమీఁద మొలకలెత్త

మోముఁ దామరయుంపైన మురువుతోడఁ । జెలువమగు తియ్యదేనియ చేతనగుచు
మదన్ని యాఁడవ తూపునాఁ బరఁగునట్టి । దేవయానఁ గనుంగొని తీవిఁగదిసి.

సీ. బంగారు కుండలఁబగటు నీగబ్బిగుబ్బల మీఁది కోకమేలు గలుగు నేఁడు
జగడాలఁబగడాలఁ దెగడు నీమోవికిఁ బాలుపైన యొకడాలు గలుగు నేఁడు
మెఱుగుచేఁ గ్రొమ్మించు మించు నీమేనికి నలరింప నొకయింపు గలుగు నేఁడు
తళుక్కులై ముద్దులు గుల్కు నీచెక్కుల కెలమిగా నొకసొంపు గలుగు నేఁడు
తాళుకో ప్రొద్దుగ్రుంకినదాఁక ననుచుఁ । బలుకఁదనలోని కూరిమి బయలు పడఁగ
నీకకన్నుల జంకించి యేమొగాఁ బగు । దేవయానఁగనుంగొని తెఱవయొకతె.

క. కనిమది గలిగినతీరున । నినుమగనిఁ బ్రాసికొన్న నిలువుఁ బళిమలఁ
గనుఁగొని యెలుఁగక వలికిన । ననబోఁడింగినియుఁ దగునె నవలా నీకున్.

గీ. మగువయొన్నఁడు సిగ్గున మగనిఁ జూడ । నట్టిగోలవు నిన్నన నగునెయ్యైన
విదియ నాఁ డేమ పడకున్నఁ దదియనాఁడు । కానఁబడియొంపు పంకింత కనల నేల.

వ. అనినగుచుం బలుకునంత.

క. అతిముతిని గ్రుంకుమలపై । నెఱసంజను గ్రమ్మినట్టి యొరవలి నెగబి
ట్టమినఁ జనివడి గ్రుంకెన్ । బఱపున ననఁ బ్రొద్దు గ్రుంకెఁ బడమటి కడలిన్.

వ. అప్పుడు.

గీ. మెలఁత మగమానికంబుల మేడలోన । నెత్తమాడఁద మఱదెమ్ము నీవటంచుఁ
గూర్మి కైదండయొసఁగి తోడ్కొనుచుఁ బోయి । చనుపకంబుల నొప్పు సచవికయ్యందు.

సీ. పలుకులఁ దేనియల్ గులుకఁ గోకొక్కంబు చెలఁగి రాఁజేయు రాచిలుకగములు
నలరివిందుల పండువులు గాఁగ వలరాచ ప్రామిన్కు లొగి నేర్చు పారువములు
నలరుల విలుకాని గెలుపుఁ గబ్బంబులఁ జదివెడు గోరువంక కొదమ పదువు
వినఁగూడ మరుని దేవేరిపైఁ బాటలు వాడు లేఁబాయంపు బరితములను
గవిగి పూదేరురా యనికొలువు నెవ్వు । పగిది నొప్పారు పసిఁడి యుప్పరిగలోనఁ
గెంపు నెఱమానికంపు వాకిటికి వచ్చి । తమ్మిరేకుల పలకల తలుపు దిగువ.

చ. బాగడలసాన రాచిలుక పుత్తడిపావలు తావి దూపప్రం
బాగలుజవాది వంక తెలిమ త్తెపుఁ జిప్ప పసిండి గిండియుం
బగడపుఁ గోళ్ళ మంచము జమల్పఁపుం గపురంపుఁ బదిన్నె [illegible]
పుగముల జాలకల్లికయుఁ బువ్వులు మించుల నిల్వుటద్దముల్.

గీ. కలిగి యొప్పారు నందు బంగారు కోళ్ళఁ । దూఁగుమంచము పైవెల్పు దొరయ ఘోట
సొంపు పెంపున మిక్కిలి సొయ్యగంబు । నలరఁ జెలువొందుచున్న యయాతిఁ జూచి.

చ. నను మున్నీడంక సిబ్బితిగ నంబడ విప్పగు గొప్ప కప్పు క్రొ
మ్ముడి పడిజాఱ నందియల మ్రోఁతకుఁ దోడుగఁ దమ్మికెంపు పెఱ్
గొడవుల మ్రోవఁ బయ్యెద చెదంగవ చక్కనొకింత చూపఁ గొ
వడిమగుడంగ నేగుచెలువంగని నవ్వుచు నింతులింపునన్.

క. ననబోఁడియొూర్తుకూడఁన్ । జని కేలుదెమల్చి పట్టిచను నే నీకన్
బెనిమిటినిఁ జూచి క్రమ్మఱఁ । బెనఁగక చను డెమ్మటంచుఁ జేరొక్కని తిగువన్.

గీ. తెఱవ యూర్పొన్ని మ్నేలు విదిర్చివైచి । కేలగంబంబు పట్టి జంకించి పెనఁగ
వెలఁది మమ్మేల పెట్టినవ్వించ నీకు । బయిటికెత్తిన దివ్వె నీదన్నుననడక.

క. తక్కినకన్నెలవలె నీ । విక్కడ బూటకము సేయ నేటికి నీకున్
మ్రొక్కెద నిఁకఁ బెనఁగకు నా । యక్కవు గద రమ్మటంచు నడుగులఁ బడియెన్.

చ. నినిచిన సిబ్బితిం దఱిమి నెమ్మది చేరి మరందు నొంప నొ
ర్వనిపనిగట్టి పట్టి చెలి రమ్మని కేలు దెమల్చి తివ్వగాఁ
జఱయఁ బెనంగుచున్ మఱియు సన్నలవచ్చెదఁ గాని మించి పొ
మ్మనియు బెదంకియున్ మగుడి యంతట నింతట నిల్చిలాగుచున్.

వ. ఇట్లు వచ్చినం దోడొక్కని చని నెచ్చెలి యచ్చెల్వంజూపి రాజునకిట్లనియె.

క. మును పెంత కూర్మిగల్గిన । ననబోఁడికి నిట్టియెడల నానయ తగుఁ గా
వ్రణమగువ తగవునడిపెన్ । గనుఁగొనుఁడీ మీరలొండుగాఁ దలఁపకుఁడీ.

వ. అనివిన్నవించి యామించుబోఁడి నారాజేని పాన్పుఁ జేర్చెనంత.

సీ. చిలుకకుఁ జదువు రాఁ జెప్పలేదా యేఁ గా యనుచు వేగిరపడి చనియె నొకతెఁ
నెమ్మినేమయ్యెనో నేఁడాటఁగఅపక యరుగు దెంచితినని సురిగె నొకతె
యూపగాకున్న మేఁత యిడనైతిఁ గా ప్రోదిగొరువంకకనుచుఁ దానరిగె నొకతె
నడనేర్పలేదాయె నను పురాయంచకుఁ దడవయ్యె ననుచుఁ దాఁ దారె నొకతె
తనను కనుసన్న తేనికిఁ దలిరుబోఁడి । నలచుకొమ్మని చూపుచుఁ దలఁగె నొకతె
విడెముఁ దేవైతివని యొక్క వెలఁది దిట్టి । పూనియమ్మెడ వెలికినిఁ బోయె నొకతె.

వ. అంత.

క. నను నెఱుఁగని గోలవు బలె । ననయమునిట్లునఁగి పెనఁకి యలతిలివిగదా
యని మేనత్తయు నిమురుచు । ననబోఁడిన్ గారవించె ననలెత్తుతమిన్.

చ. పనుపడు కూర్మి నొక్కక సెపంబునఁ జెక్కులు గొప్ప గుబ్బలున్
గనుఁగవ యంటి సిబ్బితిఁ దగన్ దొలగింపుచుఁ బాన్పుఁ జేర్చి నే

ర్పనఁ జెలిఁ గౌఁగిటన్ బొదివి పొందెఁ గడుం గడు సేదఁదీర్చుచున్
ననవిలుకాఁడు సంతసమునం దనపూనిక యాఁటకుబ్బఁగన్.

సీ. పుక్కిళ్ళవిడిఁ యుంబు లక్కఁ బ్బరపుఁ బోవిఁ బొదలెడు సన్నయూర్పులు సెలంగఁ
గౌఁగిళ్ళ బిగ్గరఁ గదియించి మేనుల నిరువుర చేతుల నెలమిఁ నలముఁ
దలిరుఁ బెంట్టిపులు దాచిన చందాన మునిపళ్ళనొక్కిలి మోవులలరఁ
జెలఁగి పెనంగఁగూర్చిన క్రొవ్విరులు జాఱి చిక్కనకొప్పునఁ జిన్నెలమరఁ
గ్రమ్ము చెమరున నొక కొంత గరఁగి నెఱసి । బుగులుకొనిజాఱు కస్తురి బొట్టుదనర
నిగురమంపున్నఁ దగిలిరస్నేలతేఁడుఁ । బడఁతియును నంతవలరాచపనులనలసి.

వ. అప్పుడు.

చ. తెలతెలవాఱెనన్ దొరల దేవర తామరకంటి వాతెఱన్
బలుమొనలొత్తి మేల్కొలుపఁ బైదలి గేస్తుని మోము చెక్కు చే
నలముచుఁ జేతనువ్వలువ నంత మొలన్ సవరించి లేచి తా
నలయక వీడెమిచ్చె నతఁడప్పటి కప్పని పైఁదలంపిడన్.

వ. ఇట్లు వీడెంబొసంగి క్రమ్మఱ నాగాచకొమరు కోర్కి దీర్చి నేర్చు తమినలరునంత.

చ. పెనిమిటి రైయిన వెన్నుఁడొగిఁ బ్రేముడిసిచ్చినఁ బుట్టు గ్రుంకగ
ట్లను తన రెండు చేతుల నొయ్యారము మీఱఁగ నెల కొమ్మ దా
ల్చిన పవడంపుఁ జుట్టలుఁగుఁజిందమునుంబలెఁ జూడనొప్పెనం
తనుదగఁదూర్చునన్ వెనుకఁదమ్ములవిందును జందమామయున్.

వ. అప్పుడప్పడంతి యొప్పులకుప్పయగు పసిండి యుప్పరిగలోనికిం జని తగుపనులు
గావించి యున్నంతం జెలులువచ్చి.

గీ. రహిని వలపుల రాయని రాచలచ్చి । కరణి నొకవింత యగుసోయగమున మెఱయు
నిన్నుఁ గనుఁగొనఁగాఁ గన్గెఁ గన్నులారఁ । గోర్కెలెల్లను మాకుఁ జేకూడె నేఁడు.

వ. అని పలుకం గినుకం బలెజంకించు దేవయానఁ గని యొక్కతొయ్యలి యిట్లనియె.

సీ. అదలించితివి కొమ్మ నదియే మెఱుంగుఁ బయ్యెదజాఱనీకవే యింగురుబోఁడి
యొఱుఁగ కన్నది దానినేల జంకించెదు వెలఁది రో యింకొక్క విడెము నేయు
మఱచి పల్కెనది యోమగువయా యొలనాగ మెడఁ బచ్చికస్తురి మెదిచియలఁదు
నగుచునన్నది దీనిదగు తప్పుఁ జూడక సందిళ్ళఁ బూయవే గంధమతివ
కనలనేటికి వీడ్వడఁ గప్పుకొన్న । మగని దుప్పటియిచ్చి రా మగుడననిన
నతివ బంగారు నరలోని కఱిగి మిగులఁ । బెరుగు సిబ్బితి చేగడెఁ బెట్టుకొనియె.

గీ. ఇట్టులరఘోసఁ జొచ్చిన యిగురుబోఁడిఁ । గల్లఁజేసితిమని చాలగారవించి
పిలుచుకొని వచ్చి సకియలు పెంపుసేయ । నలరె సిరివెంగొన్ని నాళ్ళరుగునంత.

క. పెలపెలఁబాత్రె న్నాగ ముం । ద్రవులు మిక్కిలి సందడించెఁ బొక్కిలి పరిసెన్
నలుపెక్కెఁ జన్నుమొనలన్ । నెలకొని యప్పైదలికిని నెలమసలంగన్.

చ. కడుబలుపయ్యె నెన్నడుము గ్రందుగ వాచవు లుప్పతిల్లె నున్
దోహళులుద్రేఁకమయ్యె మదిఁదోఁచెను గోర్కులు పాటలాటలున్
గుడుపులునించవయ్యె మతికోర్కులు దప్పియుఁ జాలఁబుట్టె నె
న్నడలు దడంబడం దొణఁగె నాతికిఁ దొమ్మిదినెల్లు నిండఁగన్.

వ. అంత.

క. లలినానెలఁతకు యదువనఁ । గలిగెం గొమరుండు కలిమి కలికికి మరుఁడున్
బళె రూపు సొంపునన్ రా । కలిమియు బలిమియును దనదుకైవడిఁ దోఁచన్.

వ. ఇట్లుగలిగిన యక్కొమరుండు పెరుగుచున్నయెడ.

గీ. కలిమిదైవార నయ్యింతి గనియె మఱియు । నలరిదుర్వాసుఁడను రాచకలువతేఁని
గట్టుదొరపట్టి కూరిమి గడలు కొనఁగ । నాలుమొగములు గలిగినయతనిబలెను.

వ. ఇవ్విధంబునం జెడిదంపుఁ గడిమిమగఁటిమినింగడునమరుకొమరులం గాంచి మించిన
సిరులంగొఱలు దేవయానం జూచి శర్మిష్ఠ తనలోన.

క. పెనిమిటినిఁ జెంది కొడుకులఁ । గనవగువలు గోరుచుండుఁ గలదటువలెనే
పెన్నిమిటినిఁ జెంది కొడుకులఁ । గనియెనుగదె దేవయాన కణఁకెట్టిదయో.

క. ఏమనుకొనఁగలదిఁక నే । గోమునరాకాసితేని కూఁతురఁగానే
నోములు నోఁచితినో యీ । బాములఁ బడవలసె ననుచుఁ బనువుచునుండెన్.

క. అంతట నాకనాఁడింతులు । సంతసమునఁ గొల్వఁ బైఁడిలేజగ్గిలె పైఁజే
మంతుల మాసువులోవిరి । కొంతపు వేల్పనఁగ రాజు కొలువున్నయెడన్.

మ. కుసుమంబద్దిన వల్లె పయ్యెద చెఱంగున్ ముంగలం జెక్కు వె
క్కసమైయొప్పెడు గబ్బిగుబ్బచనుద్రేఁకంబానఁగాలేక గొ
నసియాడన్ మొలనూలిగంటలొగి మ్రోయన్ గొమ్మయొక్కర్తు వ
చ్చి సుమాళంబున మ్రొక్కి కానుకొసఁగెం జెంగల్వలాతేనికిన్.

ఉ. ఆవిరులెల్లొసంగి కడునర్మిలి తోడుతఁ గొమ్మ మోమునన్
దావిక్రొవ్వాలు తుమ్మెదలఁదాఁ బలుమాఱును జోఁపుకొంచు నే
దేవర తోఁటఁ గాచుపొలఁతిన్ వినుమచ్చట సొంపుమీఱు పూఁ
దీవెలు విన్నవింపఁ జనుదెంచితి నిచ్చటికిం చునిట్లనున్.

మ. సురపొన్నల్ కలిగొట్లు చిందుగలు కర్జూరంబు లబ్బెందలున్
గురువిందల్ పొగడల్ మొగల్లు విరుగల్ గోరంటలున్ సంపెఁగల్
గరుగుల్ జిన్నలు దాడినిమ్మలు మొగ్గల్గా బ్రాఁకు లొక్కుమ్మడిన్
విరులం గన్నుల పండువైతనరెడిన్ వేంచేసి చూడందగున్.

క. అని విన్నవించు పలుకులు । విని సంతసమొప్ప రాజు వెఱఁమకలెల్లన్
మునువడి యూడిగములతోఁ । జను దేరం గదలి తోఁట చక్కికినరిగెన్.

గీ. ఇట్టులరిగిన రాజుతో నేగుదెంచు । కొమ్మలెల్లను బుష్పాలు గోయఁగడఁగి
మొత్తములుగూడుకొనుచును వ్వేత్తుగాఁగఁ । గడలబ్రాఁకుల వేత్పేలఁ గ్రమ్ముకొనఁగ.

సీ. కొమ్మ యీ పొన్న పూగుత్తు లంటితివేని కొమరైన నీగబ్బి గుబ్బలాన
చెలువ యీ మావి లేఁజివురంటితేని నెత్తావినింపొందు నీమోవియాన
వెలది యీ పూఁదీవియలనంటితేని సన్ దొడవులతోడి నీయొడలియాన
కలికి యీ కొలనిలోఁ గలువలంటితివేని కడునొప్పు నీవాలుఁగన్నులాన
యతివ యీ మెట్ట దామరలంటితేని । నొడివిచాటెద నేను నీయడుగులాన
యనుచుఁబాఁబోండ్ల సెల్లఁదా నాన వెట్టి । తోఁటలో య్యాళి యా రాజుతోడ నసిరెు.

ఉ. వన్నెగమీఁదఁ బ్రాఁకి దిగఁ బ్రాకెడు తీవలచేత నొప్పెడుం
బొన్నలు జేఁడ చూచితివె పూలబెడంగున నాల్గువంకలం
జెన్నుగఁ బ్రేలుచున్ జడలచేఁ గడుమీఱుచుఁ బెక్కురూపులౌ
క్రొన్నెలఁదాల్పు వేలుపులొకోయని చూపఱు చూచి మెచ్చఁగన్.

క. బహువగు సొంపున బ్రేఁగగు । తలిరులచే మావిగములు తద్దయు మించెన్
వలరాయని తామరకెం । పుల మేడలు వోలె చల్కబోదిల కిరవై.

చ. పరువములైన క్రొవ్విరులఁ బాయక కెంపగు దాడినిమ్మలన్
దిరముగఁ గ్రమ్ముసట్టి పుప్పొఁడినియ లానఁగ వచ్చి క్రమ్మఱన్
దిరుగుచుఁ జాల్పులైన మగతేఁటులు మీఱెడు తేఁడచూచితే
విరివిలుకాఁ డొనర్చు నలవేలిమి మంటలపైఁ బొగల్ వలెన్.

క. పనసలు కెమ్మోకలఁ దగుఁ । గనుఁగొనఁగా గాడ్పు బల్మిఁ గారాకుపెక
ల్చిన చోటఁ గ్రమ్ము నెత్తురు । లనఁ జూపఱ మనములకెల్ల నబ్బురమొదవన్.

చ. అరుదుగఁ బువ్వుఁదేనె కడుపారఁగఁ గ్రోలుడు నన్ను చూపినన్
బరువునదక్వగా నెగసి పాదిరి మీఁదికి మాటిమాటికిన్
దిరిగెడుతుమ్మెదల్ వలపుదేవర పచ్చలమేడ యెక్కియ
చ్చెరువుగఁ జుంట వింటవడిఁ జిమ్మెడు కస్తురియుండలో యనన్.

గీ. సన్నగఱువలిఁ దాడిమలు సారెసడలి । పొగడక్రిందట రాలిన పువ్వులమరెఁ
దెరువగులమీఁదికిసుక పేగిరమె రాఁగ। దొరుఁగు మరుతేజి నెలవుల నురువులనఁగ.

క. రఁగొందవన్నెఁగఁ బూచిన యా । మ్రుఁగ్గలి సంపెంగ లవిగొ మొగినామనిదాఁ
బొంగుచుఁ బఱపించిన మఱి । బంగారు గుడారులనఁగఁ బరగెడుఁ గంటే.

ఉ. అల్లవెకోయిలల్ చిగురు టాకను నంజుచు నంజినల్లదెన్
ద్రుళ్ళెఁడుపన్ నామముతోఁ జెరువరుల్ దమయల్కుడు చిన్న గుండియల్
జల్లని త్రెళ్ళఁ గన్నులను జాజుదగన్వలరాచబూతపుం
బిల్లలు వోలె నచ్చెకటి మేనుల చాయలు బీతు కొల్పఁగన్.

గీ. పడఁతి యుల్లాగు విన్నవింపంగ వినుచు । నరుగుచేరంగ నంతట నలనుఁ దేనె
కాల్వలోఁగొన్న లేమావి గముల నడుమ। మెఱయు పొదరింటిలోనఁ శర్మిష్ఠదనరి.

గీ. అమగుఁదామర లాకు తొడ్తొడలమీఁదఁ। జాఁచి పూఁబాన్పుపై నొక్కసకియమేన
నత్తమిలి మోముతావికి నలము తేంట్లఁ । జూచి సెత్తమ్మిత్రొవ్వరిఁ జోఁపుకొనుచు.

క. గరగరికనుండి రెండవ । మరుఁడుం బలెవచ్చు తేనిమైపొల్పు మదిన్
బారిపొరిఁగలఁచఁగఁ గూరిమి । కరమెలమిన్ మొలక లెత్తఁ గనుఁగొని తనలోన్.

శా. ఈరావేలుపు ఱేఁడు తామగఁడుగా నేనోములనోచెనో
కా రాకాసులు మొజ్జకూఁతురనుచన్ గాల్కొన్న కోర్కుల్ మదిన్
జేరల్ వెట్టఁగ లోనఁ బూవిలుతుఁడున్ ద్రేరేపఁగా నంతటన్
జేరంగాఁ జనుదెంచు రాజుఁగని లేచెన్ బాన్పుపై సిగ్గుచున్.

గీ. ఇట్లు లేచి తేనికెదురేగి తనచేతి । కమ్మదమ్మిఁ గూర్మిఁ గానుకిచ్చ
యొడలఁ దనరు కెంపుఁ దొడవుల కెంజాయ। నిక్కుఁబుడమిఁ జాఁగి మ్రొక్కెనపుడు.

వ. ఇట్లు మ్రొక్కి తేని సమ్ముద్రిత గద్దెపైనుంచి తద్దయు నుద్దవిడి నతని మీఁది తమకంబు గమకంబై పర్వ నతని మదియుఁ దంపయిం దగులుటఁ దెలిసి కలికి చిలుకలు గులుకు కిలకిల కులుకులు దొలఁకు నెల పొలుపుల నెలవుకొలుపు పలువలుకులు జెలుక మెలఁకువనయ్యయాతికిట్లనెను.

క. వినునన్నేలిన నెలఁతకుఁ । జెనిమిటి వైనపుడె నాకుఁ జెనిమిటివగు దె
ట్లన నాలుఁగొడుకు వరువుడు। ననునని పాయనివి చదువులందుఁ వినవే.

క. ఆదిగాన దేవయానన్ । మదిఁ గైకొని నట్లు నన్నుమన్ననమిఱన్
గొదకేకయ్యుం జేలుము । వదలక వలతేని చాలి వడిఁ బడకుండన్.

గీ. అనుచుఁ దొయ్యలి యిట్లను నయ్యయాతి । కొమ్మ నినుఁ జ్చునాఁడు శుక్రుండు నాకు
నప్పగించుచు నొక్కటి యానతిచ్చెఁ । బడక శర్మిష్ఠ దీనిని నసుపు మనుచు.

వ. అని పలికి యువతిని యానతిచ్చి వెఱచి మిగుల నమ్రగుణపయిం దగిల్చిన తనదృష్టి
మగిడించి నగరికిం జనియె నంత శర్మిష్ఠ మరుబారికి లోనై.

ఉ. చొక్కటుఁ జెయ్వు చేర్చి నెగచిందెడియవ్వాడ్పులవేఁడి మోవి తాఁ
బొక్కఁగఁ గంటినీటి తెలిబొట్లు చనుంగవ మీఁద రాల తేఁ
డిక్కడి కేలవచ్చె నను నేటికి నెవ్వగ పాలు చేసె నే
నెక్కడ నివ్విరాలి దరియింతుఁ దలంచఁగ మించు కాఁకలన్.

సీ. తావులు నెఱపి యేతావులు నిండఁగఁ బొదలి యుమ్మాఁకులు పూయనేల
పూచెఁబో యీతోఁటఁ గాచు తామరకంటి పోఁడిమి విన్నపముఁ బాఁజేయనేలఁ
జేసెఁబో యిది గుట్టి చేసి యారావెల్వ తెఱవలు గొల్వనే తేరగేల
యేతెంచెఁబో వేడ్కనింతయుఁ గనిపోక చెలువుఁడియ్యోగము వెంచేయనేలి
కోరి వెంచేసెఁబో లోని గుట్టు విడిచి । మించు కూరిమి నేనె పైకొంచు వేఁడ్క
గ్రాసరి దాసినన తఁడియ్యకొనక చనఁగ । వలపు బలిమించుకొని యిట్లు కలఁగనేల.

క. అనుచు న్మిక్కిలి మదిలో । ననలెత్తెడు కోర్కి చేత నలఁగుచుఁ జెలుల
న్నెల్లన్ జేరి వేడుకొనన్ । గనియుచు విడెమెల్ల కారగింపక వగతోన్.

లయగ్రాహి.

అంచయొలిబోద నడపించ కలచిల్కఁ జదివించక నెమల్లాదమనెంచఁ దగఁ గానా
డించకొగిఁ బారువపుటెలుచు గులుకుబ్బి నఁదలంచక జవాది మెయినించక ననల్ గో
యించక కురుల్ విరులు నించి జడనీటు సవరించ కలపీణె మొరయించక కొలంకుల్
గాంచక తలంగి కడు నించు విలుకాని సెగ నుంచుకొని వేఁడిమి గళ్వించు మదినుండెన్.

మ. జగమై సొంపుదమ్మి మెచుటుఁగు రాచెంగల్వ చేకత్తియున్
సిగపూమొగ్గలు తామ్రతుల్ చిగురు కాసెన్ జెక్కెనన్ జాలఁబో
ల్పఘనున్ గేద్దఁగి రేకవంకియున్ జాయల్ మీఱఁగాఁ బుప్పొడిఁ
గెగుడెం దావలరాచయొంటరి కడుం గేడించుచున్ జిమ్మినన్.

ఉ. కన్నులనీరు గ్రుక్కుకొని కాఁకలమైఁ దెరలంగ నుత్తపుం
జన్నుల మీఁది మత్తియపుఁ జాయలు వేలోకజాడ గాఁగ నె
క్కొన్న విరాలిచేఁ దలఁకు కూరిమి నెచ్చెలిఁ జూచి విన్ననై
కన్నియ లందఱుం దమకుఁ గన్నుల నీరొలుకం గలంగుచున్.

క. కంటిరె చెలువలు వాలుం । గంటిని పూవింటిదంట కాఁకలు తనమై
నంటిన నోర్వక పొరలెడి । వింటిరె చలిపనులు సేయువెరవిఁక వలయున్.

అని పల్కి చెలులంత నలరుఁదేనియవాఁక । కనుపత్రోవులలోనిక ప్రవహించుల్ల మోక
నడుమఁ జెన్నొందు పొన్నలలోన లేమావి । కడ నొప్పు గొజ్జంగికమ్మ క్రొవ్విరి తావి
తిలకించు నెలరాఁతి న్నెమిఁటటఁ జాలఁ । బొలఁ పొంకుమంచికప్పురపుఁ బల్కుల మేడల
గావించియందుఁ జెలిగొప్ప రేకులు నించి । యావెలఁదుకఁ దెచ్చి యందు పైఁదగనుంచి
పొందిగ దపుమేన పూఁటి మాటికిఁ బూసి । మించు ముత్తెపుసరుల్ మెడక్రిందుగా వేసి
తమ్మి మొగ్గలు దెచ్చి తలగడల్ గాఁ బెట్టి । క్రమ్ముకో లేఁదూండ్లు కడియములుగాఁ జుట్టి
కరము పొప్పు చీనిచెంగావి వల్వము గప్పి । విరులతేకులఁ జాలఁ వెటఁదిమీఁద నువిప్పి
తలిరాకుఁ దగఁ బొట్టు దమ్ములఁ గీలించి । పలుమారు మూఁగి పైవలిని లాలించి
చలిపనుల్ గావింప జాతి నూరట లేక । బలియుంగలోఁగి యప్పుడఁతు వెల్లను మ్రాఁక
లగుచుఁ దాళఁగఁ జాలదక్కటా యిక్కొమ్మ । వగలఁ గాఁగు చున్న దెవ్వరు ప్రాపుఁ గలరమ్మ
యనుచు నెమ్మది దాల్మి యులరించుకొని చేరి । ననవిల్తు మాఱు నంపయమ్ము నంబుఁ గోరి.

చ. వలపులరాయ యిచ్చిగురు వాతెఱ కొమ్మనలంచు వెల్లన
ప్పొలసుల బోనపుం దొరకుఁ బుట్టిన గాదిలి కూఁతురంచు నో
సొలయక యాఁడు దానిఁ జగఁజూచిన రోయరె నిన్ను నయ్యయో
తెలియవు సీకుఁ దంద్రిపగ లేఱు నె దీనిఁ గళింప నంతటన్.

క. పగచాటును నీయెడ న । ట్లగుట యెఱింగియును బలియు నాము కతన ని
త్తగువన్ జెనకెద విట్టిది । తగు నే వలరాజ దానిఁ దలపోయవుగా.

చ. వలపుల రాజ నీవు డళవాయల జాబిలి చిల్క తేజి తూ
పులు ననలెంచ విల్ చెఱకు పొంకుగఁ జేఁటులు నారి బొంగడీ
తలి రేఁ మావియంపపొది తారెడు తెమ్మెర చుట్టు మిట్టి నీ
కలవడు కొట్లు మొక్కలపుటుంద దము లబ్బుర మెంచి చూచినన్.

సీ. నిగడి తెర్వరుల గుండెలు ఝల్లురనఁ జేచ్చి పెళపెళ నార్చు కోవెలకుఁ దోడు
పలుకు పల్కనకు నింగలపు వేఁడిమి చిల్కఁ గిలకిలల్ గుల్కు చిల్కలకుఁ దోడు
మొనసి మేనులు చుఱుక్కని పొక్కఁగా దూరి మెఱుముచు విసరు తెమ్మెరకుఁ దోడు
వీనులఁ గ్రొవ్వాఁడి వేఁడి సూదులు సొన్పు లాగున మ్రోయు తేంట్లకును దోడు
నీవు పగవాఁడవుంబలె నెలఁత మీఁద । నెగలు వెదచల్లు వెన్నెలల్ దగులవైచి
నెగులు స్నేహమిగి నీకున్న దగు నెయకట । చనదె యుంకనైనఁ జెలినోమఁ జందమామ.

వ. అని వలరాయనిం గలువలరాయనిం దూఱి పలికి యచ్చెలువలు వెండియుఁ జలువలు
గావింపం దలంచినం జూచి యూచిగురుఁబోఁడి వెల్లన నిట్లనియె.

క. కొత్తాళి జాలి యెక్కడఁ । గడవట్టుమనట్టి చల్వగా వించెదరే
య్యడియాస తేలయింకను । విడువుఁడు నామీఁది కూర్మి వెలఁదుక లెల్లన్.

వ. అని పల్కెనెడ.

గీ. సకియ యక్కెల్లఁ దడియఁగా జాలి నెఱయు । చున్న కన్నీళ్లు మిక్కిలి నొనరఁ జూడ
నలిగి వలరాచుఁ డేసిన యలరుఁ దూపు । లపుడు దాఁగిన మంట చల్లార్చునట్లు.

క. ఈడగునో కావోయని । చూడన్ హత్తించునట్లు జోటి యడుగులన్
జేడియ లొత్తిరి కెంజిగు । రోడకు నాయక్కతాళు మొక్కంతనుచున్.

మ. దళమై మించువిశాలి కాఁకలఁ గడుం దాళంగఁ బూఁబోఁడి పై
కలయన్ జల్లినకప్పురంబు మరి పీఁకన్ రేసి పూవింటివాఁ
డలుకం బల్మలుఁ దూపుఁ గ్రొవ్విరుల నేయన్ రాలు పొప్పొళ్ళునం
బలె నెత్తావులఁ జివ్వలోని మిసుమిల్ పైపైఁ గడున్ బర్వఁగన్.

గీ. ఇంతి యెక్కడ నీడేతె దిట్టిజాలి । నక్కటా యని మేనెల్ల నలమి నిమిరి
కడిఁది తమ్ములనవ్వేడు కన్నదోయి । నెలఁత యొక్కతె లేఁటపన్నీట నుడిచె.

వ. ఇట్లై యీగునం దెఱవలెల్లం జలి పనులు సేయుచుండిరంత నక్కడ యయాతియు శర్మిష్ఠం జూచినయది మొదలు తనమది బొదలు వలరాచ వేఁడిమి వాఁడిమిం బొక్కుచుఁ గ్రొక్కారు చూడఁ గూడిన మేడలో నేకతంబున నుండి తనలోన.

సీ. ఆకొమ్మ వేనలి యడుగుఁ దమ్ములు నాసల్ చిఱునొడల్ బొమలును మెఱుఁగుఁ గోడలు
కన్నులు పిఱుఁదు మొగంబు నెన్నడుము లేఁజెక్కుల్ళ్ళుఁ బొక్కిలి చెవులు నారు
తెలినవ్వు గబ్బిగుబ్బలు మోవి మెడయుఁ బల్వరుస చేతులు వ్రేళ్ళు వాఁడిగోళ్ళుఁ
బలుమఱుఁ దేనియలొలుకు పల్కులు చెన్నుమించుల గేరు నెమ్మేని యొఱపుఁ
దగిలి మదిలోన నిలిచి యెంతయుఁ గలంప । నుండఁ బలుమాఱుఁ దలఁపుచు నుస్సురనుచు
మోహపోయుతినించును మోమువాంచి । చెయ్యి చెక్కిటఁ జేర్చి తాఁ జిన్నఁబోయి.

వ. అంతకంతకు వింతయై యెంతయుం బలియు వలరాచ కాఁక వ్రేఁకంబునం బ్రొద్దు గడపుచున్నంత.

సీ. అలమి నెమ్మది నున్న యతివ లేనవ్వు చేబలె నాడ తెల్ల వెల్వేలుకఁ బాటె
నాచాన పై రంగులను తేనె సోన చేఁదిలకించె ననఁ గోర్కి తీఁగెసాఁగె
నాసెలఁతుక మొగంబు నుసింపు నెలతెల్వి బలెఁ గన్నుఁ దమ్ములు సొలవఁ బ్రాణఁగె
నా లేమ చనుగొండలాన లేమి నిఁబోలె సాఁగి నిట్టూర్పులు సందడించెఁ
బూఁని తనలోన నిల్చిన పొలఁతి నెప్పుడు । మఱి తలంపేమియును లేక మదికి మఱుగడ
నిగుడు చూపులఁ గనుఁగొంచు జగము రిత్త । చూపుల నె చూచు మరుమరుల్ సోఁకి కలఁప.

క. తనమదిలోపల రాఁజెడు । ననఁజల్లుని కాఁకచేత నలినలియగుచున్
మును కొన్న సెగలకోర్వక । నను బాస్వన నున్న రాజునుం గని చెల్వల్.
క. తాలిమి గలరాజగుటన్ । దాళుచునున్నాఁడు గాక తరమగునా యీ
జాలిఁ బడఁగా నిప్పులు । రాలెడు మైకాఁకనిల్ప రాదెవ్వరికిన్.
క. ఈరాజునకిపముగ నాఁగ । తీరుఁగ గావించి సేదఁ దీర్చ్మిదగునా
యోయుచు నా మైసెగలకుఁ । జేరఁగ రాదనుచు నెడము సేయందగునే.
వ. అని పలికి.
క. సింగారపుఁదోఁటకుఁజని । చెంగల్వల కొలనిపొంత జిన్నలకడ సం
పంగియల నడిమి యనఁటుల । చెంగట లేమావిదండ సేమంతులలోన్.
సీ. గందంపుఁబాడి వైచి గట్టించి యందుపై నెలరాలఁ గట్టిన నెలవునందుఁ
గల్వరేకుల మిద్దెఁ గావించి యాచుట్టు కరువేరు దడిగట్టి విరులతేనెఁ
బూసిముత్యాల కీల్బొమ్మలు లేఁదూఁడుఁ జిమ్మనగ్రోవులఁ జిమ్మ నెగయ
పన్నీటజొబ్బిల్లు పచ్చకప్రపుఁదిన్నె మీఁదఁ బుప్పొడి రవపాదుకొల్పి
గడితపడ నట్టి వెన్నెల కలుకులమర । మెఱయు వడగండ్ల బొమ్మల మేటివగలు
చూచియుం బలెగర్గఁగఁగఁజొటుకుడనరు । నందుమీఁదటఁ దెచ్చి యయ్యాతినునిచి.
గీ. మించు కార్చిచ్చు నేత నడంచఁ బోవు । తెగువ నారాజు మైసెగల్ దీర్పఁబూని
చలువలొనరింప నమకట్టి చెలువలెల్లఁ । గదిసి యమ్మేటి మేని కాఁకలకుఁ గాక.
సీ. పొరవారనిండఁ గప్పురము హ్పతిల్లైను విరిసరుల్ కొప్పులఁ గరఁచుఁ జెరివి
చినుఁగని యనఁటి తేఁజిగురుగుబ్బలమీఁదఁ గదియంగఁ జేర్చి పయ్యెదలొనర్చి
జిలుఁగుఁజేలలమీఁదఁ జెంగల్వ విరిరేకు లెలమి గాఁ గూర్చి యింపలరఁగట్టి
గములు గా నెలనూడి గములు గాఁ జేతులఁ దలము గాఁ దూండ్లు గుత్తములు చేసి
మఱియు నందఱుఁ దమ్ము నేమఱక వచ్చి । తెఱవలెల్లను మిగుల వాతెఱలు వాడ
విరుల తేనియ నించి వావిరిని గంద । మనలు గావించి మేనుల నలఁదుకొనుచు.
సీ. కురులలోఁ గదియంగఁ గ్రొత్త ప్రప్పొడిఁ దెచ్చి మేదించి నించె నొకతె
యివము గా వట్టివేళ్ళ దనొప్పు పూఁదేనె యొడలిమీఁదను జల్లె నువిద యొకతె
చెలరేఁగి యనుకైన సిరిగందమున ముంచి విరుల వీచోపుల విసరె నొకతె
పదనిచ్చి పచ్చికప్రంబునఁ గావించి కడియముల్ దొడిగెను గొలికి యొకతె
కలయఁ బన్నీటఁ దడిపిన తలిరుఁ దెచ్చి । యడుగుఁదమ్ముల నొత్తెఁ దొయ్యలి యొకర్తె
చాలుకొప్పగు నాణిముత్యాలపేరు । లతనియకుత్తుకఁ గీలించె నతివ యొకర్తె.

క. ఆస్పదమై తేనికి నలఁదిన | కప్పురపుం గందవలెఁ గస్తురియుబలెం
గప్పురపుచాయలందగి | మప్పిరిగొను మేనికాఁక ముంచుకొనంగన్.
క. చెలులందఱు నీకరణిన్ | బలుదెఱఁగులఁ గలుగు చలువపనులొనరింపన్
వలరాచ కాఁక మిక్కిలి | తలచూపి రెట్టింతయైనఁ దరలక బలియన్.

లయవిభాతి.

చెల్వలొనరించు బలుచలువలకుఁ బైనలముకలువలకుఁ జేఁటులను బులువలకు లేఁబూ
మొలకలకు రావిలుక పలుకులకుఁ దెమ్మెరల బెళుకులకుఁ గ్రొన్ననల తళుకులకు నెమ్మె
యలపులకుఁ బాఱవపు సొలపులకుఁ గ్రమ్ముకొనుతలఁపులకు ముమ్మరపు వలపులకుఁ దెల్వె
న్నెలలకును గొమ్మగినుకలలకును జెంతఁదగు మలలకును గోర్కులను వలలకును లోఁగున్.
వ. ఇట్లు వలరాచ సెగల మిగులనాగులు రాజుం గనివగలం దగిలిమగుడనిట్లనిరి.
క. మరుఁడా యెవ్వరితోడన్ | బిరుడావడి వేఁడివాఁడిపూఁదూఁపులవే
పరుడా సీనొంపనక్కట | యొరుఁడా యీరాజునీకు నొగిఁ దలఁపంగన్.
క. వలరాయా వేఁడిననీ | తలరా దూఱుంచు కైనఁ దలఁపవు మదిలోఁ
గలరా యీ రాజునకెన | కొలరా నే లయ్యతిట్టు కుడువఁగ నీకున్.
వ. అని పల్కునంత.
శా. ఆసంబెట్టి మరుండు నొంప వగతో నానేల వేఁడిమ్మెయిం
గాసిం బొందఁగఁ జూడలే కరుగు పేఁకన్ బ్రొద్దు వేఁగ్రుంకినన్
బాసెన్ జక్కవలిర్లు చాలబలిసెన్ బైఁజంబురుండొప్పగాఁ
గాసెన్ వెన్నెల పిండిచల్లినకడంకన్ గల్వపూపందువై.
వ. అప్పుడు.
క. వెడవిల్తుఁడలరువింటను | గడువడి విరిదూపులేర్చి కదియింపుచు న
ప్పడఁతిన్ రాచంబురునిన్ | గుఱి యెడమల నేసి యేసి కోయని పేర్చెన్.
గీ. ఆంనశర్తి మిక్కిలి యలముకొనుచు | మించువెన్నెలవేఁడిచే మేనువాక్క
బుప్పఁబానుపుమీఁదటఁ బొరలి పొరలి | వలపురాయని చేఁత చేఁ దెలివిదఱిగి.
చ. వెడవెడఁ గన్నుమూయుఁ బలవించుఁ గనుంగవ విచ్చు రాజ నన్
విడువఁగఁబాడియే యను గనింగని యేచెదు మేనివేఁడినే
మిడుకఁగ నీకు నాఁడుకొల మేలటవేయను నల్గిపోవ నా
యెడ నొక నేరమైనఁ గలదే యను నన్నిటఁ జూడవే యనున్.
వ. ఇట్లు పలికి మరునిపూములుకులకులుకు నక్కలికిం గ్రమ్ముకొని క్రమ్మఱ ముమ్మరం బగు తెమ్మలు గ్రావింపం గొమ్మలు గడంగి.

సీ. అతివ మిక్కిలి తూలె నాలసింపఁగ నేల చల్లఁగాఁ బన్నీరు చల్లరమ్మ
చేడియ మైసెగ న్వాడె నీ చిగురాకు పరువంపుఁ గ్రొవ్విరుల్ పఱవరమ్మ
పాలఁ దికెనివ[illegible]గాఁ బూఁదేనెలో ముంచి విరులవీచోపులు వీవరమ్మ
నేలఁ దకు గొజ్జంగినీట మేదించిన యొఱరు కప్రము మేన నలఁదరమ్మ
తెరలుచున్నవి తొంటి ముత్తెములు దిగిచి । క్రొత్తలుగఁ దెచ్చి పాలిండ్లఁ గూర్పరమ్మ
మరుని వేఁడిమి యెంతయు మలసెనమ్మ । వెలఁది కడు సోలె నేమిగా వింతమమ్మ.

గీ. అనుచు వేవచ్చి చలిపనులొనరఁ జేసి । యలసి వేగింపఁ జాలక యతివలెల్లఁ
గన్నుఁదమ్ముల్ మోడ్ప నక్కలికి యంతఁ । దనదు దండకు రాజు రాఁదలఁచి లేచి.

క. వడిఁ గేలు వట్టుకొనినన్ । విడువిడుమని పోవనట్టి వెరవైననూ వెం
బడి నేగెడు తలఁపునఁ గ్రొ । మ్ముడి యొకచేఁ దురుముకొనుచు మోమలరంగన్.

సీ. వేఁడిమి వెదచల్లు వెన్నెలవడకునై చెయ్యి మోమున మాటు చేసికొనుచు
నుడికినట్లున్న పుప్పొడి మెట్టఁగాఁ బొక్కన నడుగుఁదమ్ములు కేలనలముకొనుచు
గట్టులవలె నొప్పు కపురంపుఁ దిప్పలఁ గడు నెక్కి నిట్టూర్పు విడిచికొనుచుఁ
జలువ వలెవలె నమగుల యడుగునఁ బడు నెలదీఁగియలఁ ద్రొక్కి యులికిపడుచుఁ
బూని తెకతెకమని యొడు పువ్వుఁదేనె । యొడలిపైఁ గాఁచి చుట్టఁ నూఁదికొనుచు
నాలి గాడుపు సోఁకినఁ గీలుకొన్న । సెగకుఁ జిగురాకు మేనిపైఁ జేర్చుకొనుచు.

క. మరుఁడార్చి పోకపోకని । విరిదూపులఁ గదుముకొనుచు వెస నేయంగా
నరిగి పొదరింటికడ వా । విరిఁ జెలితనుఁ బ్రోచు జేని వెదకుచు నుండెన్.

వ. అంతనక్కడ.

ఉ. వేనలి క్రొవ్విరుల్ దొరఁగ వీనులఁ గమ్మలడాలు పర్వఁగాఁ
గానసియాడఁగాఁ గలికి కన్నుల చూపు విరాలిఁ గొల్పఁగా
మేనుతళుక్కునన్ మెఱయు మించునుబోలె నెలంత వచ్చి క
న్నానన యయాతిపుట్టు నడియాసల దిగ్గన లేచి యిట్లనున్.

క. మగువా యిచ్చోనిట్టిది । నగవా సెగపాలు చేసి నను నేఁచంగాఁ
దగవా యొఱపున నీకున్ । దగువాఁడను గానె యనుచుఁ దహతహఁ జనుచోన్.

సీ. కడు మించు ననఁటి నున్న గంబముల్ తొయ్యలి తొడలంచుఁ బలుమాఱుఁ దడవి చూచు
జిగిమీఱు మామిడి కెంజిగురాకు పూఁబోఁడి మోవియంచును బంటిమొనఁ దనర్చుఁ
బాలుపైన జిగినొప్పు నలరుగుత్తులఁ గొమ్మ గబ్బిగుబ్బలటంచుఁ గౌఁగిలించు
మెట్టుదామర లింతి మెట్టుదమ్ములటంచుఁ దక్కకుమని సాఁగి మ్రొక్కఁబోవు

జిలికి తేనియగ లొలుకంగఁ గలవరించుఁ। గలికి చిలుకల పలుకులుం గలికి యెలుఁగు
లనుచుఁ వేమారుఁ జెవియొగ్గి యాలకించుఁ। గుండెఝల్లన నేమేమొకో సరిపలుకు.

వ. మఱియును.

ఉ. చెలువటు నిల్చినట్లుగనఁ జేతులఁ జన్గవ నొయ్యఁ బుళించు వే
నలితగ నవ్వు మోముగను నవ్వఁ బిఱుందునఁ గేలమర్చుఁ జె
క్కిలి వుణుకన్ గవుంగిటనుఁ గీల్కొలుపున్ బిగియించి యంతలోఁ
దెలియు నదేమొయనుచున్ మగుడఁ దివ్వెఁగఁ బోవు నెఱుంగుఁ గ్రమ్మఱన్.

గీ. అరిగి యాచందమునను నెయ్యంబెలర్పఁ। గౌఁగిలింపుచుఁ గూర్మిమిగదిసి తేనె
మోవియానుచుఁ జెక్కిలి ముద్దువెట్టు। కొనుచు లోలోనఁ గన్నీళ్లు గ్రుక్కుకొనుచు.

వ. చనిచని యచ్చటికిం దనయట్లు మున్న వచ్చి యున్న శర్మిష్ఠం గాంచి.

క. మరుఁడు తమిరేఁచఁగా డ। గ్గరి యంతటమిగులఁ జెలఁగు కాఁకల చేనాం
డ్రాయలం గౌఁగిటఁ జేర్చుచుఁ। బరికింపుచుఁ గల్లయనుచు బాయుచు మగుడన్.

క. కదియుచుఁ బాయుచుఁ గ్రమ్మఱఁ। గదియుచుఁ బాయుచును మిగుల గరకరితోఁ బ్రాఁ
బ్రాదరింటిలో నికిం జని। వదలుచు దిగజాఱు జిలుఁగు వల్వలతోడన్.

చ. మునువుగ నాలిగా డప్పు వడిముఁద రెటి గియ వాల్ప నొప్పు క్రొ
న్ననల యరంగు పైవలరి నవ్వుచు వాతెఱలాని యానచున్
దనియక క్రిందుమీఁదగుచుఁ దార్చి కవుఁగిటఁ జేర్చుచున్ గడున్
జెనఁగిరి చిల్కతేజిదొరబీరము వాఱఁగ వారలిద్దఱున్.

క. ఈచందమునందగ వల। రాచపనుల్ దీర్చుకొనుచు రహిమీఱంగా
నాచెల్వయు రాజును మది। నీచెయ్వులు నిక్కమనుచు నెఱిఁగిరి తమలోన్.

చ. చెలువుఁడు మిక్కిలిన్ దెలిసిఁ జెందకమున్న నెలంత యొక్కచే
వలువ చెఱంగు వట్టికొని వావిరిఁ దక్కిన చేల చన్నులం
దలముచు మోముదమ్మి తనయక్కునఁ జేర్ప నెఱింగి తేఁడు వే
నదిదగఁ బట్టి యెత్తుటయు నవ్వుచుఁ జెన్నటిఁ దేల్చె నింపులన్.

వ. ఇట్లు వలరాచకలయికల బలియికల సొలపు వలపులు గొలుపు తలంపుల నబ్బాలి
యుండుసుం జెల్వయు నలరుచున్నంత.

చ. చెలువలు మేలుకాంచి తమ చెంగట రాజును గానకయ్య యో
నైలకొను కాఁకకోర్వక నేఁడెటువోయెనొ మించి కాయు వే
న్నెలవడ దాఁకి పూఁబోదల నీడకు నేగెనొ మావిచూ పెనో
కలువల విందుఁగన్గొనెనొ కాఁగిన క్రొవ్విరితేనె మెచ్చెనో.

క. మనమరిదీ ఱ మిప్పగిదిన్ । వసరంగాఁదగునె వెట్టివారమె యకట
పనిపూని తేనివెదకం । జనవలదేయంచునొక్క జవరాలువడిన్.

సీ. అతనిఁ చొప్పునఁ జనుదేర నటకమున్న
వెడలిచనుదెంచి శర్మిష్ఠ వెదకఁదలఁచి
యున్న పూఁబోఁడి యలరి యయ్యెడఁగాంచి
తమ నెలంతుకయుంచు నెంతయుఁదలంచి.

క. ఒక్కతెవు నిటకువత్తురె । యక్కట రేయెండలోన నడుగుందమ్ముల్
పొక్కఁగఁ జెలుతెవొన్నం । జెక్కిలి గొట్టంగ నేమి సేయుదుఁ దల్లీ.

క. మింటిసిక వేల్పు మిక్కిలి । కంటిసెకన్ నొచ్చి పుట్టు గానక సోఁకున్
వెటఁబడిమరుఁడు వాలుం । గంటీ రాఁదగునె యింతగండమగడచెన్.

వ. అనుటయు నక్కొమ్మ యిట్లనియె. 25960 25.3.73.

క. అమ్మా నిన్నెలినయ । మ్మద్దియఁగాను బుడమిన సముదలిర్పన్
ద్రిమ్మరు యయాతియడిగపుఁ । గొమ్మన్ మా రాజమరుఁడు గొల్పువిరాలిన్

క. బడలినఁగని మేమెల్లన్ । గడుఁజల్వలు చేసి యలసి కనుమోడ్చిన నై
క్కడికిన్ బోయెనొ యడుగీ । యెడకుం బొందరి టివాఁకనెతెంచెనన్.

క. వినియక్కొమ్మయు దానికిఁ । దన రాకయునట్లు చెప్పి తళ్లిరుం బోఁడీ
మనమిప్పొద వెదకుదమా । యనవిని శర్మిష్ఠ లేచి యరుదెంచుటయున్.

చ. వలువనిజాలిఁ బెట్టి కడవారిబలె న్నైనరుందెంపక
ప్పొలఁతుల నందఱన్నిదురపుచ్చి హళాహళిగాఁగ నొంచున
వ్వలపుల రాజ్ఞుగూర్ప నిటనచ్చి పెనంగితిఁ తేనిఁగూడి యో
మెలఁతుక మార్తుచేఁదగిన మిన్నతిగొంటగదమ్మ నేరుపుల్

గీ. అనుడుఁ గన్నుల జాఁకించి యతివమీఁద । తే. దొకయల్క యప్పుడే పూని పల్కె
నలరుఁబోఁడిఁ గనుఁగొని యయ్యయాతి । యడిగపుఁ గొమ్మ నవ్వుచుఁ బడఁతిఁ జూచి.

క. మొగమంబోలినయంత నె । పగఁగొండల మీఁదఁజాలఁ బదిలంబుగనీ
తొగరాకొమరులనునిచితి । నగువానిచుఁ జెనకఁదరమె మాబోఁటులకున్.

సీ. అన్న మోమరవంచి యయ్యలరుఁబోఁడి । తనదుపయ్యెద యొక్కింత తలఁగఁజూచి
సిగ్గుచేనిండు వెలుపొచ్చు చిన్ని మెఱుపుఁ । బోలెఁబూఁబోదసొచ్చె మైపొలుపు దనర.

గీ. ఇట్టు పొదఁ జొచ్చి రాజుతో నెసక మెసఁగ । నరమరలు లేని వలపుల ననఁగి పెనఁగి
యులసి చాలించి మఱియు నయ్యలరుఁబోఁడి । చిట్టకంబులు సేయుచుఁ జెలఁగునంత.

క. తలఁపులు సుకుమారాంగద । వెలితేమి యులేక యింత వేంచేయఁదగునే
నెల్ల తెవా ఱెనటంచును । నెలఁదుకలెఱిఁగింప తేచి సెరవగు వేశ్యల్.

వృ. చెదరిన ముంగురుల్ నగవు చిందెడు తారాములుఁ జిట్టు గందముల్
పెదవుల కెంపులున్ నుదుటఁ జేరిన క్రమ్మిన సొల్పుఁ జూపులున్
నిదురలు లేమిఁ గన్గొనలసంతసిన జాజు బెరుగ్పుచుండఁ గాఁ
బొదరిలు వెళ్లి వచ్చె లలపుల్ దగ నింతి సురాచ వేల్పుతోన్.

లయగ్రాహి.

ఇప్పగిది వచ్చి చెలి జిప్పిలు తమిన్ దగిలి చెప్పఁదగు కోరికలు గప్పుకొనుచుండన్
గొప్పలగు పుష్పొడుల తిప్పలను గ్రొన్ననల కుప్పలను జెన్నలరు నిప్పలను జాలన్
దెప్పరము గానిడిన కప్పురపుఁ దిన్నెఁ దగి యుప్పరము లైన విరిచప్పరములందున్
ముప్పిరిగొనం దనిపెనప్పువుల వింటిదొర నప్పుడుయయాతి తన చొప్పుగొనియాడన్.

చ. వలపుల తేఁడు సేయు కొదవం బడ కెంతయు రాజుమీఁఱలో
నలుకుచుఁ జూడవచ్చె నన నంతటఁ బుట్టుగు గట్టుమీఁదటన్
జెలి విదళింపఁ దామరలచేవర తోఁచిన తేఁడుఁ గొమ్మయున్
సొలపులతోడ నుతన్ నగరుఁ జొచ్చిరి లోపలి డిడ్డి త్రోవచేన్.

క. ఇనిరే యిదిపగలనుచున్ । మదినెఱుఁగక చాలఁ బొదలు మరుపోడుముల్తన్
సదమదమగుచుండిరి య । మ్మది తయు రాతేఁడుఁ గూర్మి మించుకొనంగన్.

గీ. సరవి తోడ నంత శర్మిష్ఠయందు య । యాతి గాంచె ద్రుహ్యునను నిఁబూరు
వారు నైదిగి పుడమిలో రాజులెల్లను । గొలువఁదమరు తండ్రిఁ గొలుతు రెపుడు.

వ. ఇట్లు యయాతి దేవయానయందు యదువును దుర్వసుండును నన్నవారి నిర్వురను శర్మిష్ఠయందు ద్రుహ్యుండును ననుండును బూరుండును నను వారి ముగ్గురఁ గాంచి.

సీ. మును కొన్న బీతుతో మొనసి వేల్పుల తేఁడు తనసొమ్ములెల్ల నప్పనము లిడఁగఁ
దమకుఁ గల్గిన యట్టి తమిఁ జూపికిన్నెరుల్ దండిపాటకుల చందమునఁ గొల్వఁ
జేరొలగఁ బున్నఁ జేష్ట కైప్రలతోడ నచ్చర పూఁబోఁడులరుగుదేర
తమఁ గావుమనుచు సంద్రముల యావల నేలు నేలతేండ్లెల్లఁ గానికలు వనుప
యదువు దుర్వసుఁడును ద్రుహ్యుఁడల్ల పూరుఁ
డెప్పుడు నేలేని కూర్మితో హెచ్చిపొదలి
నేమమగు శివిఁదనయానలో మెలంగఁ
గడిమితోడ యయాతి యిష్టుడమి నేలె.

సీ. ఈకబ్బపుర్తిమొలి నెవ్వారు చదివిన విన్నను వ్రాసిన నెన్నఁదగిన
విడిముడిచేఁ బొంగి వెండియుఁ బైఁడియుఁ ద్రవ్వితండము గాఁగఁ దఱిలెమ్మి అస్సి
కొడుకులుఁ గోడండ్రుఁ గూతులు మనుమలు మనుమరాండ్రును మేలిమగువ పిండ్లు
పాఁడియుఁ బంటయుఁ బల్లకీ తేజీఁగుల్ సాలగుజ్జముల్ చాలఁగలిగి
ప్రొద్దుకల్పోలతోఁ దునుబుడమి మిన్ను । బలెను దిరమైన యునికిచేఁ జెలఁగియూఁగి
పెంపు వేల్పుల రాయని సొంపు నొనర । మనుచునుందురు తనరు సేమములసొప్పుసం.
చ. బవరపువేఁటలోఁ బొదలి పైకొని వేరపుఁ బుల్గుమూఁకఁ గై
దువయను చోంపుఁగోల నెగఁదోలుచు నొప్పెడు రాయపక్కి సా
ళువుఁ డిభరాముశా తలఁపులోఁ గడు మెచ్చియొసంగు మన్ననం
దవిలియసంబులెల్లెడలఁ జాటొనఁ జేసిన భావజావిలీ.
క. పెనఁకువ నయందలు జగములఁ । గొనియాడఁగఁ గోరినట్టికోరికలొందవ
మనుకతు బుశాహు కూరిమి । గని సిరులొందెడు నమీనుఖానా జాణా.

మణిగణనికరము.

కలువలచెలి సెగకనుగలిగిన య । బ్బలియుని బలుకుల పడఁతుకఁ జెలిగ్రా
త్తలరుల వెలమురి నసమునన గుచుణ । బలువునఁ దగువిడుపరి తనవుబలీ.
గద్య. ఇది శ్రీమదన గోపాలమంత్రివర ప్రసాదలబ్ధ సారస్వత సుకవిజన హితవచో
వైభవ భావనామాత్య తనూభవ సౌజన్యవినయ ధుర్య పొన్నికంటి తెలగ
నార్య ప్రణీతంబైన యయాతిచరిత్రంబను నచ్చతెనుఁగుఁ గబ్బంబునందు సర్వం
బును బంచమాశ్వాసము.

సంపూర్ణము.
